# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, జూన్ 25, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- III  నంబరు -- 4

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 4

## FRIDAY, THE 25th JUNE, 2004

**12 L.A. I (II) S. VOL-- III  No. - 4**

4 - Ashada , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి

అధ్యక్షుల పేర్ల పట్టిక : శ్రీ సి. నర్సిరెడ్డి
శ్రీ బి. వేదవ్యాస్
డా. జి. కుతూహలమ్మ
శ్రీ డి. శ్రీధర్ బాబు
శ్రీ ఎ. గోవింద నాయక్

కార్యదర్శి : శ్రీ కె. తుల్జానంద్ సింగ్

సంయుక్త కార్యదర్శి : శ్రీమతి వి. జయకుమారి

ఉప కార్యదర్శులు : శ్రీ పి. వెంకటరామారావు
శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు
శ్రీ బి. పద్మారెడ్డి

సహాయ కార్యదర్శులు : శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి
శ్రీ ఎస్. వెంకటేష్
శ్రీ ఎస్. రాజ సదారామ్
శ్రీ యు. జగదీశ్వర్
శ్రీ ఎన్. అంజయ్య
శ్రీ డి.శివరావు
శ్రీ ఎం. పాండురంగాచార్య

చీఫ్ రిపోర్టర్ : శ్రీ డి. నర్సింహులు

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)
## ( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు నాల్గవ రోజు )

## శుక్రవారము, జూన్ 25, 2004
## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**25-6-2004**

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా సమక్షములో ఉంచిన పత్రములు
4. ప్రకటన
5. సభా కార్యక్రమము

6. 2004–2005 వ సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ

7. అనధికార తీర్మానము

-------------

## సభా కార్యక్రమము

MR.SPEAKER: Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy regarding mass attrocity on Smt. Dhariya on the night of 23rd June, 2004 in Rangundla village of Alumula Mandal, Nalgonda district is disallowed. I request you to please come in another form so that I will allow you to discuss.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్):- అధ్యక్షా, హోం మంత్రి గారి నియోజకవర్గంలో ఒక లంబాడి గిరిజన మహిళపై 8 మంది సమూహిక అత్యాచారం జరిపారు. ఇది అత్యంత ప్రాధాన్యత కల అంశం కాబట్టి వెంటనే చర్చకు తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్ :- కిషన్ రెడ్డి గారు ఇది చాలా తీవ్రమైన సమస్యే కాదనడం లేదు. మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని డిజ్ అలౌ చేశాను. కాబట్టి, మీరు మరో ఫారమ్‌లో వస్తే నేను చర్చకు అనుమతిస్తాను. ఎజండా ప్రకారం క్వశ్చన్ అవర్‌లోకి వెళదాము. దయచేసి కూర్చోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి :–అధ్యక్షా, హోం మంత్రి గారి నియోజకవర్గంలో సమూహిక అత్యాచారం జరగడం దురదృష్టకరం. నిన్న విజయవాడలో జరిగిన సంఘటన గురించి చర్చించాము. గిరిజన మహిళపై అత్యాచారం జరిపిన దోషులను శిక్షించాలి.

MR.SPEAKER : Kishan Reddy Garu I will not allow. Please come in another form. Now I will go to Question hour. Q.No. 177 Minister for Tourism.

శ్రీ జి. కిషన్ రెడ్డి :–అధ్యక్షా, మీరు ఈ అంశంపై చర్చించడానికి నాకు అవకాశం ఎప్పుడు ఇస్తారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :– ఈ రోజు బి.ఎ.సి. జరుగబోతోంది. మీరు ఆ మీటింగ్‌కి ఎటూ వస్తారు. అప్పుడు You can raise the issue there. I will try to accommodate.

(అంతరాయం )

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కోవూరు సహకార చక్కెర కర్మాగారం అమ్మకం

ప్రశ్న నెం.21(177)

Sri P. Srinivasulu Reddy , Sri Anam Vivekananda Reddy(Nelloor), Sri Anam Ramanarayana Reddy(Rapure), Sri Adala Prabhakara Reddy(Survepally) and Sri M. Venkataramana(Tirupathi) - Will the Hon'ble Minister for Tourism and Sugar be pleased to State:

a) Whether it is a fact that the Government is planning to sell the Kovur Coop.Sugar Factory of Nellore district;
b) If so, the details of assets of Kovur Cooperative Sugar Factory and the stocks of sugar available; and
c) the reasons for its sale?

**Hon'ble Minister for Tourism & Sugar(Smt. J. Githa Reddy):**

a) Yes, Sir, Process of privatisation was initiated during the year 2003. Bids also were received and M/s. Krabs Bio Chemicals Ltd., the highest bidder was also p;aid 25% of the bid amount. At this stage, Writ Peition was filed by some share holders in the A.P.High Court in December, 2003. Interim Orders were passed against transfer of assets and thus the matter is subjudice.

b) The assets of the Kovur Coop.Sugar Factory Ltd. comprises land admeasuring 122.85 acres, buildings and other structures and plant and machiner. The total value of the assets is assessed at Rs. 26.89 crores by professional valuer and Rs. 30.88 crores based on the valuation of the land assessed by the District. Collector, Nellore. The stocks of sugar available witha the Coop.Sugar Factory are as hereunder;

i) Sugar stocks udner pledge to APCOB:

| | |
|---|---|
| 8671 Qtls. @ 1400 per qtl. (200102002 production) based on the prevailing prices | Rs. 121.39 lakhs |

ii) Sugar stocks pledged to Government:

| | |
|---|---|
| 48111 qtls. @ 1400 per qtl. (2002-2003 production) based on the prevailing prices. | Rs. 673.55 lakhs |
| The total value of entire stocks (8671+48111 qtls) | Rs. 794.94 lakhs |

c) The decision was taken at that point of time, as the cooperative sugar factory was making continuous losses.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి :- అధ్యక్షా, నెల్లూరు సహకార చక్కెర కర్మాగారాన్ని 1210 మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ప్రారంభించి 2002 - 03 నాటికి దీని కెపాసిటిని 2500 మెట్రిక్ టన్నులకు పెంచడం జరిగింది. ఈ ఫ్యాక్టరీలో 3800 మంది రైతు సోదరులు ఒక కోటి 44 లక్షల 60వేల షేర్ క్యాపిటల్‌గా పెట్టుబడి పెట్టి సభ్యులుగా ఉన్నారు. ఈ ఫ్యాక్టరీలో 700 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వ్యవసాయ కార్మికులు సమారుగా 8వేల మందికిపైగా ఆధారపడి బ్రతుకుతున్నారు. నెల్లూరు పట్టణానికి అతి సమీపములో ఉన్న ఈ కర్మాగారానికి 108 ఎకరాల విలువైన భూమి ఉంది. మేము ఈ ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లో ప్రయివేటు పరం కాకుండా అడ్డు కొంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్) :- అధ్యక్ష, హౌస్ అర్డర్‌లో లేదు. సభ్యులు ఏమి మాట్లాడుతున్నారో వినిపించడం లేదు.

మిస్టర్ స్పీకర్ :- సభ్యులు అందరూ కూర్చోండి. మధ్యలో మాట్లాడుతూ ఉంటే ఎట్లా వినిపిస్తుంది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి :- కిషన్‌రెడ్డి గారు మీరు కూర్చోండి. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. నేను డిజ్ అలౌ చేశాను. మిమ్మల్ని ఇంకో ఫారమ్‌లో వస్తే చర్చకు అనుమతిస్తానన్నాను. అయినప్పటికి మీరు చర్చకు అనుమతించాలని పట్టుపట్టి మాట్లాడుతుంటే సభ్యులు మాట్లాడే అంశాలు ఎట్లా వినిపిస్తాయి.

(అంతరాయం)

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి :- అధ్యక్షా ఈ కర్మాగారాన్ని గత తెలుగుదేశం ప్రభుత్వం మొట్టమొదటి సారిగా టెండర్లను పిలిచి రూ.32 కోట్లకు అమ్ముతామని చెప్పి రూ. 30 కోట్లకు అమ్మారు. మళ్లీ ఎందుకో దాన్ని క్యాన్సిల్ చేశారు. రూ. 25 కోట్లకు అమ్మడం జరిగింది. వారి దగ్గర కొంత నగదును అడ్వాన్స్‌గా తీసుకొన్నారు. రైతులు కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకోవడం వల్ల దానిని ఆపడం జరిగింది. మొన్న జరిగిన ఎన్నికల సందర్భంగా నలుగురైదుగురు ఎం.ఎల్.ఏ.లం కలిసి ఈ ఫ్యాక్టరీ ప్రయివేటీకరణను

అడ్డుకొంటామని చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రభుత్వంపై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా ఉంటే ఫ్యాక్టరీని నడపించే ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది.

ఉ.8.40

సుమారు రూ. 80 నుచి 100 కోట్ల విలువ గలిగిన కర్మాగారాన్ని కేవలం రూ 25 కోట్లకు గతంలో టిడిపి ప్రభుత్వం అమ్ముకోవడం చేసింది. ఇందులో కొన్ని కోట్ల రూపాయల అవినీతి ఉంది. సుమారు 10 వేల మంది కార్మికులు ఆ కంపెనీ పై ఆధారపడి ఉన్నారు. ముఖ్యమంత్రి గారు ఈ విషయమై ముందుగానే హామీ ఇచ్చారు. సహకార సంఘాల కర్మాగారాలను ప్రైవేటీకరణ చేస్తున్నామని పేపర్లో కూడా వార్తలు వచ్చాయి. ఎట్టి పరిస్థితులలోనూ ఈ కర్మాగారాలను ప్రైవేటీకరణ చేయకుండా సహకార సంఘాల ద్వారా నడిపించవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ప్రైవేటీకరణ చేయకుండా ఫ్యాక్టరీలను కోపరేటివ్‌ల ద్వారా నడిపించాలని కోరుతున్నాను. సుమారు రూ. 7 లేక 8 కోట్ల విలువ గల షుగర్ నిలువ ఉంది. ప్రభుత్వం పై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా కంపెనీని నడిపించుకుంటామని మేము ముందుకు వస్తున్నాము. మాకు ప్రభుత్వం సహకరించాలని ఆ విధంగా చేయడం మూలంగా 1.5 మెగావాట్స్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం కోసం , కో జనరేషన్ కోసం ఈ రోజు రూ. 18 నుంచి 20 కోట్ల ఖర్చు పెట్టి మోడిఫికేషన్ చేయడం జరిగింది కాబట్టి ఎట్టి పరిస్థితులలోనూ ఫ్యాక్టరీలను ప్రైవెటీకరణ చేయకుండా కోపరేటివ్ సెక్టార్‌ను కాపాడాలని, రైతులను ఆదుకోవాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆదాల ప్రభాకర రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఉన్న మొత్తం షుగర్ ఫ్యాక్టరీలన్నిటిలోకీ కోవూరు షుగర్ ఫ్యాక్టరీ చాలా మంచి ఫ్యాక్టరీ . దీనికి 10, 15 కిలో మీటర్ల దూరంలో చెరుకు పండుతుంది. ఇంత అనుకూలమైన ఫ్యాక్టరీ ఎక్కడా లేదని చాలా మంది ప్రశంసించారు. దీనికి చాలా అవకార్డులు వచ్చాయి. ఇప్పుడు వున్న మేనేజ్‌మెంట్ చాలా మంచిది. దీనిని 1200 మెట్రిక్ టన్స్ నుంచి 2500 టన్స్‌కు విస్తరించడం జరిగింది. అయినప్పటికీ ఇంతవరకు కృషింగ్ జరగలేదు. దీనిని అదే మేనేజ్‌మెంట్ ద్వారా నడిపించినట్లయితే ఫ్యాక్టరీ చాలా చక్కగా నడచి లాభాల బాటలోకి పోయే పరిస్థితి ఉంది. కాబట్టి ఎట్టి పరిస్థితులలలోను మనం దీనిని అమ్ముకోవలసిన అవసరం లేదు. నెల్లూరు పట్టణానికి ఆనుకుని 120 ఎకరాల భూమి ఈ ఫ్యాక్టరీ కింద ఉంది. మొత్తం ఫ్యాక్టరీ ఈ నాడు కట్టాలంటే రూ. 80 కోట్లు అవుతుంది. భూమి విలువ రూ. 25 కోట్ల పైన అవుతుంది. ఫ్యాక్టరీని అమ్ముకోవలసిన అవసరం లేదు. ఒక సంవత్సరానికి గాను మాకు పర్మిషను ఇచ్చినట్లయితే దానిని బాగా నడిపి లాభాల బాటలోకి తీసుకు రావడానికి మా వంతు కృషి చేస్తామని రైతులు అంటున్నారు. మేము మీద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, నమస్కారం . దాదాపు ఒక్క రోజుకు 500 టన్నులు ఇచ్చే అవకాశం ఉన్న ఫ్యాక్టరీ ఇది. గతంలో కొంతమంది అధికారులువల్ల ఈ ఫ్యాక్టరీ ఈ స్థాయికి దిగజారింది. 18 వ ర్యాంకులో ఉండే ఈ ఫ్యాక్టరీ సామర్థ్యం పెంచుకోవడం ద్వారా 3 వ స్థానానికి తీసుకురాబడింది. అలాగే రెండు సార్లు నేషనల్ అవార్డులు సంపాదించడం జరిగింది. అటువంటి దానికి రూ. 18 కోట్ల రుణం సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చింది. దానిని రెగ్యులరైజ్ చేసిన తర్వాత, అంత ఖర్చు చేసిన తర్వాత ఒక్కసారి కూడా కృషింగ్ చేయలేదు. ఎందుకు చేయలేదని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ధనాన్ని వినియోగించి మోడ్రనైజ్ చేసిన తర్వాత ఒక్కసారి కూడా కృషింగ్ చేయలేదు. దీనికి కారణం అధికారుల యొక్క అలక్ష్యం . అందుచేతనే ఐ ఈ ఫ్యాక్టరీ ఈ స్థాయికి వచ్చింది. ఈ విషయమై ముఖ్యమంత్రి గారు తగు శ్రద్ధ తీసుకుని ,తగు విధమైన అవగాహనతో ముందుకు నడిపించాలని కోరుతున్నాను. రైతులను, ఫ్యాక్టరీని, కార్మికులను కాపాడవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం . వేంకట రమణ : అధ్యక్షా, శ్రీవేంకటేశ్వర సహకార చక్కెర ఫ్యాక్టరీ తిరుపతిలో స్వామి వారి పాద పద్మాల వద్ద ఉంది. 1977-78 సంవత్సరంలో మొదలైన ఈ ఫ్యాక్టరీ 1250 టన్నుల సామర్థ్యం కలిగి ఉంది. ఇప్పుడు 1500 టన్నుల సామర్థ్యం కలిగి ఉంది. ఫ్యాక్టరీలో 12 వేల మంది షేర్ హోల్డర్స్ , రైతు సోదరుల కుటుంబాలున్నాయి. దగ్గర దగ్గర ఈ ఫ్యాక్టరీని అనుసరించి రెండు వేల మంది కార్మికులు, ఉద్యోగులు బ్రతుకుతున్నారు. అటువంటిది ఈ మధ్య రెండు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం వైఫల్యం మూలంగా, ఎన్ డిఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల మూలంగా ఈ ఫ్యాక్టరీ నిర్జీవం అయిపోయింది. షుగర్ ఫ్యాక్టరీలకి షుగర్ రేటు తగ్గడం వల్ల నష్టాలలో పడిపోవడం జరిగింది. అదే విధంగా అక్కడి ఉద్యోగస్తులలో కూడా సరైన విధంగా ఎన్నికలు జరిపించకపోవడం మూలంగా , రైతుల రిప్రజెంటేషన్స్ లేకపోవడంతో , అక్కడ ఉన్న ఉద్యోగస్థులే రూ. 2 కోట్లు తినడం జరిగింది. ఎప్పుడైతే లంచగొండితనం పెరగడం జరిగిందో అప్పుడే దానికి సంబంధించిన వార్తలు పేపర్లలో కూడా రావడం జరిగింది. ఈ విషయమై అక్కడ సరైన ఎంక్వయిరీ లేకుండా పోయింది. రైతులకు దీనిపై సరైన అవగాహన లేకుండా పోయింది. కనుక ఈ రోజు తీసుకున్న నిర్ణయం ప్రకారం రైతు సోదరులను రక్షించడానికి ఫ్యాక్టరీని నడిపించడానికి ప్రభుత్వం సహకరించాలి. తగు చర్యలు తీసుకోవాలి.

ఈ ఫ్యాక్టరీలో 10 కోట్ల రూపాయల విలువ గల షుగర్ ఉంది. ఫ్యాక్టరీ గవర్నమెంటుకు రూ. 9 కోట్లు బాకీ ఉంది. మూడు సంవత్సరాలు పోస్టుపోను చేసినట్లైతే బాగుంటుంది. ఆ విధంగా చేసి గవర్నమెంటు నుంచి లోను ఇప్పిస్తే బాగుంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జనార్దన రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, కోవూరు షుగర్ ఫ్యాక్టరీ అన్నది కోపరేటివ్ ఫ్యాక్టరీ . మంచి లాభాలలో నడిచింది. నేషనల్ అవార్డులను సంపాదించింది అంటున్నారు. అటువంటి కోపరేటివ్ ఫ్యాక్టరీని ప్రైయివేటు వారికి అమ్మి వేయడానికిగాను గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ విధమైన నిర్ణయం ద్వారా కోపరేటివ్ ఇండస్ట్రీస్‌ని గత ప్రభుత్వం వారు అమ్మారు. నిజామ్ షుగర్ ఫ్యాక్టరీని అమ్మారు. మళ్లీ రిటన్ తీసుకుంటున్నారు. అసలు ఈ ప్రభుత్వం పాలసీ ఏమిటి? కోపరేటివ్ ఇండస్ట్రీస్‌ని అమ్ముతారా, లేదా నడిపిస్తారా? అలాగే ఇప్పుడు సారంగపాణి కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ఉంది. దానిని అమ్మాలన్న ప్రపోజల్ ఉంది. పాలసీ మేటర్ చెపితే లేదు మేము అమ్మం అని మీరు అంటే మేము ఏమీ మాట్లాడము.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ప్రశ్న చాలా ప్రధానమైనది. కొన్ని విషయాలు మంత్రి గారు చెప్పారు. ఏమైనా దయచేసి మమ్మల్ని బేర్ చేయవలసిన అవసరం ఉందని మనవి. ఈ సహకార సంఘాలకు సంబంధించినంత వరకు రైతులు, కార్మికులు ముందుకు వస్తున్నారు. మేము ప్రభుత్వానికి అండర్ టేకింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ఏ విధంగా అయినా అండర్‌టేకింగ్ ఇవ్వవలసిందిగా వారిని అడుగుతున్నాము. గ్యారంటీ కోసం వాళ్లకున్న భూములను అడిగినా ఇవ్వడానికి వారు సిద్ధంగా ఉన్నారు. పోయిన పెద్దలు నగ్నంగా , నిర్విఘ్నంగానూ ఈ ఫ్యాక్టరీలను అమ్మేసుకున్నారు. అందుచేత మనం దానికి వ్యతిరేకంగా ఎన్నికల ముందు కాన్వాసింగ్ చేశాము. అందువల్లనే మీరు అధికారం లోకి వచ్చారు. అందుచేత ప్రభుత్వానికి నా విజ్ఞప్తి క్యాటగారికల్‌గా రైతులు ఈ విషయం మనకి చెప్పినపుడు దానిని గురించి ఆలోచించడానికి సిద్ధంగా ఉన్నామా లేదా? ముఖ్య మంత్రి గారు స్పష్టమైన హామీ ఇవ్వాలి. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. వారు లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గా ఉన్నపుడు వారూ, నేనూ అందరం కల్సి బోధన్‌వెళ్లడం జరిగింది. పెద్దలు అక్కడ ఉన్న షుగర్ ఫ్యాక్టరీని అమ్మడం వల్లనే ఇటువైపు వచ్చారు. తరాలకు పూర్వం నుంచి ఉన్న ఫ్యాక్టరీ బోధన్ ఫ్యాక్టరీ . సార్ ఇందులో లాజిక్ ఉంది. అందువల్ల నేను చెబుతున్నాను. ఆ లాజిక్ ఏమంటే ఒక్క పైసా కూడా తీసుకోకుండా ఫ్యాక్టరీని అమ్మిన ఘనులు వాళ్లు. పాలసీ ఏమంటే ఫ్యాక్టరీ వాళ్లు ఒక్క పైసా కూడా ఇవ్వకుండా స్వాధీనం చేసుకున్నారు. నష్టం వస్తే మళ్లీ ప్రభుత్వానికి అప్పచెబుతారు. మరి ప్రభుత్వానికి దీని మీద తిరగదోడే ఆలోచన ఉందా, లేదా? సార్ దయచేసి వాచ్ వైపు చూడకండి. ఇంతవరకూ ఎంత ఇన్‌జస్టిస్ జరిగిందంటే అంత జరిగింది. నేను దీనిని బిఏసి లో కూడా చెబుతాను. ఐ యాం వెరీ ఫెరోషియస్. ఆ విషయం దయచేసి మీరు గమనించాలి

ఈ విషయంలో ప్రభుత్వానికి ఏమైనా సెకండ్ థాట్ ఉందా లేదా? ఆ డెల్టా షుగర్ ఫ్యాక్టరీ వారికి వారు కట్టబెట్టినట్లు ఉంచుతారా లేదా? లేదా దీనిని తీసుకోవడానికి సిద్ధ పడుతున్నారా? దయచేసి వీటికి ప్రత్యేకంగా సమాధానం చెప్పండి. ఇందులో అనేక ఇబ్బందులు ఉన్నాయి. అవి రాకుండా చెప్పండి.

ఉ.8.50

శ్రీ కె. నారాయణస్వామి(సత్యవేడు):అధ్యక్షా, అనకాపల్లి దగ్గర ఉప్పాడు షుగర్ ఫ్యాక్టరీ వున్నది. గత ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీని అమ్మివేయడానికి ప్రయత్నం చేస్తే స్థానిక రైతులు హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకునివచ్చారు. దానిని నడపడానికి తప్పుడు లెక్కలు చూపించి 14 కోట్ల రూపాయలు కావాలని ప్రభుత్వానికి రాశారు. అంత డబ్బు అవసరం లేదు సుమారు 6 కోట్ల రూపాయలు వుంటే రైతులు కాని ఉద్యోగస్థులు కాని నడపడానికి సిద్దంగా ఉన్నారు. ప్రభుత్వం వారు సెంట్రల్ బ్యాంక్ లేదా నాబార్డు ద్వారా 6 కోట్ల రూపాయలు ఇప్పిస్తారా? లేకపోతే దానిని అమ్మడానికి సిద్దంగా ఉన్నారా?

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి(ప్రొద్దుటూరు): అధ్యక్షా, కొవ్వూరు షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడంవలన సన్నకారు, చిన్నకారు రైతులకు బాగా ఉపయోగంగా ఉంటుంది. కడప షుగర్ ఫ్యాక్టరీ చాలా కాలం నుంచి అట్లాగే వుంది. దాని వలన దాదాపు 25 వేల మంది జీవనోపాధి చేసుకుంటున్నారు.

మిష్టర్ స్పీకర్: క్వొశ్చన్ కొవ్వూరు షుగర్ ఫ్యాక్టరీ పైన వున్నది.

శ్రీ ఎన్.వరదరాజులురెడ్డి: అధ్యక్షా, వాళ్ల సొంత భూములు 2,5 ఎకరాల్లో చెరకు వేసుకొని ఎద్దుల బండ్లతోను, ట్రాక్టర్లతోను తోలుకొని అధికంగా లాభాలు పొందుతారు. అదే విధంగా కడప షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి ప్రయత్నం చేస్తారా అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి(ఇందుర్తి): అధ్యక్షా, కొవ్వూరు సహకార చెక్కర కర్మాగారమే కాదు అనేక చెక్కర కర్మాగారాలను రైతులు స్వయంగా నడుపుకోడానికి సిద్దంగా ఉన్నారు. గత ప్రభుత్వం సహకార రంగాన్ని ధ్వసం చేసి అంతా ప్రయివేటు పరం చేయడానికి పూనుకున్నది. ఈ ప్రభుత్వం సహకార రంగాన్ని కాపాడతారా? తప్పనిసరిగా రైతుల సంక్షేమానికి ఉపయోగపడతామని వాగ్దానం చేసింది కాబట్టి ప్రభుత్వ పాలసీ ఏమిటి? తప్పనిసరిగా సహకార చెక్కర కర్మాగారాలని కాపాడడానికి రైతుల పరం చేయడానికి సరైన సమాధానం చెప్పాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్: ప్రశ్న ఏమో కొవ్వూరు చెక్కర ఫ్యాక్టరీకి సంబంధించింది, ప్రభుత్వ పాలసీ అడుగుతున్నారు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి(నగరి): అధ్యక్షా, సహాకార రంగంలో స్థాపించిన షుగర్ ఫ్యాక్టరీస్ కాబట్టి ఈ ప్రశ్న కొవ్వూరు షుగర్ ఫ్యాక్టరీకే కాదు రాష్ట్రం మొత్తానికి సంబంధించినది. సహకార రంగంలో స్థాపించిన షుగర్ ఫ్యాక్టరీస్ అన్ని బ్రహ్మాండంగా పనిచేశాయి. రైతులు ఎన్నో కష్టాలుపడి షేర్‌క్యాపిటల్‌కట్టినప్పుడు , ఏదైన సిక్కు అయిన ఫ్యాక్టరీలను నష్టం రాకుండా, కావాలంటే ప్రయివేటు పరం చేయవచ్చు. రైతులకు ఉపయోగపడేటటువంటి ఫ్యాక్టరీలను ప్రయివేటుపరం చేస్తే రైతులు కోర్టుకు వెళ్లారు. కోర్టులో కూడా ఇది మంచి పద్దతి కాదని డైరక్షన్ ఇవ్వడం కూడా జరిగింది. గత ప్రభుత్వం రైతుల మీద ఉన్నటువంటి వ్యతిరేక భావం ఏమో, కాని రైతులకు సహాయంచేయాలని ఈ ప్రభుత్వం ముందుకు వచ్చినప్పుడు షుగర్ ఫ్యాక్టరీల అవసరాన్ని గమనించివలసిన అవసరం వుంది. వీటిని సహాకార రంగంలో పనిచేసేటటువంటి ఏర్పాటు చేస్తారా? ఏమైనా ఇబ్బందులు వుంటే

కమిటి ఏర్పాటు చేసి అక్కడ నష్టం వస్తుంది ఈ ఫ్యాక్టరీకి ఎవరు బాధ్యులు, సిబ్బంది బాధ్యులా? యాజమాన్యం బాధ్యులా ? లేదా గత ప్రభుత్వం చేసిన నిర్వాహకవల్ల జరిగిందా? దీనికి ప్రభుత్వం యోచిస్తుందా? మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ పి. రామయ్య(గిద్దలూరు): అధ్యక్షా, కొవ్వూరు సహకార చెక్కర ఫ్యాక్టరీ గురించి నాకు తెలుసు. అక్కడ రైతాంగం చాలా ఒడిదుడుకులకు గురి అయినారు. అంతకుముందు మొదటిసారి నష్టపడ్డారు. వారు లాభదాయకం ఉండే పరిస్థితి ఉత్పన్నం అయినది. ఆ విధంగా కార్మికులు ఉన్నారు, ఇది బాగా కలసి పనిచేసే వాళ్లు. కేవలం అధికారులు నిర్లక్ష్యం, అలక్ష్యం వల్లనే ఆ పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం దీనిని ప్రత్యేకంగా ఆలోచన చేసి దానిని అమ్మకుండా అక్కడ రైతాంగానికి కాని కార్మికులు కలసి సహకార రంగంలో నిర్వహించవలసిన అవసరం వున్నది. దీనిని ప్రత్యేకంగాశ్రద్ధ తీసుకొని చేయాలని కోరుతున్నా ను.

శ్రీ సతీష్‌పాల్‌రాజ్(వేమూరు): అధ్యక్షా, గుంటూరు జిల్లాలో జంపనీ షుగర్ ఫ్యాక్టరీ వ్యవసాయ ఆధారిత పరిశ్రమ. ఈ ఫ్యాక్టరీని 2002 సంవత్సరంలో అమ్మకానికి పెడితే హైకోర్టుకు వెళ్లితే రద్దు చేసింది. 2003లో అమ్ముతారనే ఉద్దేశ్యంతో రైతులు ముందుగానే 24-12-03 కోర్టుకు వెళితే 27-12-03 హైకోర్టు కండిషన్ పెట్టి స్టే ఇచ్చింది. Subject to the outcome of the Hon'ble High Court. 8-1-04రోజన హైకోర్టు స్టాటస్కో ఆర్డర్ ఇచ్చింది. అమ్మడానికి ఖరారుచేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవంగా ఆర్థికంగా ఎలాంటి నష్టం లేదు. ఈ ఫ్యాక్టరీ డబ్బు రెండు సంవత్సరాలు వరసగా 4 కోట్ల రూపాయలుతో వారే నడుపుకున్నారు. ఆ డబ్బులు ప్రభుత్వం వారు తిరిగి ఇస్తే, సహకార రంగంలో లాభదాయకంగా నడుస్తుంది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి(హిమాయత్‌నగర్): అధ్యక్షా, సహకార చెక్కర కర్మాగారాల విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి ఇవ్వాలని అడుగుతున్నాను. గత ప్రభుత్వం ప్రయివేటైజేషన్ విషయం చెప్పారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం రైతులుసహకార చెక్కర కర్మాగారాలను మేమే నడుపుకుంటాము అంటే ఇవ్వడానికి సిద్దంగా వుందా? అక్కడ పనిచేసే కార్మికుల సంరక్షణ బాధ్యత ఆ ప్రయివేటు యాజమాన్యం తీసుకుంటుందా? ప్రభుత్వం తీసుకుంటుందా? ఇప్పటికే అనేక సహకార ఫ్యాక్టరీస్‌లో ఉన్న ఉద్యోగస్థులను తీసివేయడం జరిగింది. రైతులను అనేక రకాలుగా మోసం చేయడం జరిగింది. ఈ రోజు రైతులకు ఇవ్వవలసిన బకాయిలు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతుల భూములను వారికి తెలియకుండా బ్యాంకులలో మార్టిగేజి చేసి ఈ యొక్క సహకార చెక్కర ఫ్యాక్టరీ అప్పులు తీసుకున్నటువంటి పరిస్థితి, వున్నది. ప్రభుత్వం చాలా స్పష్టంగా చెక్కర కర్మాగారాల విషయంలో తమయొక్క పాలసీ ఏమిటి? ఎన్నికలప్పుడు అనేక రకాలుగా ప్రచారం చేశారు మీరు, ఆశలు రేపారు, కొవ్వూర చెక్కర పరిశ్రమలే కాకుండ మిగతా చెక్కర పరిశ్రమల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రజల ముందు చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: స్పెసిఫిక్‌గా ప్రశ్న ఉన్నది. స్లమెంటరీస్‌లో సభ్యులు జనరల్‌గా ప్రభుత్వ పాలసీ అడిగారు, మీరు స్పెసిఫిక్‌గా దీని పైన రిప్లయి ఇవ్వండి.

డా.జె.గీతారెడ్డి:అధ్యక్షా, కొవ్వూరు షుగర్ ఫ్యాక్టరి గురించి అడిగారు, చాలా వివరంగా చెప్పడం జరిగింది. కోర్టులో వుంది జడ్జిమెంటు వచ్చినతరువాత డిసైడ్‌చేస్తాము. జడ్జిమెంటు రాకముందే మమ్ములను పాలసీ డిసిషన్ అనడంలో సబబు కాదు అనుకుంటున్నాను. Every co-operative sugar factory has got its own difficulty. As I have already stated that the matter is under subjidice in the High Court of Andhra Pradesh. The Then Government of Andhra Pradesh had already filed a Special Leave Petition in the Supreme Court of India on 08th May, 2003.

ఉ.9.00

అధ్యక్షా, కాబట్టి వీటన్నింటిపై అడ్వకేట్ జనరల్‌వద్దగారి సూచనలు తీసుకోవాలి. ఆ తరువాతనే మేమేదైనా నిర్ణయంగాని, పాలసీగాని తీసుకోగలం.

మిష్టర్ స్పీకర్: మంత్రిగారూ, వారి కన్‌సెర్న్ ఏమంటే కొవ్వూరు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధమున్న సభ్యులతో ఒక మీటింగ్ ఏర్పాటుచేస్తారా?

శ్రీమతి జె. గీతారెడ్డి: మీటింగ్స్ ఆల్‌రెడీ జరిగాయి, ఆ విషయం వారికి కూడా తెలుసు. షుగర్ ఫ్యాక్టరీస్ విషయంలో ఎన్ని మీటింగ్స్ జరిగాయో వారికి, మాకు తెలుసు. అవి కొనసాగించటానికి మాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్(కర్నూలు): సర్, అవన్నీ రైతులు పెట్టిన కేసులు. గవర్నమెంట్ వారి శ్రేయస్సుకోరి ఒక పాలసీ తీసుకుంటే కోర్టులో ఆటోమేటిక్‌గా అవన్నీ వీగిపోతాయి.

మిష్టర్ స్పీకర్: వారు సబ్‌జుడీస్ అన్న తరువాత కూడా పట్టుపడితే ఎట్లా?

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: కొవ్వూరు షుగర్ ఫ్యాక్టరీ చాలా ఇంపార్టెంట్ ఫ్యాక్టరీ. అక్కడి రైతులు, కార్మికులు, ఎమ్.ఎల్.ఎ.లు, ఆ ప్రాంత ప్రజలందరు అడుగుతున్నారు. కోర్టులో ఉంది కాబట్టి మేము నిర్ణయం తీసుకోలేమని ప్రభుత్వం వైపునుండి అంటున్నారు. కోర్టుకు ఎవరు వెళ్లారు? ఫ్యాక్టరీని నడపమని రైతులే కోర్టుకు వెళ్లారు. గవర్నమెంట్ నడుపుతానంటే ఆటోమేటిక్‌గా కోర్టులో నల్లిఫై అవుతుంది. ఆ మాట చెప్పటానికి గవర్నమెంట్ సిద్ధంగా ఉందా, లేదా?

MR. SPEAKER: Matter is sub-judicie. కోర్టులో ఏమి చెప్పాలనేది ఇక్కడ చెబితే బాగోదు.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: కోఆపరేటివ్ రంగాన్ని గత ప్రభుత్వం విధ్వంసం చేయదలచుకున్నది. మీరు క్రొత్తగా అధికారంలోకి వచ్చారు. ప్రజలు ఎదురుచూస్తున్నారు. మీనుండి పాలసి డెసిషన్ ఆశిస్తున్నారు. ఈరోజు చెప్పకపోయినా కనీసం పాలసీ డెసిషన్ తీసుకోండని అడుగుతున్నాము. తీసుకుంటారా, లేదా? లేకపోతే గత పాలసీకే కట్టుబడి ఉంటారా అనేది చెప్పండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి(ఖైరతాబాదు): మంత్రిగారు కొవ్వూరు షుగర్ ఫ్యాక్టరీగురించి మాట్లాడుతూ కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని చెప్పారు. సుప్రీంకోర్టులో ఎస్.ఎల్.పి. ఉందని చెప్పటం జరిగింది. కోర్టులో కేసు దేని విషయంలో ఉంది? అప్పుడు ఉన్న గవర్నమెంట్ ప్రైవేటువారికి ఫ్యాక్టరీని అమ్మాలని చూస్తున్నప్పుడు అమ్మకూడదంటూ రైతులంతా కోర్టుకు వెళ్లారు. మీరు ఒక పాలసీ డిసైడ్ చేస్తే ఈ రంగం బాగుపడుతుంది. దీనిపై లక్షలాదిమంది రైతులు, లక్షలాదిమంది కార్మికులు ఆధారపడి ఉన్నారు. దీనిపై ఒక పాలసీని డిసైడ్ చేయండి. కాదు, మేము ఇది ప్రైవేటువారికే ఇచ్చేస్తామని మీరంటే నేనేమి మాట్లాడను. ఎలక్షన్స్‌కు ముందే మనం చెప్పటం జరిగింది. ఇది చాలా ఇంపార్టెంట్. అసెంబ్లీలో ప్రస్తావించినా మాకు సరైన రిప్లై రాకపోతే ఎట్లా?

శ్రీమతి జె. గీతారెడ్డి: గౌరవసభ్యుల ఆవేదనను అర్థంచేసుకున్నాను. గత కొన్ని రోజులుగా ఎంతోమంది ఎమ్.ఎల్.ఎ.లతో, అధికారులతో చర్చలు జరుపుతున్నాము. అందరికీ తెలుసు. రైతు బాంధవుడైన ముఖ్యమంత్రిగారు వస్తూ వస్తూనే ఫ్రీ కరెంట్, రైతుల బకాయిల మాఫీలకు సంబంధించిన ఫైలుపై సంతకం పెట్టిన విషయం మనందరకు తెలిసినదే. రైతులను ఆదుకున్న ఈ ప్రభుత్వానికి రైతులపై ప్రేమ ఉంది. ఈ విషయం కోర్టులో ఉంది. జనార్ధనరెడ్డిగారు చాలా సీనియర్ మెంబర్. వారు సి.ఎల్.పి.

లీడర్‌గా కూడా పనిచేశారు. వారికి బాగా తెలుసు. సబ్‌జుడిస్ అవుతుంది. వారందరితో మాట్లాడి చేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలియచేస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి: మంత్రిగారి రిప్లైతో మాకైతే సంతృప్తి కలగలేదు.

## దొమ్మాట నియోజకవర్గంలో పేదలకు శాశ్వత గృహాల నిర్మాణం

ప్రశ్న నెం.22 (58)

సర్వశ్రీ ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట), ఇ. రవీందర్‌రెడ్డి (ఎల్లారెడ్డి), శ్రీమతి ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి (రామాయంపేట)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారూ దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

ఎ) దొమ్మాట నియోజకవర్గంలో పూరి గుడిసెలలో నివసిస్తున్న దాదాపు పదివేలమంది ప్రజలకు శాశ్వత గృహాలను నిర్మించుటకు ఒక ప్రత్యేక పథకమును రిపొందించాలను ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వంవద్ద గలదా?
బి) అయితే, వారికి శాశ్వత గృహాలను నిర్మించటానికి ఉత్తర్వులను ఎప్పుడు జారీచేస్తారు?

**ముఖ్యమంత్రి తరఫున సాంఘిక సంక్షేమశాఖా మంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్):**

ఎ) లేదండీ.
బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి: అధ్యక్షా, మా మెదక్ జిల్లా దొమ్మాట నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిన గ్రామాలు చాలా ఉన్నాయి. అక్కడ కనీస అవసరాలైన త్రాగునీరు, సాగునీరు లేవు. కూడు, గుడ్డకు నోచుకోనివారు చాలామంది అక్కడ ఉన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం నిర్వాకం మూలంగా వందలాదిమంది చేనేత కార్మికులు, రైతులు అక్కడ ఆకలిచావులకు పాల్పడుతున్నారు. కనీసం గూడుకు నోచుకోని వారికి ఇళ్లు మంజూరుచేసే విషయంలో కూడా అక్కడ చాలా అన్యాయం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో, సుమారు 5 సంవత్సరాల కాలంలో 35,000 ఇళ్లు మంజూరుచేశారు. అక్కడ గత 15 సంవత్సరాలనుండి 5,000 నుండి 10,000 మంది పూరిగుడిసెల్లోనే బ్రతుకుతున్నారు. రెవెన్యూ శాఖనుండి, గృహనిర్మాణ శాఖనుండి పూర్తి స్టాటిస్టిక్స్ తెప్పించాము. మంజూరైన గృహాలను ఎవరికి ఇచ్చారు? ఈ 5,000 మంది నిరుపేదలు పూరిగుడిసెల్లో ఉండటానికి కారణం ఏమిటి? ఈ ప్రభుత్వం గుడిసెల్లో బ్రతికేవారి కొరకు ఏదైనా ప్రత్యేక పథకం మంజూరుచేసి ఇళ్లు నిర్మించే అవకాశం ఉన్నదా?

శ్రీ కె. అచ్చంనాయుడు(హరిశ్చంద్రాపురం): అథక్షా, ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. హౌసింగ్ విషయంలో స్పష్టత రావలసిన అవసరం ఉన్నది. రాష్ట్ర ప్రజలు చాలా ఇబ్బందులుపడుతున్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి పేదవారికి గత ప్రభుత్వ హయాంలో 8 లక్షల ఇళ్లు మంజూరుచేయటం జరిగింది. ఆ 8 లక్షల ఇళ్లను జిల్లాలకు కేటాయించి జిల్లా కలెక్టర్లకు కూడా ఆదేశాలు ఇవ్వటం జరిగింది. ఎన్నికలు జరిగిపోయిన తరువాత ప్రభుత్వం మారింది. అయితే గత ప్రభుత్వం మంజూరుచేసిన ఇళ్లు ఇప్పుడు ఇస్తే ప్రభుత్వానికి ఇబ్బందని సుమారు 4 లక్షల ఇళ్లను ఎటువంటి ఆదేశాలు లేకుండా జిల్లా మంత్రులు తమతమ జిల్లా కలెక్టర్లకు చెప్పి ఇప్పటివరకు గ్రౌండింగ్ కాని ఇళ్లు అన్నీ కేన్సిల్ చేయమని, నిలుపుదల చేయమని ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు

చాలా ఇబ్బందులుపడుతున్నారు. ప్రభుత్వం మీ చేతులలో ఉంది. మేము ఇచ్చిన లబ్దిదారుల పేర్లలో ఏవైనా పొరపాటు ఉంటే, డబ్బున్న వారికి ఇళ్లు ఇచ్చి ఉంటే వారికి ఇవ్వకుండా కేన్సిల్ చేయండి. అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వాన్ని ఒక్క విషయం అడుగుతున్నాను. గతంలో మేము ఇళ్లు మంజూరుచేసిన లబ్దిదారుల పేర్లలో ఎవరైనా డబ్బు ఉన్నవారు ఉన్నా, తప్పుడు పేర్లు ఉన్నా మీవద్ద ప్రభుత్వం ఉంది కాబట్టి ఎంక్వైరీచేసి అటువంటి వాటిని కేన్సిల్ చేయండి. మేము వాస్తవంగా పేదలైన వారికే ఇచ్చాము. లబ్దిదారులు పునాదులు వేసుకుని ప్రభుత్వంవైపు చూస్తున్నారు కాబట్టి అటువంటి వారందరికీ ఇళ్లు మంజూరుచేయాలని, లేకపోతే తీరని నష్టం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి(మెదక్): గత ప్రభుత్వంలో ఒక్క దొమ్మాట అసెంబ్లీ కాన్‌స్టిట్యుయెన్సీలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఉన్నవారికే ఇళ్లు ఇచ్చి లేనివారికి ఇవ్వలేదు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇళ్లు ఇచ్చారు. గుడిసెవాసులకు ఇళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు రైతు ప్రభుత్వం వచ్చింది. రైతు ప్రయోజనాలను కాపాడే ప్రభుత్వం వచ్చింది. రైతులతోపాటు పూరిగుడిసెలో ఉన్న ప్రతి ఒక్క నిరుపేదకు ఇళ్లు ఇచ్చే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వంవద్ద ఉన్నదా అని అడుగుతున్నాను.

శ్రీ పులి వీరన్న(మహబూబ్‌నగర్): గతంలో మంజూరుచేసిన ఇళ్లు చాలామటుకు అర్హులైనవారికి అందలేదనేది నిజం. ఒక్కొక్కరకు 4, 5 ఇళ్లు ఇచ్చి వారి వారినే ఆదుకోవటం జరిగింది. కేవలం తమ అనుచరులకే ఇప్పించటం జరిగింది. ఈ విషయంలో విచారణచేసి అటువంటివాటిని రద్దుచేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వంవద్ద ఉన్నదా? దానిపైన ఎటువంటి యాక్షన్ తీసుకోబోతున్నాము?

ఉ. 9.10

శ్రీ చాడ వెంకట రెడ్డిః అధ్యక్షా, మన రాజ్యాంగం పూరి గుడిసెల్లో వున్న వారందరికీ పక్కా ఇళ్లను ఏర్పాటు చేయాలని నిర్దేశిస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చి 54 సంవత్సరాలైనా దురదృష్ట వశాత్తూ మన రాష్ట్రంలో చాలా మంది ఇంకా పూరి గుడిసెల్లోనే నివసిస్తున్నారు. మన రాష్ట్రంలో ఎవరైతే ఇంకా పూరి గుడిసెల్లో నివసిస్తున్నారో అలాంటి వారు దాదాపు పది లక్షల మంది వుంటారు. అలాంటి వారికి ఫస్ట్ ప్రయారిటీ ఇచ్చి పక్కా ఇళ్లను మంజూరు చేసి ఆ తరువాత మిగతా వారికి ప్రయారిటీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరముందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, దొమ్మాట నియోజకవర్గంలో బలహీన వర్గాల గృహనిర్మాణం గురించి శాసన సభ్యులు ప్రశ్నించారు. గత సంవత్సరంలో తప్ప అంతకుముందు రెండు, మూడు సంవత్సరాలుగా ఇళ్లు ఇవ్వని మాట వాస్తవం . అందులో ఏలాంటి అనుమానం లేదు. ఇది చాల మంది గౌరవ సభ్యులకు తెలిసిన విషయమే. గత సంవత్సరం మాత్రమే ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. ప్రత్యేకంగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అనుకోండి, ఏ కారణంతోనైతే నేమి ఇళ్లు మంజూరు చేశారు. ఆ విధంగా దొమ్మాట నియోజకవర్గంలో 3610 ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. కావాలంటే ఆ డీటెయిల్స్ ఇస్తాను. అందులో ఈ రోజు వరకు పని ప్రారంభించకుండా వున్న ఇళ్ల సంఖ్య 1161. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 90 రోజుల్లోపల పని పూర్తి చేయకపోతే ఆ ఇళ్లు వాటంతటవే క్యాన్సిల్ అవుతాయని గత ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల్లో క్లియర్‌గా వుంది. దయచేసి సభ్యులు దీనిని గమనించాలని కోరుతున్నాను. మిగతా ఇళ్లు వివిధ దశల్లో వున్నాయి. ఇక ముందు కొత్త ఇళ్లు ఇవ్వడానికి అవకాశముందా అని గౌరవ సభ్యులు అడిగారు. డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం పూరి గిడిసెల్లో, తాటాకు గుడిపెల్లో నివసిస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఇళ్లు కేటాయించే కార్యక్రమానికి కట్టుబడి వుంది. నిన్ననే రిలీజ్ చేసినబడ్జెట్ లో ఆరు లక్షల పక్కా గృహాలనురాబోయే ఎనిమిది నెలల కాలంలో అంటే వచ్చే మార్చి నెలలోపల కేటాయించడం జరుగుతుంది. ఇక గౌ.సభ్యులు అచ్చెన్నాయుడు గారు కోరిన మేరకు ఆ ఇళ్లను క్యాన్సిల్ చేయవలసిన

అవసరముంది. ఇది పక్షపాతంతోనో,గత తెలుగు దేశం ప్రభుత్వం మంజూరు చేసిందన్న దురుద్దేశంతోనో చేసేది కాదు. గత ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గతంలో ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేసి క్యాన్సిల్ చేసిన సందర్భాలు చాలా వున్నాయి. ఉదాహరణకు 1994-95లో తెలుగుదేశం ప్రభుత్వం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు స్టార్ట్ కాలేదన్న కారణంతోనో మరో కారణంతోనో లక్షా 62 వేల 588 ఇళ్లను క్యాన్సిల్ చేసింది. ఇదే కాకుండా గత జనవరిలో కూడా ఆ ప్రభుత్వం లక్షా 22 వేల ఇళ్లను మంజూరు చేసినవి within the time స్టార్ట్ కాలేదన్న కారణంతో వారు మంజూరు చేసిన ఇళ్లను వారే క్యాన్సిల్ చేయడం జరిగింది. అదేవిధంగా గత ఐదు నెలల నుంచి లబ్దిదారులు గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు ప్రారంభించలేదనో, ఇంటరెస్ట్ లేదనో గత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లుగానే ఈ ప్రభుత్వం కూడా కారణాలు తెలుసుకోగోరి ఒక రిపోర్టు తెప్పించుకుని పరిశీలించగా 3,18, 154 ఇళ్లు ఇంతవరకు ప్రారంభించబడలేదని తేలింది. గౌ.సభ్యులు దయచేసి ఈ విషయాన్నిఅర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను ఈ ప్రభుత్వానికి రద్దు చేయాలన్న ఆలోచన లేదు. కాని ఆ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు వాటిని క్యాన్సిల్ చేయవలసిన అవసరముంది. మళ్లీ కొత్తగా లబ్దిదారులను ఎంపిక చేసుకొని తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.

**(ప్రతిపక్ష తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం)**

మిస్టర్ స్పీకర్: ప్లీజ్..... దయచేసి కూర్చోండి..... మీరు అడిగిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి గారు జవాబు చెప్పడం జరిగింది. మీరు ఈ విధంగా లేచి అందరూ మాట్లాడితే ఎలా? మీలో ఎవరైనా ఒకరు మాట్లాడడానికి ముందుకొస్తే వారికి అవకాశమిస్తాను.

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు(సిరిసిల్ల): అధ్యక్షా, పార్లమెంటరీ ప్రాక్టీసెస్ ప్రకారం ప్రభుత్వమనేది ఒక continuous affair. అది సర్వసాధారణంగా కొనసాగుతుంటుంది. ఈ ఇళ్ల మంజూరు విషయంలో అర్హులైన వారిని విశ్లేషణ చేసి అప్లికేషన్లను రెవిన్యూ అఫిషియల్స్ ఎంక్వయిరీ చేసిన తరువాత అర్హులని తేలిన తరువాతనే రెకమెండ్ చేయడం జరుగుతుంది. అర్హులు కాదని తేలితే తప్ప రాజకీయాల ప్రమేయం లేకుండా ఎవరైతేఅర్హత పొందారో అలాంటిఅర్హులైన వారంద రికి తిరిగి మంజూరు చేసినట్లయితే ప్రభుత్వం యొక్క పక్షపాత రహిత మార్గం స్పష్టమౌతుంది.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు అందులో ఎవరెవరు ఎలిజిబుల్ వున్నారో అలాంటి వాళ్లకు ఇళ్లు ఇచ్చే విషయం పరిశీలించండి.

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్: అధ్యక్షా, గత ప్రభుత్వం జనవరి 3వ తేది, 2004 సంవత్సరంలో ఈ ఇళ్లను మంజూరు చేసింది. ఆ ఉత్తర్వుల్లో క్లియర్‌గా వుంది. పది రోజుల్లోపల ఇళ్ల నిర్మాణం మొదలు పెట్టాలని, అదేవిధంగా 90 రోజుల్లోపల పూర్తి చేయాలని..........

మిస్టర్ స్పీకర్: మనిస్టర్ గారూ ఎలిజిబుల్ పర్సన్స్‌ను కన్సిడర్ చేయండి.

శ్రీ డి ఎస్ రెడ్యా నాయక్: అధ్యక్షా, వారిచ్చిన ఉత్తర్వుల ప్రకారం చూసినట్లయితే......ఈ రోజు జూన్ 24వ తేది అంటే జనవరి 3వ తారీఖు నుండి ఈ రోజు వరకు ఐదు నెలల 20 రోజులయ్యింది. అంటే 90 రోజులు దాటిపోయింది కాబట్టిఆటోమెటిక్‌గా అదే క్యాన్సిల్ అయిపోతుంది. ప్రభుత్వం క్యాన్సిల్ చేయవలసిన అవసరం లేదు. ఈ ప్రభుత్వానికి ఎటువంటి దురుద్దేశం లేదు కాబట్టి దానిని పరిశీలించి తగు నిర్ణయంతీసుకొని ఏమి చేయాలో అది చేస్తుందని తెలియజేస్తున్నాను.

**(ప్రతి పక్ష తెలుగుదేశం సభ్యుల నుంచి మళ్లీ అంతరాయం)**

ఉ.9.20.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం ఏర్పడుతున్న సందర్భంలో )

MR. SPEAKER: If it is very important you put a specific question. Please sit down. I will tell you. Please resume your seat. Let him clarify this. Please take your seats, I will explain. దయచేసి ఒక నిముషం కూర్చోండి, రామలింగారెడ్డిగారు, శశిధర్ రెడ్డిగారు మీరెందుకు లేస్తున్నారు? దయచేసి కూర్చోండి. This is not the way the House runs. ప్రశ్న వేసిన వాళ్లు చాలా స్పెసిఫిక్‌గా అడిగారు, వాళ్లు అడిగిన తర్వాత సప్లిమెంటరీస్‌లో మీరు దాన్ని జనరలైజ్ చేస్తూ అడిగారు. అర్హులైన వారిని కూడా క్యాన్సిల్ చేస్తున్నారనే మాట మీరు చెప్పారు. దానికి మినిష్టర్‌గారు తన జవాబులో రూల్స్ అండ్ గైడ్‌లైన్స్ గురించి చెబుతూ, అర్హులైన వారిని definite గా క్యాన్సిల్ చేయమన్నారు. He has specified very clearly. What more do you want ? ఏమండీ , నేను అడిగిన దానికి కూడా మీరు సమాధానం చెప్పాలి. దేవేందర్ గౌడ్ గారు మీరు మాట్లాడండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్)ః స్పీకర్ సార్, తమరు ఒక రకంగా చెబుతున్నారు, మినిష్టర్‌గారు ఇంకొక రకంగా మాలో అభిప్రాయాన్ని కల్గిస్తున్నారు. We just want a clarification from the Hon'ble Minister Sir. మా ప్రభుత్వమున్నపుడు, ఆరోజు ఎలక్షన్ కోడ్ ఆఫ్ కండక్ట్ రావడం వల్ల houses start కాలేదు. పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు అర్హత గల వారికే ఇళ్లు కేటాయించడం జరుగుతుంది. అధ్యక్షా, మీకు కూడా తెలుసు, మనం కేవలం పేర్లు మాత్రమే ఇస్తాం, అ With regard to eligibility only the Officers will decide. They will decide whether this person is eligible or not. Eligible persons కు ఆరోజు శాంక్షన్ చేశాం, కాకపోతే ఆరోజు అమలులోకి వచ్చిన ఎలక్షన్ కోడ్ ఆఫ్ కండక్ట్ మూలంగా ఇళ్లు స్టార్ట్ కాలేదు. ఆనాడు అర్హులుగా ఎవరైతే ఎంపిక కాబడ్డారో వారందరికీ ఇవ్వాలని మేము కోరుతున్నాం . Let the Government categorically clarify as to whether they are going to continue the same persons or not. దాని గురించి మాత్రమే చెప్పాలని మేము ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాము.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః అధ్యక్షా, గతంలో వారు అధికారంలో ఉన్నపుడు ఇష్యూ చేసిన జీ.ఓ. నే ఇది. ఇందులో మేము చేసిందేమీ లేదు. గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. కేవలం అర్హత గల వారికే ఇచ్చారా లేదా అన్న విషయం ఎంక్వైరీ చేస్తే తెలుస్తుంది, ఇప్పుడెలా తెలుస్తుంది. ఐదు లక్షల ఇరవై వేల ఇళ్ల నిర్మాణ పనులు వారు మొదలు పెట్టలేదు. పనులు మొదలు పెట్టాలని మాకు కూడా వుంది ఈ సంవత్సరం ఆరు లక్షల ఇళ్లు ఎనిమిది నెలల కాలంలో పూర్తి చేయాలని నిర్ణయించుకున్నాం . అర్హత గల వ్యక్తులు ఎవరైనా సరే, పేదలు, గిరిజనులు, దళితులు వాళ్లందరికీ ఇస్తాం, దయచేసి గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

MR. SPEAKER : No more questions please. This is not the way. I am not allowing any more. The Minister has very specifically answered. I have given you ample time. మీరు ఏమేమి అడిగారో వాటన్నింటికీ మినిష్టర్‌గారు జవాబు చెప్పారు. దయచేసి కూర్చోండి. ఈ ప్రశ్న పర్టిక్యులర్‌గా ఒక నియోజకవర్గానికి సంబంధించినది. దాన్ని మీరు జనరలైజ్ చేసి మాట్లాడారు. దానికి కూడా మినిష్టర్‌గారు జవాబు చెప్పారు, ఇంకా మీకు ఏమి కావాలి? please take your seats. This is not the way. I am not allowing anybody to speak on this.
I am not going to allow any more supplementary. Please. He has been specific. You cannot go on insisting. Now, the Minister for Higher Education.

Sri P. Keshav (Uravakonda): Speaker Sir, let the Government specifically clarify .

MR. SPEAKR : All the questions asked by you were answered. You cannot go on insisting the government. ప్రతి ఒక్కరు మా ప్రశ్నకు సమాధానం చెప్పాలి, మా ప్రశ్నకు సమాధానం చెప్పాలంటే ఎలా?

(At this juncture, the TDP Members rushed down to the isle and started arguments with the Hon'ble Speaker)

what is this? This is not the way to submit. Please go back to your seats. This is not the good practice. What more do you want? Please go back to your seats. మీరు అడిగిన ప్రశ్నలన్నింటికీ మినిష్టర్‌గారు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పారు కదా, ఇంకేమి కావాలి? ఈ ప్రశ్న దొమ్మాట నియోజకవర్గానికి సంబంధించినది, మీకు రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ తెలుసు, The Minister has replied. If you are not satisfied it is up to you. But,you cannot go on insisting the Government.

(At this juncture the Hon'ble Minister for Legislative Affairs was on his legs.)

Minister for Legislative Affairs.

(Interruptions)

This is Question-Hour. ఈ ప్రశ్న ఒక పర్టిక్యులర్ నియోజక వర్గానికి సంబంధించినదైనా మిమ్మల్నందరినీ ఎలౌ చేశాను, మీరు అడిగిన దానిపై మినిష్టర్‌గారు రిప్లై కూడా ఇచ్చారు. You cannot go on insisting. Kindly don't waste the time of the House. This is Question Hour. క్వశ్చన్ అవర్‌లో ఈ విధంగా చేస్తే ఎలా? చాలా స్పెసిఫిక్‌గా వుంటుందని మీకందరికీ తెలుసు . దీన్ని జనరలైజ్ చేసినా మంత్రిగారు రిప్లై ఇచ్చారు. The Government have come forward to clarify this issue even though it is generalised. They have given reply. If you are not satisfied with the reply you have got other options to follow. You cannot force the Government. I called Minister for Finance and Legislative Affairs. Let them reply.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, దీంట్లో అపార్థాలు అక్కర్లేదు. ప్రభుత్వం కొత్తగా ఒక విధానపరమైన నిర్ణయం తీసుకున్నది. గతంలో ఎవరికైనా ఇళ్లు ఎలాట్ అయివుంటే, వారు వేరే పార్టీకి చెందిన వారు గనుక వారి మీద కోపంతో ఆ ఎలాట్‌మెంటును ఈ ప్రభుత్వం రద్దు చేస్తుందనే భావన ఎవరి మనసులోనైనా వుంటే దాని తుడిపేసుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

MR. SPEAKER : Please resume your seats. The Minister for Legislative Affairs is giving reply. Let him complete. Please, don't keep interrupting. This is not a good practice.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను మనవి చేసేదేమంటే, దీంట్లో తప్పేమైనా వుంటే, ఏదైనా మిస్‌లీడ్ చేసే విషయం వుంటే వచ్చి కరెక్ట్ చేయవచ్చు. దీంట్లో భేషజాలకు వెళ్లే పరిస్థితి లేదు, సరిదిద్దుకుంటాం . గతంలో అనేక సందర్భాలలో ఇళ్లు ఎలాట్‌మెంటు చేసి ఇన్‌టైములో కన్‌స్ట్రక్షన్ టేకప్ చేయకపోతే విచారణ చేసి , కన్‌స్ట్రక్షన్ మొదలు కాలేదు కాబట్టి దాన్ని రద్దు చేసి alternative గా అర్హులైన వారికి ఇచ్చే పద్ధతి వుంది.

(అంతరాయం)

అధ్యక్షా, నేను జవాబు చెప్పదలుచుకోలేదు.

MR. SPEAKER: You have not allowed the Minister to complete. వారు చెప్పేది చెబుతారు, కంప్లీట్ చేయనీయండి . రిప్లై కంప్లీట్ చేయక ముందే ఇంటరప్ట్ చేస్తే ఎలా? ప్రతి సందర్భంలో ఈవిధంగా అంతరాయం కలిగిస్తే ఎలా? If you are not satisfied, you have all options to protest. వారి వ్యూస్ చెబుతున్నారు, వారు చెప్పిన తర్వాత మీ వ్యూస్ చెప్పవచ్చు. The Minister has not completed. He has been interrupted. Let him complete his reply. దయ చేసి కూర్చోండి. Lot of issues have to be discussed. Please resume your seats.
ఉ.9.30

మిస్టర్ స్పీకర్: నేను ఓరియంటేషన్ క్లాసెస్ పెడుతున్నాను. I think lots of issues have to be sorted out. అందరూ కూర్చోండి.

( తెలుగు దేశం సభ్యులు అందరూ వారి వారి సీట్లలో కూర్చున్నారు.)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా , పెద్దలు రాజేశ్వరావుగారు మాట్లాడింది నేను విన్నాను. నేను చెప్పే రెండు మాటలు విని సవ్యంగా లేవని భావన కలిగితే, మీ నిరసన వ్యక్తం చేయడానికి అనేక మార్గాలున్నాయి. వాటికి నేను అడ్డం రాను. స్టార్ట్ చేయని ఇళ్లను రద్దు చేయడం జరిగింది. గతంలో మీరు తీసుకున్న నిర్ణయమే. మేము కొత్తగా వచ్చి తీసుకున్న నిర్ణయం కాదు. గతంలో ఇన్ టైమ్‌లో స్టార్ట్ కాని సందర్భాలలో పెద్ద యెత్తున రద్దు చేసిన సందర్బాలు అనేకం ఉన్నాయి. అలాగే ఈ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇతోధికమైన ప్రోత్సాహం ఇవ్వాలి. ఇది ఇటీవలి కాలంలో వెనుకబడి పోయింది. పేదవారికి ఇళ్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో స్టార్ట్ కాని వాటిని రద్దు చేశాము. మరల ఎంపిక చేసేటప్పుడు అర్హులైన వారికి ఇస్తాము. నిజంగా రెండు లేక మూడు అంతస్తులు ఉన్న వారికి, నలుగురు అన్నదమ్ములు కలిసి రెండంతస్తుల భవనం కట్టుకుంటామంటే ఇవ్వము. ఇళ్లు ఉన్న వారికి ఇస్తే దీని అర్థం లేకుండా పోతుంది. ఇటీవలి కాలంలో వీకర్ సెక్షన్స్ ప్రోగ్రామ్ అర్థమే మారిపోయింది. ఎక్కడ పడితే అక్కడ నలుగురు కలిసి కట్టుకున్న రెండంతస్తుల భవనాలను రాజేశ్వరరావుగారికి, దేవేందర్ గౌడ్‌గారికి వ్యక్తిగతంగా చూపిస్తాను. అవి రెండంతస్తుల భవనాలో కాదో వారినే చెప్పమనండి. వారు కూడా చెప్పలేరు. స్ట్రీమ్‌లైన్ చేసి స్టార్ట్ చేయని వారిని ప్రక్కకు పెట్టి అర్హులైన వారికి ఇవ్వాలని చూస్తున్నాము. రాబోయే కాలంలో ఆరు లక్షల ఇళ్లను ఎనిమిది మాసాల కాలంలో మొదలు పెట్టడానికి కావలసిన డబ్బు కూడా కేటాయించాము. మీరు అర్థం చేసుకోవాలి. వారందరూ శాసనసభ్యులే. మీ వాటా మీకు వస్తుంది. మీరు ఎంపిక చేస్తారు. అలాగే మిగిలిన వారు చేస్తారు. ఈ ప్రోగ్రామ్‌లో ఉన్న విశిష్టతను అర్థం చేసుకొని, ప్రభుత్వం పేదవారైన ప్రతి ఒక్కరికి దీని ఫలాన్ని ఇవ్వాలని చూస్తున్నాము. ఆ విధంగా చేస్తున్న ప్రయత్నాన్ని అర్థం చేసుకోండి. దీనిలో అపార్థాలకు తావు లేదు.

MR.SPEAKER: Government's stand is very clear. వారు చెప్పారు. If you have anything, other options are there. We are in Question Hour now. క్వశ్చన్ అవర్‌లో ఉన్నాము. సప్లిమెంటరీ క్వశ్చన్, దొమ్మాట కాన్‌స్టిట్యుయెన్సీకి సంబంధించిన ప్రశ్న . మీ మీ అభిప్రాయాలు తెలపాలి. Government has made its stand very clear. If you have got anything more to say, there are other options before you.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: ఫండమెంటల్‌గా రోశయ్యగారు క్లారిఫై చేశారు. సెలక్షన్ ప్రొసిజర్ గురించి చెప్పి సమయం వేస్ట్ చేయదలచుకోలేదు. ఏ ప్రభుత్వమైనా ఎల్జిబుల్ పీపుల్‌కి ఇవ్వాలి. లిస్ట్ మాత్రమే అందరూ ఇస్తారు. అవుట్ ఆఫ్ దట్ ఓన్లీ

ఎల్జిబుల్ పీపుల్‌ని సెలెక్ట్ చేశారు. ఆ విధంగా సెలెక్ట్ చేసిన తరువాత ఎలక్షన్ కోడ్ వచ్చింది. అందువల్ల ఎలాంటి మార్కింగ్స్ ఇవ్వకూడదని ఎక్కడికక్కడే ఆపివేశారు. మా ఉద్దేశ్యమేమిటంటే సెలెక్టెడ్ చేయబడి , రెండు లేక మూడు ఇళ్లు ఉన్న వారికి ఇవ్వ వద్దు. అర్హులైన , సెలెక్ట్ చేసిన వారికి మాత్రమే అలౌ చేయండి. కొంతమంది పునాదులు త్రవ్విన తరువాత క్యాన్సిల్ చేశారు. గ్రామాలలో ఇది ఆందోళనగా ఉంది. ఎల్జిబుల్ అయిన పేదవారికి ఎలక్షన్ కోడ్ మూలంగా వివిధ కారణాల వల్ల ఇవ్వని వారికి దయచేసి ఇవ్వమని కోరుతున్నాము. ఇన్‌ఎల్జిబుల్ పీపుల్‌కి ఇవ్వమని అడగడం లేదు. ఇది చాలా అన్యాయం . మంచి పద్ధతి కాదని కోరుతున్నాము.

శ్రీ ఎన్.నర్సింహయ్య(నక్రికల్) : దేవేందర్ గౌడ్‌గారు కొన్ని విషయాలు చెప్పారు. పెద్దలు రోశయ్యగారు స్పష్టంగా చెప్పారు. కాని అనర్హులకు ఇవ్వలేదని అనడానికి వీలు లేదు. మోర్ దేన్ 50 శాతం మందికి అనర్హులకు ఇచ్చారు. మీరు ఏమి అనుకోవద్దు. ఎమ్.ఎల్.ఎలుగా మేము ఇచ్చిన ప్రతిపాదనలు క్యాన్సిలేషన్ లిస్టులో వచ్చాయి. మేము సిటింగ్ శాసనసభ్యులుగా ఉండి , మరల ఎలక్ట్ అయ్యాము. కాబట్టి మేము ఇచ్చిన లిస్టును క్యాన్సిల్ చేయవద్దు. కాని మేము ఐడెంటిఫై చేసిన వాటిలో 100 నుండి 170 మందిని క్యాన్సిల్ చేయడం జరిగింది. దాని గురించి నేను ఎమ్‌డి గారితో గొడవ పడ్డాను. స్క్రూటినైజ్ చేసి అనర్హులైన వారిని తీసివేయండి. కాని ఇవి, అవి క్యాన్సిల్ చేస్తే ఎలా?

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి(వాయల్పాడు): ఇళ్లు ఇచ్చిన వాటిని క్యాన్సిల్ చేయడం కొత్త కాదు. 1999 లో జరిగిన ఎలక్షన్ తరువాత లక్షా డెబ్బై వేల ఇళ్లు క్యాన్సిల్ చేశారు. ఇప్పుడు మేము కొత్తగా చేశామని చెబుతున్నారు. ఐదు లక్షలు శాంక్షన్ చేసి ఎలక్షన్ అయిపోయిన తరువాత లక్షా డెబ్బై వేల ఇళ్లు క్యాన్సిల్ చేయడం జరిగింది. మీ హయాంలో హౌసింగ్ ప్రోగ్రామ్ ఎలా అమలు జరిగిందో మేము చెప్పక్కరలేదు. ఒక్కొక్క మండలంలో కోటి రూపాయలు తినేసిన బాగోతాలను ఈ హౌస్‌లో చర్చించడం జరిగింది. మీరు.........

(అంతరాయం)

ఇది కేవలం అప్పుడున్న ముఖ్యమంత్రిగారు ఎలక్షన్ ఓటర్లను ప్రతిబింబింప చేయడానికి రెండు లక్షల నలభై వేల ఇళ్లు డిస్క్రిషనరీ కోటాలో పెట్టి తెలుగు దేశం వారికి డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. ఇదెక్కడి న్యాయం? ఎలక్షన్ ముందు ఓటర్లను ప్రభావితం చేయడానికి ఇళ్లు ఇవ్వడం న్యాయమా? అని అడుగుతున్నాను.

శ్రీ కె.రోశయ్య: గౌరవనీయులైన దేవేందర్ గౌడ్‌గారు ఒక మాట అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చినందువల్ల ప్రారంభం కాలేదని అన్నారు. అంతకుముందు అలాట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చిన తరువాత పది రోజుల తరువాత మొదలు పెట్టాలని నిబంధన ఉంది. వారు మొదలు పెట్టి పనిచేస్తే ఎలక్షన్ కోడ్ అడ్డం రాదని అందరికి తెలుసు. ఈ సభలో మాట్లాడడం ఎలాగో నాకు అర్థం కావడం లేదు. గౌడ్‌గారు మీ ప్రక్కన ఉన్న వారికి మీరైనా చెప్పండి.

DR. N.JANARDHAN REDDY: You have to give a specific reply.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: జనార్థన్ రెడ్డిగారు మీరు నా వైపు చూడండి.

శ్రీ కె.రోశయ్యః మంచి మాటలు రుచించకపోతే వాళ్లకు దండం పెట్టవలసిందే ఏమి చెప్పలేము. దానికి ఎలక్షన్ కోడ్ ఏవిధంగాను అడ్డం కాలేదు. నోటిఫికేషన్ రాకముందు గైడ్‌లైన్స్ అమలులోకి వస్తాయి. వచ్చిన తరువాత ఏమైనా కార్యక్రమాలు మొదలు పెడితే ఆపుదల చేయవలసిన అవసరం ఉంది. హౌసింగ్ ప్రోగ్రామ్ పాత ప్రోగ్రామ్. ఎన్నికలకు సుదూరంగా ఆర్డర్స్ జారీ చేయడం జరిగింది. పది రోజుల టైమ్ అయిపోయింది. ఎవరికి అప్రిహెన్షన్ అవసరం లేదు. ఇళ్లు ఇచ్చిన వారు స్టార్ట్ చేసి ఉంటే వారి జోలికి వెళుతున్నామా? మా ఉద్దేశ్యం చాలా స్పష్టం . రాగద్వేషాలు అనుసరించదలచుకోలేదు. మాకు వారి మీద కోపం లేదు. అర్హులైన పేదవారు పని మొదలు పెట్టి ఉంటే సకాలంలో వారి నిబంధనలకనుగుణంగా వారి జోలికి వెళ్లము. పని మొదలు పెట్టని వారు ఉంటే అది రద్దు చేసి అర్హులైన వారికి ఇవ్వాలి. ఇంకొకటి కూడా మా ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తున్నారు. వెనుకటి కాలంలో వీకర్ సెక్షన్స్ కాలనీలంటే చూడగానే తెలిసిపోయేది. కాని ఇప్పుడు ఎక్కడ పడితే అక్కడికి వస్తున్నాయి. పేద వారికి అన్యాయం చేయాలనే ఉద్దేశ్యం కాదు. పేదవారి పేరుతో సంపన్నులైన వారు నాలుగంతస్తుల భవనాలు కట్టుకొన్న ఉదంతాలు అనేకం ఉన్నాయి. వాటి మీద విచారణ చేయిస్తాము. అలాంటి వారికి అవకాశం లేకుండా నడిపించడమే మా ఉద్దేశ్యం . దయచేసి అర్థం చేసుకొని సహకరించాలని కోరుతున్నాను.

ఉ.9.40

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

## సైన్సు, ఎలక్ట్రికల్ పరికరాల కొనుగోలుకు నిధులు

ప్ర శ్న నెం. 171

సర్వశ్రీ ప్రభాకర రెడ్డి ఆదాల(సర్వేపల్లి), ఆనం రామనారాయణరెడ్డి(రాపూర్), ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు), పి. శ్రీనివాసులురెడ్డి, ఎం. వెంకటరమణ – గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయండిః

ఎ) ప్రభుత్వ కళాశాలల్లో విజ్ఞాన, ఎలక్ట్రికల్ పరికరాలను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిధులను విడుదల చేసిన విషయం వాస్తవమేనా?

బి) కొన్ని కళాశాలల్లో గ్రాంట్లను దుర్వినియోగం చేసిన విషయం కూడా వాస్తవమేనా?

సి) అయితే, అందుకు బాధ్యులైన వ్యక్తులపై చర్యను ప్రారంబించడమయిందా?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి ( శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు )ః**

ఎ) అవునండి.

బి)	అవునండి.

సి)	ఇట్టి కళాశాలల్లో బాధ్యులైన వ్యక్తులపై క్రమశిక్షణా చర్యను ప్రారంభించడమయింది.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : You cannot stall the proceedings of the House like this. What is this? Government's stand is very clear. I cannot go on allowing supplementary quiestions. It is 9.40 a.m. Please sit down. No more clarifications. Janardhan Reddy Garu, please sit down. We cannot go on like this. If you are not satisfied with the Government's reply, you have other options.

SRI P. KESAV: We want specific reply from the Government.

MR.SPEAKER: I am sorry, this is not good. If you are not satisfied with the reply of the Government, you have other options open. Devender Goud Garu, I have to complete the Question Hour. Leader of Opposition has to initiate Budget discussion. Please don't waste time. I have given ample time. I have taken the question beyond its sphere. Elaborate discussion was made. If you are not satisfied with the Government's reply, other options are before you. Rajewara Rao, please advise your members to take their seats. మిగతా క్వొశ్చన్స్‌ను కంప్లీట్ చేయాలి. మీరు కొంచెం టైం మెయింటెయిన్ చెయ్యాలి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ పి. కేశవ్ : అర్హులు కాని వారికి ఇస్తారా?

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట): మాకు సరియైన జవాబు రాలేదు.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు బడ్జెట్‌పై చర్చ మొదలవుతుంది. ప్రతిపక్షపార్టీ నాయకుడు చర్చను ప్రారంభిస్తారు కాబట్టి దయచేసి కూర్చోండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : Please advise your members to take their seats.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, మీరు ఇచ్చిన సమాధానం ప్రభుత్వం తరపున వారు ఇవ్వడం లేదు.

MR. SPEAKER : Government has made its stand very clear. ముఖ్యమైనటువంటి ప్రశ్నలు వున్నాయి.

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ పి. కేశవ్ : పేదవారి కడుపు కొట్టవద్దు.

శ్రీ కె. రోశయ్య (శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి) : అధ్యక్షా, ఈ సమస్య పైన హౌసింగ్ ప్రోగ్రాంకి సంబంధించి ప్రభుత్వ వైఖరిని సుస్పష్టం చేసినప్పటికి కూడా ఇటువైపు గాని, అటువైపు గాని మిత్రుల నుండి అనేకమైనటువంటి ఆరోపణలు, పరస్పర విరుద్ధమైన మాటలు వస్తున్నవి. ఎవరికైనా సందేహం వుంటే గతంలో ఈ హౌసింగ్ ప్రోగ్రాం అమలుజరిగిన తీరు

సవ్యంగా వుందా, లేదా అని పరిశీలించాలి. మూడంతస్తులు కట్టుకున్నారు, నాలుగంతస్తులు కట్టుకున్నారు, అర్హత లేనివారు కట్టుకున్నారు, నాలుగు పేర్లతో కట్టుకున్నారనే బాధ ఒకవైపు వుంది. దేవేందర్ గౌడ్‌గారు లేచి దీనిపైన న్యాయ విచారణ జరిపించండి అంటే ప్రభుత్వం తయారుగా వుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, ఇక్కడ ఒక్క విషయం మీకు మనవి చేసేదేమిటంటే అర్హులైన వారిని, పేదవారిని సెలెక్షన్ చేసిన తరువాత వివిధ కారణాల మూలంగా కట్టుకోలేకపోయారు. దయచేసి వారిని అనుమతించండి. రెండవ విషయం ఏమిటంటే గౌరవనీయులైన రోశయ్య గారిని వెరిఫై చేయమని చెప్పండి. గ్రామాలలో ఇళ్లు కట్టుకునే కార్యక్రమం మొదలయినా పేదలైన వారిని క్యాన్సిల్ చేస్తామని అంటున్నారు. అందువలననే మాసభ్యుల యొక్క ఆందోళన. ఎవరైనా అనర్హులు వుంటే తప్పనిసరిగా క్యాన్సిల్ చేయండి, మేము వద్దనము కాని అర్హులైన పేదవారు, పనిని ప్రారంభించిన వారిని కూడా మీవాళ్లు పేమెంట్ చేయవద్దని ఆర్డర్స్ ఇచ్చారు. ఆ విధంగా ఎవ్వరూ కూడా కట్టవద్దని చెప్పినందువలననే మా ఆందోళన. విచారణ జరిపించడానికి మీరు సిద్ధమేనా అని వారన్నారు. అధ్యక్షా, హౌస్ కమిటీని తప్పనిసరిగా వేయండి. అంతవరకు ఆర్డర్స్‌ను జారీచేయడం ఆపండి. We are prepared for it. Let the House Committee be appointed. హౌస్ కమిటీలో సభ్యులు ఎవరిని పెడతారో పెట్టండి, మేము కూడా సభ్యులుగా వుంటాము. అందుకు బాధ్యులైన వారిని శిక్షించండి. Who is responsible for that, let us see. అధ్యక్షా, రోశయ్య గారికి తెలియనిది కాదు. శాసనసభ్యుడిగా ఎవరైనా ఒక లిస్ట్ తయారుచేసి ఇస్తాము. మిగిలిన పనులన్నింటినీ అధికారులే చూసుకుంటారు. Whether he is eligible or not, ఆదాయం సరిగా వుందా, లేదనేది అధికారులే చూసి అర్హులైన వారిని ఎన్నికచేస్తారు. అందులో ఏమైనా పొరపాట్లు జరిగితే బాధ్యులైన వారిని తప్పనిసరిగా శిక్షించండి. ఈ రోజు అధికారం మీచేతులలో వుంది కనుక తప్పనిసరిగా శిక్షించండి, లేనట్లయితే హౌస్ కమిటీని వేయండి. అంతవరకు దీనిని ఆపివేయండి. హౌస్ కమిటీని వేసి విచారణజరిపించవలసిందిగా మేము కోరుతున్నాము.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, శాసనసభ్యులు ఏమి చెప్పినా ఇవన్నీ చేసేది మాత్రం అధికారులేనని దేవేందర్ గౌడ్‌గారు సముచితమైన మాటన్నారు. వీటన్నింటిని కూడా మేము డైరెక్ట్‌గా రద్దు చెయ్యలేదు, అధికారులే చేశారు. ప్రభుత్వం యొక్క విధానపరమైన విధికి సంబంధించి పైనుండి ఆదేశాలు ఇచ్చినప్పుడు అధికారులే ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుంది. గతంలో అధికారులే ఇచ్చారు, ఇప్పుడు కూడా అధికారులే ఇచ్చారు కాబట్టి దానికి, దీనికి తేడా లేదని నేను పదే పదే చెబుతున్నాను. కొన్ని గైడ్‌లైన్స్ గతంలో జారీ చేయబడ్డాయి. వాటికి లోబడి నిర్మాణం చేపట్టనటువంటి వారికి గతంలో కూడా అనుమతిని రద్దు చేసిన సందర్భాలు వున్నాయి. ఇందులో మా ప్రభుత్వం, మీ ప్రభుత్వం అనే మాట లేదు. మరలా ప్రభుత్వం కొత్త వారికి ఇచ్చింది. ఎక్కడయితే నిబంధనలకు అనుగుణంగా పనులు సకాలంలో, సవ్యంగా ప్రారంభించలేదో వాటిని రద్దు చేసి అర్హులైన వారికి, పేదవారికి ఎంపిక చెయ్యమని మేము అధికారులకు స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ మాట తప్పా? మేము వేరుగా ఏమీ అనలేదు. గౌరవసభ్యులు హౌస్‌కమిటీని అడిగారు. హౌస్ కమిటీ కంటె న్యాయ విచారణకు ఆదేశించి, ఒక హైకోర్టు జడ్జితో విచారణజరిపించుదాము. అదికూడా it is only an offer from me. మీరు కూడా అంగీకరించి బాగుందంటే చేద్దాం, వద్దనుకుంటే వదిలేద్దాం.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఇ. దయాకర్ రావు ః పేదవారికి ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, రోశయ్య గారు పెద్ద మనిషి, చాలా సవివరంగా చెప్పారు. నేను చెప్పిన మాటను సోదరులందరూ పరిగణనలోకి తీసుకొనలేదు. మేమందరమూ తిరిగి ఎన్నికకాబడి వచ్చిన శాసనసభ్యులము. మేము ఇచ్చిన లిస్ట్‌లో అర్హులకి సంబంధించిన వారి పేర్లు మాత్రమే వున్నాయి. వాటిని మినహాయించమని అధికారులకు ఆదేశాలు ఇవ్వండి. రోశయ్యగారు చెప్పిన మాటను నేను ఒప్పుకుంటున్నాను, ఎందుకంటే నా నియోజకవర్గములో ముఖ్యమంత్రిగారు సందర్శించిన గ్రామంలో నాలుగు ఇళ్లు కట్టుకున్న వ్యక్తి కూడా వున్నాడు. నేను ఈ విషయం గురించి తప్పు చెప్పడం లేదు. ఎవరైనా వస్తామంటే తీసుకువెళతాను. దీనికి హౌస్ కమిటీ అవసరం లేదు. దయచేసి విచారణ కమిటీని వేయమని నేను కోరుతున్నాను.
ఉ.9.50

అధ్యక్షా, దయచేసి విచారణ కమిటీ వేయండి. విచారణ కమిటీ వేస్తే భవిష్యత్తులో ఇటువంటి తప్పులు జరగకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు వారి వారి స్థానాల్లో లేచి నిలబడ్డారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి.

(అంతరాయం)

Anything more to add to this? I am closing the subject

(అంతరాయం)

We are losing all the questions అండి.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవసభ్యులు నోముల నర్శింహయ్య గారు ఒక మాట చెప్పారు. సిట్టింగ్ ఎం.ఎల్.ఏలు గా ఉండి మేము ఇదివరకు జాబితా ఇచ్చాము, ఆ జాబితాను మళ్లీ పునరుద్దరించండని అన్నారు. సిట్టింగ్ ఎం.ఎల్.ఏస్ ఏ పార్టీ వారైనా సరే వాళ్ల జాబితా చూచి దానిలో నిబంధనలకు అనుగుణంగా స్టార్ట్ చేసినటువంటి వాళ్ల జోలికి వెళ్లే ప్రసక్తి లేదని, వెళ్లకుండా కావాలంటే, మీతో మాట్లాడి మళ్లీ కొత్త లిస్ట్ ఇచ్చే ఏర్పాటు చేస్తాం.

(అంతరాయం)

MR. SPEAKER: Please sit down

(అంతరాయం)

This is the last chance. I am closing after this.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు: అధ్యక్షా, సమస్య దురదృష్టవశాత్తు కొద్దిగా రాజకీయ రంగు పులుముకోవడం వల్ల పేద ప్రజల గృహ నిర్మాణ సమస్య అనవసరంగా చర్చకు దూరం అవుతుంది. అధికార పక్షానికి, ముఖ్యమంత్రి గారికి, మిగతా మంత్రులకు మనవి చేసేదేమిటంటే, ఈ విషయానికి నిజంగా రాజకీయ భేదాభిప్రాయం ఉంటే హౌజ్ కమిటీ వేయండి. ఎవరికీ అభ్యంతరం

లేదు. మేము కూడా అదే కోరుతున్నాము. ఇవ్వాళ సింపుల్ విషయం ప్రభుత్వం కంటిన్యుయస్ ఎఫైర్ కాబట్టి ఇదివరకు కలెక్టరేట్‌లో నిర్ణయించినటువంటి వాళ్లను పేదవారికి డిటర్మిన్ చేసినటువంటి ల్యాండ్స్ ఉన్నాయో, ఆ ల్యాండ్స్‌లో వాళ్ళు ఎలక్షన్ కోడ్ రావడం కాని, మరో కారణం చేత కాని కట్టుకోలేకపోయారు. కొన్ని లక్షలమంది ఆ విధంగా ఉన్నారు. వారిలో అర్హత గల .........

మిస్టర్ స్పీకర్: ఎలిజిబుల్ గ్రౌండ్ ...

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు: అధ్యక్షా, నా పాయింట్ వినండి. మంత్రి రోశయ్య గారు కట్టిని వాళ్లకు రద్దు చేసి అంటున్నారు. ఆ రద్దు చేసి అనేటువంటిది కాదు. కట్టని వాళ్లలో అర్హత గల వారికి ఇస్తే అనండి. రద్దు చేసి అనడంలో కథ మొత్తం అడ్డం తిరుగుతుంది. లక్షల మందికి అన్యాయం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: మీరు అనేది, గతంలో ఎలాట్ చేసిన హౌజెస్ ఎలిజిబుల్ ఉన్న వాళ్లకు కంటిన్యూ చేయమని అడుగుతున్నారు. Government is very clear. As per certain rules which were laid down, ఆ టైం ఫ్యాక్టర్ వల్ల క్యాన్సిల్ అయిపోయాయి. క్యాన్సిల్ అయిన తరువాత మళ్లీ ఎవరైతే అర్హులున్నారో వాళ్లను క న్సిడర్ చేస్తామని వాళ్ల అంటున్నారు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మా విధానంలో ఏదైనా సందిగ్ధం కాని లేదా ఎవరి మీదైనా కోపంతో, తాపంతో ఉంటే సరిదిద్దుకోవాలని ఎన్నో సార్లు జవాబు చెప్పాను. ఒకటికి నాలుగు సార్లు చెప్పాను. ఇదివరలో ...........

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయాకర్ రావు గారు ప్లీజ్ కూర్చోండి. Please control your Members. ప్లీజ్ కూర్చోండి.

(అంతరాయం)

మీరు అడగవలసింది అడిగారు, వారు చెప్పేది వారు చెప్పారు, చెప్పినతరువాత again you cannot pose that. Let them answer. గవర్నమెంట్ అభిప్రాయంతో తలపడండి. ఆ తరువాత మీ నిర్ణయం మీరు తీసుకోండి.

(అంతరాయం)

This is not the way the House is function. You have other option.

(అంతరాయం)

We have to close the issue.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు: అధ్యక్షా, సీనియర్ అయిన రోశయ్య గారు మాట్లాడుతున్నప్పుడు అరే అని ఇరే అని మర్యాద లేకుండా మాట్లాడడం మంచి పద్ధతి కాదని మీ ద్వారా వారికి తెలియజేసుకుంటున్నాను. ఆ తీరు మార్చుకోమని

వారికి చెప్పండి. ఆ విధంగా మాట్లాడాలంటే నేను వారికంటే పదిరెట్లు ఎక్కువ తిన్నాను, నేను ఆ విధంగా మాట్లాడితే వారు సభలో నుండి బయటకు పారిపోతారు. కాబట్టి ఆ భాషను మార్చుకోమనండి.

(అంతరాయం)

అధ్యక్షా, వారు చాలా ఎక్కువగా మాట్లాడుతున్నారు. అది చాలా తప్పు. క్రిందటిసారి అపోజిషన్ ఎం.ఎల్.ఏగా ఉండగా సంవత్సరానికి వెయ్యి ఇళ్లు అన్నారు కాని అయిదు సంవత్సరాలకు రెండు వేల ఇళ్లు ఇచ్చారు. అవి కూడా ఎట్లా అంటే, అయిదు వందల ఇళ్ళు రెండుసార్లు, పార్టీ ఇంఛార్జీలను బట్టి అయిదు వందలు వసూలు చేసి ....... రాజకీయ నాయకులు వెంబడి ఉండే వాళ్లు అయిదు, పది శాతం ఉంటారు. ఆ పార్టీ అందరికీ ........

(అంతరాయం)

దయచేసి ఎంక్వయిరీ వేస్తే నేను రుజువు చేస్తాను. పార్టీ రంగులు పులిమి శాంక్షన్ చేశారు. పార్టీ ఇన్‌ఛార్జ్‌లను ప్రభుత్వ ఇన్‌ఛార్జ్‌లుగా మెయిన్‌టెయిన్ చేసారు. అందుకే ప్రజలు వాళ్లను అక్కడ కూర్చోబెట్టారు. దయచేసి అన్ని పరిశీలన చేయమని కోరుతున్నాను. అదే విధంగా వారిని భాష కూడా మార్చుకోమని చెప్పండి.

(అంతరాయం)

MR. SPEAKER: Enquiry is the question here. Government has said what they have to say. గవర్నమెంటు వారు చెప్పేది చెప్పారు. ఆ తరువాత the options are before you. Please sit down. I cannot go beyond this. వారు చెప్పవలసింది చెప్పారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు వారి వారి స్థానాలలో లేచి నిలబడ్డారు)

Please take your seats. What is that you want?

(అంతరాయం)

Please take your seats.

శ్రీ పి. కేశవ్: మీరు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

మీరు అడగవలసింది అడిగారు. వారు చెప్పవలసింది చెప్పారు. ఆ తరువాత you have the other option. You please exercise the options you have.I am giving you the opportunity. ఆ తరువాత మీరు చెప్పండి.

(అంతరాయం)

ప్లీజ్ కూర్చోండి. మీరు అడగవలసింది అడిగారు. వారు చెప్పవలసింది చెప్పారు. వాళ్ల పాలసీ ఏమిటో చెప్పారు కదా. If you are not satisfied, the options are infront of you. You cannot hold the House like this. I have to run. I have to complete.

(అంతరాయం)

సెకెండ్ క్వశ్చన్‌లో ఉన్నారు.

(అంతరాయం)

Please take your seats.

(అంతరాయం)

I am sorry, మీరు అడగవలసింది అడిగారు. ప్రభుత్వం తరపున వాళ్లు చెప్పేది చెప్పారు. I request the senior Members to kindly advise them.

( అంతరాయం )

జనార్ధన్ రెడ్డి గారు ప్లీజ్ ........

( అంతరాయం )

If you want to protest, I am giving you an opportunity only to protest. Janardhan Reddy garu you are getting an opportunity only to protest. మళ్లీ సబ్జెక్ట్‌లోకి వెళ్లకండి. మీ నరసన తెలియజేయండి. సబ్జెక్ట్ పైన వారు ఎంత చెప్పాలో అంత చెప్పారు. ప్లీజ్ కూర్చోండి.

( అంతరాయం )

బలరాం గారు, ప్లీజ్ ......

(అంతరాయం)

అక్కడ నిలబడకండి. You can only protest. జనార్ధన రెడ్డి గారు ప్రొటెస్ట్ చేయండి. ప్రొటెస్ట్ ఏ విధంగా చేయాలో నేను మీకు చెప్పే పని లేదు.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హౌజెస్ అమ్ముకున్నారని అలిగేషన్ చేయడం కరెక్ట్ కాదు. అందుకోసం మేము హౌజ్ కమిటీ వేయమని కోరుతున్నాము. అంతవరకు జి.ఒ ఆపమని చెప్పండి. హౌజ్ కమిటీ వేయండి.

ఉ.10.00

మిస్టర్ స్పీకర్: క్లియర్‌గా చెప్పారు.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఒక్క నిమిషం అధ్యక్షా, మేము శాంక్షన్ చేసిన వాటిలో అర్హులైన వారు ఏ కారణంతో అయినా స్టార్ట్ చెయ్యకపోయినా, స్టార్ట్ అయిన వాటికి కూడా సిమెంటు ఇవ్వకుండా ఆపుతున్నారు. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రి రోశయ్య గారి జిల్లాలో కూడా ఆపుతున్నారు. అర్హులైన వారందరికీ ఇళ్లు శాంక్షన్ చేశాము. వాటిని కొనసాగించాలి. ఈ విషయంలో క్లియర్‌గా క్లారిటీ ఇవ్వడం లేదు. అంతే కాక వారు ఎలిగేషన్స్ పదింతలు చేస్తున్నారు. ''అంత కంటే ఎక్కువ భాష మాకూ వస్తుంది'' అని అంటున్నారు. అర్హులైన వారందరికీ కొనసాగించవలసిందే. ఎట్టి పరిస్థితిలోను కంటిన్యూ చెయ్యవలసిందే.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ః నేను తరువాతి ప్రశ్నకు వెడుతున్నా. ప్లీజ్. మీరు చెప్పవలసింది చెప్పారు. గవర్నమెంట్ స్టాండ్ వారు క్లియర్‌గా చెప్పారు. మీరు చెప్పారు. ఇష్యూ క్లోజ్ అయింది. నెక్స్ట్ క్వశ్చన్ మినిస్టర్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్. అ సబ్జెక్ట్ క్లోజ్ అయింది. ప్లీజ్.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

వారు మాట్లాడారు. మీరు నిర్ణయం తీసుకోండి. ప్రొటెస్ట్ చేస్తారా, ఏమిటి ? You can not stall the House like this. This is not the way. The matter is closed. ఈ ప్రశ్న క్లోజ్ అయింది. మీరు అడిగారు. దానికి గవర్నమెంట్ చెప్పేది చెప్పింది. నో మోర్. ఐ యాం సారీ. I have to run the House. This is question hour.ఒక నియోజక వర్గానికి సంబంధించిన క్వశ్చన్. లిబరల్‌గా అడిగారు. గవర్నమెంట్‌తో జవాబు ఇప్పించాము. మీరు శాటిస్‌ఫై కాకపోవచ్చు. Other options are there. This is not the way. రూల్స్, రెగ్యులేషన్స్ ఉంటాయి. మీకు మార్గాలున్నాయి. I cannot force the Government. రిప్లయ్ ఈ రకంగా చెప్పాలని చెప్పలేను. వారి పాలసీ ప్రకారం వారు చెప్పారు. If you have not satisfied, you have other options.You cannot go on insist. ఇదే జవాబు కావాలని అనడం ఎట్లా? దయచేసి కూర్చోండి.

శ్రీ ఇ. దయాకర రావుః కాదండీ.

మిస్టర్ స్పీకర్ః నిన్నటి వరకూ మీకూ తెలుసు. You know the limitations. దానికి మించి పోవాలంటే ఎట్లా? I am sorry. ఇంతకంటే చెప్పలేను. చూడండి. ఇంకా చాలా ముఖ్యమైన సబ్జెక్స్ ఉన్నాయి. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ బడ్జెట్ స్పీచ్ ఉంది.

( హౌసింగ్ పాలసీని కొనసాగించాలి అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యులు వారి స్థానాల నుండి ముందుకు వచ్చి నినాదాలు What is that you want? గవర్నమెంట్ మీరు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పింది. తృప్తి పొందితే కూర్చోండి. లేదా మీకు వేరే ఆప్షన్స్ ఉన్నాయి. నిరసన తెలుపుతామన్నారు. నిరసన తెలిపారు.

డా. ఎన్. జనార్ధన రెడ్డి(నాగర్ కర్నూలు)ః నిరసన తెలుపలేదు.

మిస్టర్ స్పీకర్ః తెలుపకపోతే, are you satisfied? మీరు అడిగేది అడిగారు. వారి పాలసీ చెప్పారు. మీరు శాటిస్‌ఫై కాకపోతే, ఐ యాం సారీ. ఎంత సమయం కావాలన్నా ఇచ్చాను. మాట్లాడాలనుకున్న వారందరికీ ఇచ్చాను. ప్రశ్నకు సంబంధం

లేకపోయినా ఇచ్చాము. మీరు అవకాశం వాడుకున్నారు. మీరు అడగవలసిన ప్రశ్నలు అడిగారు. గవర్నమెంట్ ఎంత చెప్పాలో చెప్పింది. మిగతా ప్రశ్నలు పోతున్నాయి. ప్లీజ్. మిగతా వారి ప్రశ్నలు ఉన్నాయి. వారు కూడా ఆందోళన చెందుతున్నారు. వారి ప్రశ్నలు రావాలంటున్నారు. దయచేసి మీరంతా కూర్చోండి. దయాకర రావు గారూ కూర్చోండి. I have something to say. ప్లీజ్ కూర్చోండి.

( తెలుగు దేశం పార్టీ సభ్యులు వారి స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

ఉదయం గం. 8.30 నుండి 9.30 వరకూ క్వశ్చన్ అవర్ ఉంటుంది. తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ ఉంటాయి. 10 గంటలకు క్లోజ్ చెయ్యాలి. ఇంకా రెండవ ప్రశ్నలోనే ఉన్నాము. ఈ ప్రశ్న ప్రత్యేకించి ఒక నియోజక వర్గానికి సంబంధించినది. దానికి అనుబంధ ప్రశ్నలు అడిగారు. కొన్ని స్పెసిఫిక్‌గా అడిగారు. ప్రస్తుత పాలసీ ఏమిటి, ఏ విధంగా ట్యాకిల్ చెయ్యాలి, ఎట్లా చేస్తాము అనే వివరణ గవర్నమెంట్ నుంచి వచ్చింది. దాంతో సంతృప్తి పొందకపోతే వేరే అవకాశాలున్నాయి. మీరు నిరసన తెలుపడానికి ఉన్నాయి. కానీ ఇదే సమాధానం కావాలని, గవర్నమెంట్‌ను మీరు ఒప్పిస్తే నాకు అభ్యంతరం లేదు. గవర్నమెంట్ స్టాండ్ క్లియర్‌గా చెప్పింది. పట్టుబడితే సమయం వృధా అవుతుంది. ఇష్యూ క్లోజ్ అయింది. Only option is, if you want to protest, you can do so.

SRI P. KESAV: We want the Government to answer.

MR. SPEAKER: Government has answered. If you are not satisfied, you have other options. You cant insist.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఒక స్పెసిఫిక్ సజెషన్ ఇస్తున్నాను.

( టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

గౌరవ లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగారు మాట్లాడుతూ చాలా విషయాలు తెచ్చారు. సింపుల్‌గా ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. మీరు కూడా వెరిఫై చెయ్యండి. గ్రామాలలో పేద వారందరికీ సహాయం చేస్తారా?

మిస్టర్ స్పీకర్ః మీరు చెప్పేది చెప్పారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః కొన్ని లక్షల మంది పేదలకు సంబంధించిన సమస్య. టోటల్‌గా పొలిటికల్‌గా వచ్చి, చాలా ఇబ్బంది పెడుతున్నారు. నా సజెషన్ ఏమంటే, సెలెక్షన్ జరిగింది. ఎలిజిబుల్ విషయంలో కాంట్రవర్సీ లేదు. ఎలిజిబుల్ లేదు అంటున్నారు. ఇన్‌ఎలిజిబుల్ వారుంటే క్యాన్సిల్ చెయ్యండి. అర్హులైన వారికి, గుడిసెలు తీసేసి, ఇళ్లు కట్టుకోడానికి బజాయలో ఉన్నారు. కొందరు ప్రారంభించారు. అటువంటివి క్యాన్సిల్ చేస్తామనడం అన్యాయం. ఎలిజిబుల్ పీపుల్ స్టార్ట్ చేసుకున్న తరువాత కూడా నాట్ స్టార్టెడ్ అని చెబుతున్నారు. మా జిల్లాలో నా వద్దకు వచ్చి చెప్పారు. Sir, we are only trying to help you.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఒక మేజర్ అపోజిషన్ పార్టీ స్పెసిఫిక్‌గా ఒక ఇష్యూ మీద పట్టుబడుతుంటే, అర్థం చేసుకోవాలి. లక్షలాది మంది పేదలకు సంబంధించినది. ఇన్ ఎలిజిబుల్ పీపుల్‌కి కాదు. ఆల్‌రెడీ స్టార్ట్ అయినా కాలేదు అని చెబుతున్నారు. వెరిఫై చేసి ఎలిజిబుల్ పీపుల్‌కి ఇస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వాలని మా కోరిక. మా కోరికను అంగీకరించాలి.

మిస్టర్ స్పీకర్ః పురుషోత్తమ రెడ్డి గారు మాట్లాడండి.

ఉ. 10.10

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి(రామన్నపేట్)ః వారు మట్లాడుతుంటే మేము అడ్డు చెప్పలేదు. మాట్లాడనివ్వండి. వారికి గల ధైర్యం మాకు లేకపోవచ్చు. అసలు హౌసింగ్ విషయంలో వారు నిర్ణయం చేసినది న్యాయంగా చేశారా, లేదా అనేది ఒకసారి చూడాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇ. దయాకర రావుః మేము అడిగిన దానికి గవర్నమెంట్ నుంచి రిప్లయ్ రావాలి.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డిః కొన్ని ఇళ్లకు ఎలక్షన్స్ _నామినేషన్స్ పెట్టిన తరువాత కూడా ముగ్గు పోశారు. వారికి ఇచ్చిన ఇళ్లు వారికి ఎప్పుడు ఇచ్చారు? డి.డి.ఆర్.సి అంటే అక్కడి ఇన్‌ఛార్జ్ మినిస్టర్, ఎం.ఎల్.ఎ, ఎం.పి కలిసి ఉంటుంది.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఆగండి. ఏమిటిది?

( టి.ఆర్.ఎస్ సభ్యులు తమకు అవకాశం ఇవ్వాలని కోరసాగారు.)

MR. SPEAKER; I called Purushotham Reddy. శశిధర రెడ్డిగారూ కూర్చోండి. వారి తరువాత మీకు ఇస్తాను.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి ః డి.డి.ఆర్.సిలో ఉన్న సభ్యులను వదిలిపెట్టి, ఓడిపోయిన ఎం.ఎల్.ఎకు సంబంధించిన వారికి ఇచ్చారు. రికార్డ్ తెచ్చి ఇచ్చాము. నా మీద ఓడిపోయిన వారు డి.ఎం గా ఉన్న వారికిచ్చిన లెటర్స్, అమలు చేసిన విషయాలు అన్నీ నేను చెబుతాను. ధైర్యంగా వాటిపై చర్య తీసుకోవాలి. తప్పుడు విధానాల ద్వారా శాంక్షన్స్ ఇచ్చి, ఇప్పుడు అమలు చెయ్యాలని అంటున్నారు. రోశయ్య గారికి ధైర్యం ఉంటే, ఎంక్వయిరీ చెయ్యాలి. అన్నీ దొంగవే. పార్టీపరంగా అడిగారు, న్యాయంగా కాదు. న్యాయంగా అర్హత గల వారికి కాకుండా ఇచ్చారు. రికార్డెడ్ ఎవిడెన్స్, లెటర్స్ ఇస్తాను. వాటిలో ఒక్కటి కూడా వారు ఇచ్చిన వాటిలో చెల్లవు. తప్పుడు ఆర్డర్స్. ధైర్యంగా ప్రభుత్వం చెప్పాలి. వారు చేసిన వాటి మీద ఎంక్వయిరీ చెయ్యాలి. రికార్డ్ తెప్పించండి. అన్నీ బయట పడతాయి.

మిస్టర్ స్పీకర్ః ఎస్. రామలింగా రెడ్డి గారు.

శ్రీ జి. దేముడు(చింతపల్లి)ః ఇంకా ఎంత సేపండీ?

MR. SPEAKER: What can I do? I am helpless. After some time, all questions will be announced as deemed to be answered.

శ్రీ ఎస్. రామలింగా రెడ్డిః గృహాల మంజూరు విషయంలో తప్పులు చేసిన వారు, ఇళ్లను భోంచేసిన వారు టి.డి.పి నాయకులు.

శ్రీ పి. కేశవ్ః సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ స్పీకర్ః సమస్య పరిష్కారానికి సలహా ఇవ్వండి.

శ్రీ ఎస్. రామలింగా రెడ్డిః ఇళ్లు భోజనం చేసిన వారి సలహాలు మంచివి కాదు. సీనియర్ సభ్యుల సలహాలు తీసుకోండి. దొమ్మాటలో గత ప్రభుత్వం 3600 ఇళ్లను మంజూరు చేసింది. నా వద్ద ఫొటోగ్రాఫ్స్ ఉన్నాయి. 500 మంది 15 సంవత్సరాల నుంచీ గుడిసెలలో దయనీయంగా పాము కాట్లకు, తేలు కాట్లకు అన్ని రకాలుగా బాధలకు గురి అవుతున్నారు. ముత్యం రెడ్డిగారి టైములో ఎన్నో సార్లు అడిగారు. మంత్రిగారు చెప్పిన దానిలో శ్యాటిస్‌ఫ్యాక్షన్ లేదు. ఇళ్లను మింగేసిన టి.డి.పి నాయకుల సలహాలు కాకుండా నోముల నర్సింహయ్య గారి వంటి వారి సలహాలు తీసుకుని, ఈ అక్రమాల మీద విచారణ చేయ్యాలి. నేరం చేసిన టి.డి.పి ఎం.ఎల్.ఎ ల మీద సరైన విచారణ చెయ్యాలని కోరుతున్నాను. దొమ్మాటలో ఇప్పటికీ పూరి గుడిసెలలో బ్రతుకుతున్నారు. 6 లక్షల ఇళ్లు కాకుండా, వారికి ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అదనంగా కొన్ని ఇళ్లు మంజూరు చెయ్యాలి. ఇళ్ల విషయంలో జరిగిన కుంభకోణాల మీద సభా సంఘం వెయ్యాలి. ఇళ్లు భోంచేసిన టి.డి.పి ఎం.ఎల్.ఎ ల మీద న్యాయ విచారణ చెయ్యాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ..

శ్రీ పి. కేశవ్ః పాయింట్ ఆఫ్ ఆర్డర్...

మిస్టర్ స్పీకర్ః కిషన్ రెడ్డిగారి తరువాత...

శ్రీ జి. కిషన్ రెడ్డిః మా పార్టీ పరంగా రెండు విషయాలున్నాయి. ఒకటి గతంలో నిర్ణయం చేసినవి ఏవయితే ఉన్నాయో....

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

నన్ను చెప్పనివ్వండి. వాటిలో అర్హులైన వారికి ఇవ్వడానికి ఏ విధంగానూ అభ్యంతరం ఉండరాదు. గతంలో జరిగిన వాటిలో ఆరోపణల విషయంలోప్రతిపక్ష సభ్యులు చెప్పిన వాటికి సంబంధించి హౌస్ కమిటీ వెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్ః స్పెసిఫిక్‌గా టి.డి.పి అని పేరు పెట్టి ఎలిగేషన్స్ చేస్తున్నారు. ఆ విషయం మీ దృష్టికి తెచ్చాము. సంబంధిత రూల్‌ను కూడా కోట్ చేసి చెబుతాను.

మిస్టర్ స్పీకర్ః రూలింగ్ ఇచ్చాను.

శ్రీ పి. కేశవ్ః రికార్డ్ వెరిఫై చేసి, ఎక్స్‌పంజ్ చేస్తామన్నారు. హౌస్‌కి సంబంధించి, మీరు మమ్మల్ని ప్రొటెక్ట్ చెయ్యాలి. మీరు ఇచ్చే ఆదేశం ప్రభుత్వమయినా, మేమయినా అమలు చెయ్యవలసిన అవసరం ఉంది. దానిలో మేము స్పష్టంగా ఉన్నాము. ఈ రోజు

పదే పదే రెచ్చగొట్టే విధంగా సభ్యులు మాట్లాడుతున్నారు. I would like to quote from page 414 of Kaul and Shakdhar. " Where the allegations are made in the House against a particular political party, the leader or in his absence whip or group in the House is permitted to make a statement in this regard. "

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER; I called Kesav.

శ్రీ పి. కేశవ్: ప్రభుత్వం మీద ప్రేమ ఉండవచ్చు. కానీ సభా సాంప్రదాయాల మీద గౌరవం ఉండాలని చెబుతున్నాను. ఇక్కడ పరిస్థితి ఏమంటే, పార్టీని, వ్యక్తులను పేరు పెట్టే విధంగా మాట్లాడడం మంచిది కాదు. పార్లమెంటరీ ప్రాక్టీస్‌లో ......

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్: ఎలిగేషన్స్, కౌంటర్ ఎలిగేషన్స్ ఉన్నప్పుడు స్పెసిఫిక్‌గా చెప్పాను. If they come in the right form, they will be admitted and if there is any thing unparliamentary during the course of a speech of a person, who is speaking, they will all be expunged. It is very clear. All the Members are requested to maintain restraint.

శ్రీ పి. కేశవ్: మీ దృష్టికి తేదలుచుకున్నాను. ఎవరయినా ఎలిగేషన్ చెయ్యాలని అనుకుంటే, మీ దృష్టికి తేవలసిన అవసరం ఉంది. కానీ నోటీస్ ఇవ్వకుండానే చేస్తున్నారు. తమరు ఎక్స్‌పంజ్ చేస్తారు. రికార్డ్‌కి పోదు. కానీ లైవ్ టెలికాస్ట్ ఉంది. ఎట్లా పరిష్కారం అవుతుంది? ఎక్స్‌పంజ్ చేశామనే దానికంటే, ఎప్పటి కప్పుడు అటువంటివి రాకుండా కండెమ్ చెయ్యాలి. This is not right. This is not in the interest of the parliamentary practices.

MR. SPEAKER: I am sure that they will not recur in future. I am going to hold a reorientation programme very shortly, where all the Members will be briefed on all these issues.

(INTERRUPTIONS)

Unparliamentary words will be expunged from the records.

(INTERRUPTIONS FROM SRI P. KESAV)

That is your interpretation. Kesav garu, your point is well taken. You have made your stand very clear. I have said that Members have to maintain restraint while making allegations. If there is any specific allegation then they have to give a notice. Once notice is given, I will allow them to make the allegations.
ఉ. 10.20

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:- అధ్యక్షా, ఇక్కడ సమస్య చాలా స్పష్టంగా ఉంది. గవర్నమెంట్ ఒక వైఖరి తీసుకుంది. తెలుగు దేశం పార్టీ వారికి నా మనవి ఏమంటే --

మిస్టర్ స్పీకర్:- హౌసింగ్ పై నుంచి రూల్స్‌లోకి వచ్చాము.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:- గత ప్రభుత్వ హయాములో ఇళ్లు శాంక్షన్ చేశారు. అప్పుడు శాంక్షన్ చేసిన ఇళ్లల్లో అర్హులైన వారు ఉంటే వారిని ఈ సంవత్సరం కూడా పరిశీలిస్తాము అని గవర్నమెంట్ చెప్పింది.

(అంతరాయం)

అర్హులైన వారందరికీ అని చెప్పారు. గత ప్రభుత్వ హయాములో పోయిన సంవత్సరం ఎమ్.ఎల్.ఏల ద్వారా ఇవ్వబడిన గృహాలు ఉంటే ఎక్స్‌ట్రార్డినరీ వారు ఎక్కడ నుంచి వచ్చారో కాని కొంతమంది వ్యక్తులు స్పెషల్ కోటా అన్న పేరుతో ముఖ్యమంత్రి గారి దగ్గర నుంచి పుంఖాను పుంఖాలుగా ఇళ్లు తీసుకువచ్చి అనర్హులైన వారికి వారి పార్టీ వారికి గృహాలు ఇచ్చిన మాట వాస్తవం. ఈ వాస్తవాన్ని ఇంత గట్టిగా అడుగుతున్నారు అంటే ఇర్రెగ్యులారిటీస్‌ను రెగ్యులర్ చేయించమనా వీరి ఉద్దేశ్యం నాకు అర్థం కావడం లేదు. అర్హులైన వారు ఉంటే గవర్నమెంట్‌కు అపీల్ చేసుకోమనండి. ఎందుకు సర్ హౌస్‌ని ఈ రకంగా టైమ్ వేస్ట్ చేస్తున్నారు? ఇది మొదలయ్యి గంటసేపు అయింది. ఏమి న్యాయం సార్?

శ్రీ జె. రత్నాకర రావు(బుగ్గారం):-అధ్యక్షా, వారందరూ గౌరవ సభ్యులే. ఇక్కడ అందరమూ శాసన సభ్యులమే. గత ప్రభుత్వంలో వారు ఉన్నారు. అంతకు ముందు ఇప్పుడున్న ప్రభుత్వంలో మేము ఉన్నాము. 1994 లో బేస్‌మెంట్ కూడా కట్టని ఇళ్లు కూడా ఉన్నాయి. వారు ఏమి చేశారో వారికి తెలుసు. గౌరవనీయులు మాజీ హోమ్‌శాఖా మంత్రి గారు మాట్లాడుతూ బీదవారికి ఇచ్చిన ఇళ్లు అన్నారు. న్యాయం జరగాలని కిషన్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు. వారు హోమ్ శాఖా మంత్రిగా ఉన్నప్పుడు నా కాన్‌స్టిట్యుయన్సీలో ఏమి చేశారో రండి చూపిస్తాను. నేను ఓడిపోయిన ఎమ్.ఎల్.ఏను. 1300 ఇళ్లు నా కాన్‌స్టిట్యుయన్సీలో వెయ్యి, వెయ్యి రూపాయలు తీసుకుని పంచారు. నేను ఒక పేరు చెబుతాను. ఒక ఊరిలో ఒక భూస్వామికి భార్య పేరు మీద, తన పేరు మీద రెండు ఇళ్లు ఇస్తే కొట్టం కట్టుకున్నారు. నేను ఈ రోజు కూడా చెబుతున్నాను. ఆ పేరు దొరకడం లేదు. కార్యకర్త పేరు మీద ఉంటే కట్టని పరిస్థితి ఉంది. (దయాకర రావు గారిని ఉద్దేశించి) దయాకర రావు ప్రతి సారి మా వైపు చూస్తున్నారు. అది మంచిది కాదు. భయపెట్టించడం సంప్రదాయం కాదు. కూర్చోండి. ఇదేమి పద్ధతి? ప్రతి సారి అడ్డం తగులుతున్నాడు. ఆనాడు చంద్రబాబు వెనక ఉండి అట్లానే చేసేవాడు. ఈనాడు కూడా అలాగే చేస్తున్నాడు. దయచేసి ఆ పరిస్థితి మానుకోండి. అందరినీ భయపెట్టే పద్ధతి మంచిది కాదు.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి(పీలేర్):- అధ్యక్షా, 1993-94 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు శాంక్షన్ చేసిన ఇళ్లు అన్నీ కూడా మొండిగోడలే ఉన్నాయి. ఇంకా కూడా పల్లెల్లో అలాగే నిలిచిపోయి ఉన్నాయి. ఇవన్నీ కూడా మీరు ఏదైనా కమిటీ పంపిస్తే కూడా మేము చూపిస్తాము. ఇవన్ని శాంక్షన్ చేసినప్పుడు తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉంది. ఆ తరువాత 1994-99 వరకు వారు ఇచ్చిన ఇళ్లు కూడా లోపభూయిష్టంగా ఇన్‌ఎలిజిబుల్ వారికి ఇచ్చారు. మా జిల్లాలో మేము అంతా ఎంక్వయిరీ చేయమని చెప్పాము. ఎంక్వయిరీ చేస్తే పీలేరు నియోజకవర్గంలో 3420 ఇళ్లు ఇన్‌ఎలిజిబుల్ క్రింద ఉన్నాయని ఎవరైతే శాంక్షన్ చేశారో ఆ అధికారులే తేల్చి చెప్పారు. పోరుమామిళ్ల పల్లి విలేజ్ ఉంది. మొత్తం అంతా మోతుబరి రెడ్లు ఉన్నారు. వారికి ట్రాక్టర్స్ ఉన్నాయి. అప్‌స్టెయిర్ బిల్డింగ్స్ ఉన్నాయి. వారందరకీ కూడా హౌసింగ్ కాలనీలో ఇళ్లు ఇచ్చారు. తవ్వవాండ్లపల్లె అన్న విలేజ్ ఉంది. అక్కడ మోతుబరి చౌదరీస్, నాయుళ్లు ఉన్నారు. వారందరికీ అప్‌స్టెయిర్ బిల్డింగ్స్ ఉన్నాయి. ఒక్క గుడిసె కూడా అక్కడ లేదు. అక్కడ కూడా 25 ఇళ్లు ఇచ్చారు. ఇవన్ని కాకుండా 1994 నుంచి 99 వరకు ఎంక్వయిరీ చేసిన వాటిని మేము గవర్నమెంటుకు కూడా ఇచ్చాము. డిడిఆర్‌సిలో చెప్పాము. జడ్.పి మీటింగ్‌లో చెప్పాము. దాదాపు 50 శాతం ఇళ్లు కట్టకుండానే బిల్లులు చేసుకోవడం జరిగింది. ఆ తువాత 2004 లో ఎన్నికల ముందు 1999 నుంచి 2004 వరకు కూడా ప్రతిపక్ష శాసన సభ్యులకు ఐఏవై క్రింద ఇళ్లు ఇవ్వడం జరిగింది. 500 లు ఒకసారి, 500 లు ఒకసారి ఇచ్చారు. అదే స్వపక్షంలో వారికి ఓడిపోయిన తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులకు డిడి ఆర్‌సి లో ఇచ్చారు. ఆ కోటా ఈక్వల్ అయింది. ఐఏవై క్రింద బీడి వర్కర్స్‌కు, వీవర్స్‌కు

వారికే ఇవ్వడం జరిగింది. ఇది కాకుండా స్టేట్ రిజర్వేషన్ కోటాలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఎలక్షన్ కోడ్ వచ్చిన తరువాత వేలాది ఇళ్లు ఇవ్వడం జరిగింది. ఈ రోజు వారు అడుగుతున్నారు. అవన్నీ ఎలిజిబుల్ వారికి ఇచ్చాము,అవన్ని నిలిపివేశారు, వారికి ఇవ్వాలి అని పదేపదే పట్టుబడుతున్నారు. అదే విధంగా మేము గత శాసన సభలో మొర పెడితే ఎవరూ ఆలకించలేదు. ఇప్పుడు మా నియోజక వర్గంలో 1000 చిల్లర ఇళ్లు ఇన్ఎలిజిబుల్ పీపుల్కి ఇచ్చి పాస్ చేయకుండా నిలిచిపోతే ఎలక్షన్ కోడ్ వచ్చిన తరువాత యాంటీడేట్ వేసి ఇస్తే మేము ఎమ్.డి గారిని అడిగాము. ఇళ్లు ఇచ్చారు, అవి ఆల్టర్నేట్ శాంక్షన్ ఇస్తారా అంటే లాభం లేదు గవర్నమెంట్ ఒక డెసిషన్ తీసుకుంది దాని మీద ఈ సంవత్సరానికి ఇన్ని ఇళ్లు ఇవ్వాలని చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ పూర్తి చేయండి.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి:- ఇప్పుడు ఇంత రాద్ధాంతం చేస్తున్నారు. 1994 లో ఉండే ఇళ్లు మొండిగోడలు ఉన్నాయి. అవి పేదలకు ఇచ్చారు. 1999 నుంచి 2004 వరకు ఇచ్చిన ఇళ్లు మావి ఇంకా కూడా కంప్లీట్ కాలేదు. స్టీలు ఉంటే సిమెంట్ లేదు. సిమెంటు ఉంటే స్టీలు లేదు. ఎక్జిక్యూషన్లో కూడా వివక్ష చూపించి ఇవ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- సమస్య పరిష్కారం కోసం చెప్పండి.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి:- వీటి మీద సమగ్రమైన విచారణ జరిపించి వెంటనే యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి:-అధ్యక్షా, సభా సమయం అంతా వృధా అవుతోంది. చాలా ముఖ్యమైన విషయాలు చర్చించకుండా పోతున్నాయి. ఇది చాలా బాధాకరం. తమకు ఒక విన్నపం. ఇక్కడ ఇళ్ల పథకం అన్నది నిజంగా పేదవారికి అందడం లేదు. చెందడం లేదు. అనేక అవకతవకలకు గురవుతూ వచ్చింది. 1990 లో చెన్నారెడ్డి గారు 50 శాతం ఎమ్ఎల్ఏలకు, మిగతా ప్రభుత్వం ద్వారా అమలు చేయడానికి పూనుకొంది. 1994 లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్.ఎల్.ఏల కోటా అని మంత్రుల కోటా అని ముఖ్యమంత్రి గారి కోటా అని చెప్పి పూర్తిగా రాజకీయ నీలి నీడలలో కొనసాగించడం వల్ల ఈ రోజు హౌసింగ్లో ఇంత గందరగోళం, ఇన్ని సమస్యలలో చిక్కుకుంది. నిజంగా వారి గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. ముఖ్యమంత్రి గారు అమ్ముకున్నారు, మంత్రులు అమ్ముకున్నారు ఎమ్ఎల్.ఏలు అమ్ముకున్నారు అని చెప్పను కాని క్రింది స్థాయిలో రు.1000 లకు ఇళ్లు అమ్ముకున్న మాట వాస్తవం. ఒక్కొక్కరి పేరు మీద 3, 4 ఇళ్లు ఉన్నమాట కూడా వాస్తవం. దీని పైన న్యాయ విచారణ జరిపిస్తే వాస్తవాలు బయటకు వస్తాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు:-అధ్యక్షా, విచారణ చేయమని మేము కూడా కోరుతున్నాము. ఇప్పుడు మేము ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేసేది ఒక్కటే. దీనిలో అర్హత ఉన్న పేద వారు ఉన్నారు. వారు డబ్బు కట్టుకుని ఉన్నారు. వారికి ఉన్న ఇళ్లు తీసి వేసుకున్నారు. అవన్నీ విచారణ చేసి ఆ ఇళ్లు వారికి ఉండే ఏర్పాటు చేయమని కోరుతున్నాను. అవకతవకలు ఉంటే మూడు, నాలుగు ఇళ్లు కడితే, పైసలు తీసుకుంటే ఎంక్వయిరీ చేయించండి. హౌస్ కమిటీ వేయండి. వారి మీద యాక్షన్ తీసుకోండి. రికవరీకి పెట్టండి. దానిలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. లక్షల ఇళ్లు కట్టిన దగ్గర, కొన్ని వేల ఇళ్లు కట్టిన దగ్గర వందల ఇళ్లు అవకతవకలు జరగవచ్చు.

మిస్టర్ స్పీకర్:- ఇది డిమాండ్ పైన చర్చ కాదు. ఇంకా మాట్లాడే మెంబర్స్ ఉన్నారు.

శ్రీ ఇ. దయాకర రావు:– విచారణ చేసి సరైన యాక్షన్ తీసుకోండి. ఏమీ అభ్యంతరం లేదు. పెద్దలు రత్నాకర రావు గారికి ఒక విషయం. వారి సర్వీస్ అంత వయసు నాకు లేదు. దయచేసి మమ్ములను ప్రోత్సహించాలి కాని మా నడత గురించి, ప్రవర్తన గురించి విమర్శించడం చాలా బాధాకరమైన విషయం. రత్నాకర రావు గారు అన్న మాటలు వాపసు తీసుకోవాలని కోరుతున్నాను.
ఉ.10.30

మిస్టర్ స్పీకర్ : ఈ ప్రశ్నను నేను మళ్లీ రీఇటరేట్ చేస్తున్నాను. ఈ ప్రశ్న దొమ్మాట నియోజకవర్గానికి సంబంధం ఉన్నది.... .....

(డా.ఎన్. జనార్ధనరెడ్డి లేచి, అంతరాయం కల్గిస్తూ ఉండగా )

Please sit down. When I am talking you cannot interrupt me. You must have patience. Let me complete.

The question relates to Dommata constituency. And the mood of the House on this issue is elaborated. మీరు స్పెసిఫిక్‌గా ఒక డిమాండ్ చేశారు. ఆ డిమాండ్ పైన Government has answered. ఎంక్వయిరీపైన ప్రభుత్వ స్టాండ్ ఏమిటో మీరు మళ్లీ ఒకసారి రీఇటరేట్ చేస్తే, I can close the issue.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, మళ్లా మొదటికి రావలసిన అవసరం లేదు. సభకు నేను ఒకటే మనవి చేస్తున్నాను. గతంలో ప్రభుత్వం ఏ తీరుగా అంటే స్టార్ట్ కానటువంటి ఇండ్లను నిర్ణీత సమయం దాటిన తరువాత, రద్దు చేసి, మరల పున:విచారణ చేసి అర్హులైన అందరికి ఎలాయితే ఇచ్చిందో, అదే ఉద్దేశ్యంతో పోవాలని ఉంది. కనుక విరుద్ధమైన ఆలోచన లేదు. మేము గత ప్రభుత్వం ....గత ప్రభుత్వం అని నేను అనను.....ప్రభుత్వం గతంలో చేసినటువంటి నిర్ణయాలను మేము వాటిని లక్ష్య పెట్టకుండా మేము ఏదో స్వంత నిర్ణయాలు చేసి, స్వంత పద్ధతిలో పోవాలని ఆత్రుతగా లేము అధ్యక్షా. ఇదివరలో ఎన్నో సందర్భాల్లో స్టార్ట్ కాని ఇండ్లను ఇన్ టైమ్‌లో స్టార్ట్ కాలేదనే కారణంతో తీసేశారు. ఇప్పుడు కూడా మేము ఏమి చేస్తున్నామంటే స్టార్ట్ కానటువంటి ఇళ్లను....ఇందాక దేవేందర్ గౌడ్‌గారు ఒక మాట అన్నారు––స్టార్ట్ అయిన వాటిని కూడా స్టార్ట్ కాలేదని రద్దు చేస్తున్నారని.....దయచేసి అటువంటి వివరణ ఇవ్వండి, తప్పనిసరిగా వాటిని పున:పరిశీలన చేసి, స్టార్ట్ కానటువంటి ఇండ్లను స్టార్ట్ కాలేదని ఏ అధికారి అయినా పొరపాటున నివేదికలు పంపించి రద్దు చేయించి ఉంటే, వాటిని పునరుద్ధరించుదాము, అభ్యంతరం ఏమీ లేదు. నేను ఒకటే మనవి చేస్తున్నాను––మేము రద్దు చేసిన ఇళ్లను ఏదో సంపన్న వర్గాలకో, లేదా ఏదో పార్టీకి చెందిన వాళ్లకు ఇవ్వాలనో కాదు. ఉన్నటువంటి వారిలో పేద వాళ్లు, అర్హులైన వారికి ఇవ్వాలన్నదే మా ఉద్దేశ్యమని మరొక్కసారి మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమానికి ఇతోధిక ప్రోత్సాహం ఇవ్వాలి. గతంలో అనేకం జరిగాయి. ఆరోపణలు మీద ఆరోపణలు వస్తున్నాయి.

అధ్యక్షా, వారు హౌజ్ కమిటీ కావాలన్నారు. హౌజ్ కమిటీలో తమరి అనుమతితో పదుకొండు మందో, పదిహేను మందో ఉంటారు. నేను ఏమంటున్నాను అంటే, హౌజ్ కమిటీ ఎందుకు, ఒక జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేద్దాం . జ్యుడీషియరీ మీద ఏ నమ్మకం లేదా? ఒక జడ్జి ఉంటారు. న్యాయమూర్తి మీద మీకు ఆ మాత్రం విశ్వాసం లేదా? రాజ్యాంగం మీద విశ్వాసం లేదా? ....

(శాసనసభ్యుల మీద విశ్వాసం లేదా అని తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు అన్నారు )

నేను కూడా ఏకపక్షంగా న్యాయ విచారణకు ఆదేశిస్తాను అనే మాట చెప్పడం లేదు. మీరు అంగీకరించి ముందుకు వస్తే, విచారణ జరుపుకోవాలి, జరుపుకుంటే మంచిది, ప్రజలకు వాస్తవాలు తెలిస్తే మంచిది అనే భావన మీకు కూడా ఉంటే, గౌడ్‌గారు మీరు

అంగీకరిస్తే, జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేస్తాను, వద్దని అంటే సైలెంట్‌గా ఊరుకుంటాను అని కూడా చెప్పాను కదా ! అంతేగాని న్యాయవిచారణ వద్దు , హౌజ్ కమిటీ కావాలి... ఇంకా నయం, హౌజ్ కమిటీలో కూడా మా వాళ్లనే విచారణాధికారిగా పెట్టండి, మేమే రిపోర్టు వ్రాసి ఇస్తామని అనలేదు. ఏం పద్ధతండీ?

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వారి క్వశ్చన్ has been adequately answered.

శ్రీ కె.రోశయ్య : గవర్నమెంట్ స్టాండ్ క్లియర్‌గా ఉంది. మేము కొత్త పద్ధతి పెట్టలేదు. సకాలంలో పనులు ప్రారంభించనటువంటి వాటిని మాత్రమే ఇదివరలో ఏ రీతిగా గత ప్రభుత్వాలు రద్దు చేశాయో, అదే పద్ధతిలో రద్దు చేశాము. మేము మరల వాటిని కొత్త వారికి ఇస్తాం . ఇంకొకటి అధ్యక్షా, పోయినసారి ఒక కాంగ్రెస్ ఎం .ఎల్.ఏ. తన నియోజకవర్గానికి సంబంధించి ఇచ్చిన లిస్ట్ ఉంది. .....ఉరవకొండ అని చెపుతున్నారు.... ఉరవకొండ నుండి మిత్రులు కేశవ్‌గారు ఎన్నికయ్యారంట... గతంలో కాంగ్రెస్ ఎం .ఎల్.ఏ. ఇచ్చిన లిస్ట్‌లో స్టార్ట్ కానటువంటి ఇళ్లు రద్దు అవుతాయి. రద్దు అయితే ఇప్పుడు వారికే ఇస్తారు కదా ! వారికే అడ్వంటేజ్ కదా ! వారే ఆ అడ్వంటేజ్ తీసుకోవచ్చు. అందువల్ల దయచేసి ఒకటి అర్థం చేసుకొని, సహకరించండి. మేమేదో కొత్త పద్ధతి పెడితే మీరు గందరగోళం చేయవచ్చు. మేము కొత్త పద్ధతి పెట్టలేదు. ఆ ఆలోచనే చేయలేదు. మీరు కొన్ని మంచి మంచి పద్ధతులు పెట్టి వెళ్లారు, ఆ పద్ధతులనే అనుసరిస్తాం వీలైనంతవరకు. గతంలో ఏ రీతిన స్టార్ట్ కానటువంటి ఇండ్లను టైమ్ అయిపోయిన తరువాత రద్దు చేశారో, అదే పద్ధతిలో చేశాము.

(INTERRUPTION FROM SRI T. DEVENDER GOUD)

MR. SPEAKER: The question is very clear. మీరు ఏదైతే ప్రశ్న వేశారో the Government has very well specified. స్టార్ట్ అయిన ఇళ్లను రద్దు చేసినట్లయితే, ఆ ఇన్‌ఫర్మేషన్ పాస్ ఆన్ చేయండి. Government has already said that it will definitely consider. Now the issue is clear. My opinion is that there is no need for any House Committee or enquiry. Don't go into the subject.

(శ్రీ టి. దేవేందర్ గౌడ్ నుండి అంతరాయం )

గౌడ్‌గారూ మీరు మూడోసారి మాట్లాడుతున్నారు. గవర్నమెంట్ స్టాండ్ ఏమిటో క్లియర్‌గా చెప్పారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేము ఎందుకు ప్రొటెస్టు చేయాలో కూడా చెప్పకపోతే ఎట్లా?

MR. SPEAKER: Government has been very clear.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : రోశయ్యగారు ఎప్పుడూ ఒక బ్లేమ్ చేస్తుంటారు, వారు మాత్రమే కరెక్టు పద్ధతిలో పోతున్నట్లు, మేము అంతా తప్పుడు పద్ధతుల్లో పోతున్నామనే ధోరణిలో మాట్లాడుతుంటారు. అధ్యక్షా, మేము చాల సింపుల్‌గా ఒక క్వశ్చన్ మాత్రమే అడిగాము. అర్హత లేని లబ్దిదారులను తొలగించమంటున్నాము. నిజంగా ఎవరైతే పేద వాళ్లు ఉన్నారో, వాళ్లు తమ గుడిసెలు తీసేసి, ఇళ్లు కట్టుకుంటున్నరో, వారి విషయంలో కూడా మీరు ఇప్పుడు అక్కడకు సడన్‌గా పోయి మేము వాటిని రద్దు చేస్తామని చెపుతున్నారు. దయచేసి ఆ పద్ధతి వద్దు. వాళ్లు పేద వాళ్లు, అనవసరంగా వాళ్లను రాజకీయాల్లోకి లాగి, వారిని

ఇబ్బంది పెట్టవద్దు, అటువంటి వాటిని స్టార్ట్ చేయించండి. పేమెంట్ ఆపవద్దని రిక్వెస్టు చేస్తున్నాను. ఇకపోతే వారు ఎంక్వయిరీ అంటున్నారు. 1989 సంవత్సరం నుండి చేయమని చెప్పండి. ఎంక్వయిరీ పూర్తయ్యేవరకు వాటిని ఆపి వేసి, ఎంక్వయిరీ కంప్లీట్ చేయమనండి. హౌజ్ కమిటీ అని ఎందుకు అంటున్నామంటే, ఇందులో అయితే రాజకీయంగా అనుభవస్తులైన మెంబర్సు ఉంటారు. అందులో మెజార్టీ సభ్యులు మీ వాళ్లే ఉంటారు. ఎక్కడైన పొరపాట్లు జరిగితే వాటితోపాటు, గవర్నమెంట్ పాలసీని కూడా ఒక సారి రివ్యూ చేయమనండి. హౌజ్ కమిటీని ఒక కన్‌స్ట్రక్టివ్ సజెషన్‌ను మనకు ఇవ్వమని చెప్పండి. Then we can take a decision on it. అంతే తప్ప, మేమేదో ఇన్‌ఎలిజిబుల్ పీపుల్‌కు, తప్పుడు పద్ధతిలో వచ్చిన వారికి ఇవ్వమని కోరడం లేదు. ఇప్పుడు ప్రభుత్వం మీ చేతిలో ఉంది, ఆ విధంగా ఇచ్చినట్లయితే, అటువంటి వారి మీద యాక్షన్ తీసుకోమని కోరుతున్నాను. కాబట్టి ఈ విషయంలో రాజకీయాలు చేయకుండా, అర్హత గల ప్రజలు ఎవరైతే ఉన్నారో , ఎవరైతే స్టార్ట్ చేశారో , ఎవరైతే సెలక్టు చేయబడ్డారో, లేదా ఎలక్షన్ కోడ్ వల్ల స్టార్ట్ చేయలేకపోయారో, వాటన్నింటిని కంప్లసరీగా అలౌ చేయమని, అటువంటి వారిని ఇబ్బంది పెట్టవద్దని నేను రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్‌గారు చాలా క్లియర్‌గా చెప్పారు. ఎంక్వయిరీ కమిటీ గురించి మా దేవేందర్‌గౌడ్‌గారు సమాధానం చెప్పడం జరిగింది. దాంట్లోకి నేను పోవడం లేదు. ఎంచేతంటే, హౌజ్‌లో ఒక ఇష్యూ గురించి డిస్కస్ చేసినపుడు, దాని గురించి హౌజ్ మాత్రమే ఇన్‌వెస్టిగేట్ చేస్తేనే బాగుంటుంది. ఎవరో బయటి వాళ్లు ఇన్‌వెస్టిగేట్ చేయడం అనేది కరెక్టు కాదు. రోశయ్యగారికి మనవి చేసేది House Committee will investigate into the entire matter. ఎందుకంటే కమిటీకి ఛైర్మన్‌గానూ, సభ్యులగానూ రూలింగ్ పార్టీ వాళ్లే ఉంటారు. మీ వాళ్లూ కూడా తెలుసుకోవచ్చు. అంతే కాదు, ఇంకొక డిఫరెన్స్ కూడా ఉంది. మనందరికీ ఫీల్డ్ లెవల్ ఎక్స్‌పీరియన్స్ ఉంటుంది. దానిని పురస్కరించుకుని, కమిటీ, గవర్నమెంట్‌కు భవిష్యత్‌లో ఏమి చేయాలో సూచిస్తుంది. 1989-94 సంవత్సరాల్లో మీరు అధికారంలో ఉన్నారు. దానిని గురించి కూడా ఎంక్వయిరీ చేయించండి. 1989 నుండి ఇప్పటి వరకు ఎంక్వయిరీ చేయించండి. మాకేమి అభ్యంతరం లేదు. అయితే హౌజ్‌లో ఉన్న మెంబర్స్‌ను మాత్రం అండర్‌మైన్ చేయకుండా, హౌజ్ కమిటీకి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని హౌజ్ కమిటీ వేయండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మరొక్కసారి సభకు మనవి చేస్తున్నాను తమరి ద్వారా. గతంలో రద్దు చేసినపుడు ఏ క్రైటేరియాతో రద్దు చేశారో....వాళ్లలో పేద వాళ్లు లేరా, అనర్హులైన వారు ఉన్నారు కాబట్టి రద్దు చేశారా, లేదా ఇన్‌టైమ్‌లో స్టార్ట్ కాలేదని రద్దు చేశారా? అవనీ చూసి...గతంలో రద్దు ఆర్డర్లో ఏ రకంగా ఉందో ఇప్పుడు కూడా తు.చ. తప్పకుండా అదే పద్ధతిలోనే రద్దు చేస్తాం . అంతేగాని, మీరు అంటే గతంలో అనుసరించినటువంటి మంచి పద్ధతినే అమలుచేయమంటారా నన్ను?

(శ్రీ పి. కేశవ్ నుండి అంతరాయం )

ఆగవయ్యా ! ఆగండి గౌరవనీయ సభ్యులు ..కొంచెం ఆగండి. గతంలో మంచి పనులు చేస్తే వాటిని అనుసరిస్తాం, గతంలో అక్రమాలు చేస్తే మార్పు చేస్తాం . అక్రమాలకు తావు లేకుండా చేస్తాం . అంతేకాని, అక్రమాలు చేశాం, మావన్నీ కాపీ చేయండని మీరు కోరుకుంటే, ప్రభుత్వం అంత అమాయకంగా లేదు. అది ఒకటి. రెండవది, గౌరవనీయులైనటువంటి రామకృష్ణుడుగారు ఒక మాట అన్నారు.

ఉ. 10.40

ఇది హౌసు, ఈ హౌసులో ఉన్న మెంబర్సును అండర్‌మైన్ చేయకుండా వాళ్లకు ఇంపార్టెన్సు ఇవ్వాలి అని. తప్పకుండా ఇస్తాము. హౌసు కమిటీ వేయాల్సిన చోట మీ అందరి ఆమోదంతో వచ్చాం. న్యాయ విచారణ ఉచితం అనుకున్న చోట న్యాయ

విచారణ వేస్తాము. అంతేకాకుండా అసలు హౌసింగ్ పాలసీ కూడా విచారించుదామన్నారు. ఈ ప్రభుత్వానికి ఏదో ఒక కమిటీ వేసి, మళ్లీ విచారించవలసిన కార్యక్రమంగా భావించడం లేదు. The Congress Party is committed for Housing. మొట్టమొదట ప్రారంభించింది ఇళ్ల స్థలాల పంపిణీ గాని, ఇళ్లను కేటాయించడం గాని, చిన్న తరహా ...

(అంతరాయం)

అధ్యక్షా, వాళ్లు ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారు. పులిత్రేణుపులు వచ్చి 'బ్రేవ్ , బ్రేవ్ ' అంటున్నారు అక్కడ నించి. మాకు ఈ ప్రోగ్రాం మీద కమిట్‌మెంటు ఉంది. We are for the weaker sections. వాళ్ల అభ్యున్నతికి, ఉపాధి కల్పించడానికి ఇళ్లు కట్టించాలని కమిట్‌మెంటు ఉన్న పార్టీ . దాని మీద విచారణ చేసి.. అసలు దాని మీద సలహాలు అక్కర లేదు మాకు. మాకు తగిన అనుభవం ఉంది. మాకంటూ ఒక పద్ధతి ఉంది. కాంగ్రెసు ప్రభుత్వ హయాములో 1989 నుంచి 1994 వరకూ విచారణ అన్నారు. న్యాయ విచారణకు అంగీకరిస్తే 1989 నుంచి 94 వరకూ ఇచ్చిన హౌసింగ్ ప్రోగ్రామును కూడా కలిపి విచారించడానికి నాకు అభ్యంతరం లేదు. మేము 1989 నుంచి 94 వరకూ ఇళ్లు ఇచ్చాం, కాలనీలు ఇచ్చాం. అంతే గానీ ఊరి నడిబొడ్డున షాపింగ్ కాంప్లెక్సులు ఎక్కడా ఇవ్వలేదు. మూడంతస్తుల భవనాలు ఇవ్వ లేదు. అవి ఎప్పుడు వచ్చాయో తమకు తెలుసు. ఈ ఇష్యూని ఇంతటితో ముగించాలని కోరుతున్నాను.

MR. SPEAKER: All the points raised by the Oppostion are covered and I am closing the issue.

Question Nos. 23 (171) to 30 (203) are deemed to have been answered.

MR. SPEAKER: All papers are deemed to have been laid on the table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

A copy of the Annual Report and Memorandum of the Andhra Pradesh Public Service Commission for the period from 1st April, 2002 to 31st March, 2003 as required under Article 323(2) of the Constitution of India.

## ప్రకటన

I am to announce to the House that the cut motions to the Demands for Grants for Budget 2004-05 will be received upto 5.00 PM on Wednesday, the 30th June, 2004.

## సభా కార్యక్రమము

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, ఇది లక్షలాది మంది పేదవాళ్లకు సంబంధించింది కనుక మా పార్టీ ఆందోళన చెందుతోంది. చాలా మంది పేదవాళ్లు ఎలిజిబుల్‌గా ఉండి, నిర్ణయించిన తర్వాత ప్రభుత్వ యంత్రాంగం అర్హత గలిగిన పేదవాళ్లకు అనుమతించడం జరిగింది. అలా అనుమతించాక వాళ్లు గుడిసెలను తొలగించుకున్నారు. ఇప్పుడు వర్షాకాలం. ఇళ్లు కట్టుకునే ప్రయత్నంలో వాళ్ల ఇళ్లు ఆపేశారు. ఇది మంచి పద్ధతి కాదు. ఎవరైనా అనర్హులు ఉంటే తొలగించాలని మేము చెబుతున్నాం. వారికి ఇవ్వవద్దని చెబుతున్నాం. కేన్సిల్ చేయమని చెబుతున్నాం. ఆ విధంగా ఎవరైనా సెలక్టు చేస్తే ప్రభుత్వం – వారి మీద చర్య తీసుకోవచ్చును. ఎలిజిబుల్ పీపుల్‌కు ఇవ్వాలని ఎంత చెప్పినా వినకుండా రాజకీయం చేస్తూ, పేద ప్రజలకు

అన్యాయం చేస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా మేము ప్రొటెస్టు చేస్తున్నాం. హౌస్ కమిటీని అడిగేము. అది కూడా వేయకుండా నిరాకరించినందుకు వ్యతిరేకంగా ప్రొటెస్టు చేస్తూ మేము వాకవుట్ చేస్తున్నాము.

( తెలుగు దేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులందరూ సభ నుంచి వాకవుట్ చేశారు.)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఈ సమస్య పైన విచారణకు నిలబడే ధైర్యం లేదు వారికి. మేము న్యాయ విచారణకు అంగీకరించండి అని కోరేము. నిజానికి వారిని అడగక్కర్లేదు. మేమే వేయవచ్చు. వేస్తే మా మీద కక్ష సాధిస్తున్నారంటారు. అలా అపోహ పడతారని కొంత కాలం ఊరట కలగాలని, మీ సలహాలు చెప్పండి అన్నాం. మీరు అంగీకరిస్తే వేస్తామని అంటే ఒప్పుకోలేదు. హౌస్ కమిటీ అంటారు. ఇదేమి పద్ధతి? వారు పరిస్థితిని అర్థం చేసుకోవాలి. సహకరించాలి.

అధ్యక్షా, తమరికి ఒక మాట. మొన్న అడ్జర్నుమెంటు మోషన్సు రెండు వచ్చాయి. వాటికి సమాధానం విషయంలో వేరే రూపంలో రమ్మన్నారు. జీరో అవర్లో కూడా మెన్షన్ అయ్యాయి. మొన్న విజయవాడలో విద్యార్థినిపై జరిగిన ఘాతుకం, అలాగే సంఘీ ఇండస్ట్రీస్‌లో బాల కార్మికులు ఉన్నారన్న ఆరోపణలు ఈ రెండు సమస్యల పైన ప్రస్తావన వచ్చింది. వీటి గురించి తమరు అనుమతి ఇస్తే ఈ రెండూ కూడా సభకు తెలియజేస్తాము.

MR. SPEAKER: In view of their walk-out, I will decide a little later.

Now Tea Break for fifteen minutes.

(The House then adjourned for tea at 10.45 AM)

( టీ విరామానంతరం శాసనసభ తిరిగి ఉ 11 . 48 లకు ప్రారంభమయింది )
( గౌరవ శాసన సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు )

MR.SPEAKER: Now discussion on the budget by the Leader of the Opposition.

శ్రీ పి రామయ్య ః అధ్యక్షా, నాన్ అఫీషియల్ బిజినెస్ ఉంది .

మిస్టర్ స్పీకర్ ః దానికి ఇంకా సమయం ఉంది . Still there is time for us to take up the non-official business. నేను మళ్లీ చెబుతాను రామయ్యగారూ, తీసుకుందాము .

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, ఒక స్పెషల్ మెన్షన్ ఉంది .

MR.SPEAKER: I will come to that later.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, రోశయ్యగారు బడ్జెట్ ప్రవేశపెడుతూ, 40 పేజీల ప్రసంగం ఇచ్చారు . ఆ 40 పేజీలలో 10 పేజీలు మమ్ములను విమర్శించడానికే ఎక్కువ సమయం పెట్టుకున్నారు .
ఉ.11.50

నేను అనుకున్నాను, 10 సంవత్సరాల తరువాత మళ్లీ రోశయ్యగారికి అవకాశం వచ్చింది, చాలా జాగ్రత్తగా ఎక్సర్‌సైజ్ చేస్తారని. కాని మమ్మల్ని విమర్శించడమే పనిగా పెట్టుకుని విమర్శిస్తారని నేను అనుకోలేదు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

10 సంవత్సరాలు గాంధీ భవన్‌లో కూర్చుని ప్రతి నిత్యం విమర్శించడం రోశయ్యగారికి అలవాటైపోయింది. నేను అసెంబ్లీలో చూస్తున్నాను. రోశయ్య గారు మునుపటి రోశయ్యగారు కాదు. ప్రతిదానికీ ఒంటికాలి మీద లేచి పరుగెత్తుకొస్తున్నారు. నేను బయట నుంచి చూసాను, అసెంబ్లీలో చూసాను, మొత్తం ఆయనే వకాల్తా తీసుకుని అపోజిషన్‌లో ఎట్లా మాట్లాడారో, ఇప్పుడూ అదే పంథాలో మాట్లాడుతున్నారు తప్ప గవర్నమెంట్ రన్ చేస్తున్నాము, మంచి పనులు చేద్దాము, మంచి కోసం పనిచేయాలని అనుకున్నట్లుగా నాకు కనిపించడం లేదు.

రోశయ్య గారు ప్రతిపక్షాలైన మమ్మల్ని విమర్శించడానికి తీసుకునే సమయంలో కొంత సమయాన్ని మీరు తయారు చేసే రిపోర్ట్ కోసం హోమ్ వర్క్ చేసుకుని వుంటే బాగుంటుంది, కొన్ని తప్పులు తక్కువ జరుగుతాయి. ఇప్పుడు నేను విమర్శించాలని కాదు, ఒకసారి మీ ప్రసంగపాఠాన్ని తీసుకోండి, ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్ బ్రీఫ్ తీసుకోండి, ఈ రెండింటిలోనూ చాలా వేరియేషన్స్ వున్నాయి. రెండింటిలోనూ వేరియేషన్స్ వుండే విధంగా మీ ఆఫీసర్స్ ఏ విధంగా వివరాలను తయారు చేస్తున్నారో నాకైతే అర్థం కావడం లేదు. ఈ రెండింటినీ ఒకసారి చూడాల్సిందిగా రోశయ్య గారిని కోరుతున్నాను.

సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ – ఈ మూడింటికి సంబంధించి మీ బడ్జెట్ ప్రసంగ పాఠాన్ని, ఎ.పి.బడ్జెట్ ఎట్ ఎ గ్లాన్స్‌ని పోల్చి చూస్తే, ఈ రెండింటిలో వున్న ఫిగర్స్‌కు చాలా తేడాలు వున్నాయి. సోషల్ వెల్ఫేర్‌లో బడ్జెట్ ఎస్టిమేట్స్‌కు రు.837 కోట్లు, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో రు.853 కేటాయించారు. 2004-05 సంవత్సరంలో బడ్జెట్ ఎస్టిమేట్స్‌కు రు.860 కోట్లు వుండగా, లాస్ట్ ఇయర్ చూస్తే రు.807 కోట్లు వుంది. ఇంత డిఫరెన్స్ వుండడానికి వీలు లేదు. అదే మాదిరిగా సోషల్ వెల్ఫేర్‌లో, మీ బడ్జెట్ ఎట్ ఎ గ్లాన్స్‌లో చూస్తే రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో 2003-04 సంవత్సరానికి రు.853 కోట్లు వుంటే, మీ ప్రసంగ పాఠంలో రు.807 కోట్లు వుంది. అంటే తగ్గించారు. బడ్జెట్ ఎస్టిమేట్స్‌కు సంబంధించి 807 కోట్లు 2004-05లో వుంటే, మీ స్పీచ్‌లో రు.840 కోట్లుగా చెప్పారు. ఇది డెలిబరేట్‌గా చేసారో, ఎట్లా చేసారో తెలియదు కాని, మీ స్పీచ్‌లో హైలైట్ చేసుకోడానికి మా ఫిగర్స్‌ను తగ్గించి, మీ ఫిగర్‌ను పెంచుకున్నారు.

అదే మాదిరిగా మీ స్పీచ్‌లో రెండూ కూడా రివర్స్‌లో చూపించారు. బాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్‌కు సంబంధించి 2003-04లో రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో రు.308 కోట్లు పెట్టారు. అదే మాదిరిగా ఇక్కడ అది రిఫర్ చేయలేదు. బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో 2004-05లో రు.267 కోట్లు చూపించారు, ఆ బుక్‌లో రు.266 కోట్లు చూపించారు. అక్కడే రు.1.60 కోట్ల డిఫరెన్స్ వచ్చింది. ఇదే కాకుండా ఫ్యామిలీ వెల్ఫేర్ ఒకసారి చూస్తే, అందులో కూడా ఫిగర్స్ తప్పు వచ్చాయి. ఇంకా చాలా వుండవచ్చు కాని నేను చూసినవి కొన్ని చెబుతున్నాను.

ఫ్యామిలీ వెల్ఫేర్ ఒకసారి చూస్తే మీ దాంట్లో రు.1658 కోట్లు చూపించారు. లాస్ట్ ఇయర్ ఎంత కేటాయించారో అందులో చెప్పలేదు. అదే మాదిరిగా వేరే బుక్‌లో రు.1639 కోట్లు చూపించారు. ఇక్కడ కూడా రెండు బుక్స్‌కీ తేడా చూస్తే, ఒక చోట రు.1658 కోట్లు వుండగా, మరొక చోట రు.1639 కోట్లు చూపించారు. నాకు అనిపిస్తోంది, రోశయ్యగారు ఇవన్నీ ఎవరు చూస్తారులే, మా ఫిగర్స్ ఎక్కువగా వుండాలి, లాస్ట్ ఇయర్‌వి చూస్తే, కొంత వరకైనా ఉపయోగపడుతుందనే ఆలోచనలో డెలిబరేట్‌గా ఎక్కువగా ఫిగర్స్‌ను చూపించినట్లుగా కనపడుతోంది. దానికి రోశయ్యగారు సమాధానం చెప్పాలి. లేదూ, అన్ని కరెక్ట్ చేసుకుని మరొకసారి బడ్జెట్‌ను ప్రవేశ పెడతాను అంటే, I will be very happy. దానికి కూడా రోశయ్య గారు సమాధానం చెప్పాలి.

వీటిని అసలు రోశయ్యగారు చూసారా ? అసలు వారి నోటీస్‌కు వచ్చిందా, రాకపోతే ఇవన్నీ ఏ విధంగా కరెక్ట్ చేస్తారు ? ఏ ఫిగర్స్‌ను బేస్ చేసుకుని మాట్లాడమంటారో క్లారిఫికేషన్ ఇస్తే బెటర్.

శ్రీ కె.రోశయ్య : నా బడ్జెట్ స్పీచ్‌లో వుండే ఫిగర్స్‌ను గతంలోవుండే గవర్నమెంట్ రికార్డ్స్ నుంచి తీసుకున్నటువంటివి. కాని నా సొంతంగా వ్రాసినవి కాదు, నేను కవిత్వం వ్రాసిన వాడిని కాదు, నేను కవిని కూడా కాదు. కనుక గత ప్రభుత్వం పెర్ఫార్మెన్స్‌ను గురించి, వారి అలొకేషన్స్ గురించి వున్నాయి. మిగిలిన మిత్రుల ఉపన్యాసాలైన తరువాత సాధ్యమైనంత వరకూ చాలా ఎగ్జాస్టివ్‌గా రెయిజ్ చేసిన ప్రతి ఇస్యూకూ సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సర్, నేను అడిగిన క్వశ్చన్ ఏమిటి, వారు చెప్పింది ఏమిటి ? వారికి తెలియకపోతే తెలియదని చెప్పవచ్చు. నేను దానిని కూడా ఇస్యూ చేయడం లేదు. కనీసం మీరు చెప్పిన ఫిగర్స్‌లోనే కాంట్రాడిక్షన్ వుందని చెప్పాను. మీరు ప్రెజెంట్ చేసిన బడ్జెట్‌కు సంబంధించిన బడ్జెట్ ప్రసంగంలో వున్న ఫిగర్స్‌కూ, ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్ ఇన్ బ్రీఫ్‌లో వున్న ఫిగర్స్‌కూ చాలా కాంట్రాడిక్షన్స్ వున్నాయి. ఆ రెండింటికీ వేరియేషన్స్ వున్నాయని చెప్పాను తప్ప మరొకటి కాదు. మీరు సమయం తీసుకోండి, రాత్రంతా ఇంటికి తీసుకువెళ్లి ఎక్సర్‌సైజ్ చేసిన తరువాత చెప్పండి, నాకు అభ్యంతరం లేదు.

శ్రీ కె.రోశయ్య : సర్, నా బడ్జెట్ ప్రసంగంలో వున్న అంకెలు అన్నీ గత ప్రభుత్వం ప్రచురించిన డాక్యుమెంట్ల మీద ఆధారపడి తయారు చేసినవి. అందులో ఏమైనా ల్యాప్సెస్ వుంటే, నేను తప్పనిసరిగా జవాబు చెబుతాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సర్, రెండు పుస్తకాలలో వేరు వేరు ఫిగర్స్ వున్నాయని నేను చెబుతున్నాను. బడ్జెట్ ఇన్ బ్రీఫ్ పుస్తకంలో వున్న ఫిగర్స్‌కూ, మీ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్న ఫిగర్స్‌కూ వేరియేషన్ వుందని చెబుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : నేను అధికార పూర్వకంగా ఇక్కడ చేసిన బడ్జెట్ ప్రసంగ పాఠాన్ని మీరు ఆధారంగా చేసుకోండి. 'బ్రీఫ్'లో ఒకవేళ ఏమైనా తప్పులు వుంటే, ప్రక్కన పెట్టండి. వాటిలో కూడా ఎక్కడైనా పొరపాటు వస్తే, ఎక్కడ పొరపాటు జరిగిందో దానిని పరిశీలిస్తాను. మొన్న ట్రాన్స్‌లేషన్‌లో పొరపాటు జరిగింది. తప్పు జరిగిందని చెప్పాను. తప్పును ఒప్పుగా చెప్పడానికి నేను తయారుగా లేను. తప్పును తప్పుగా అంగీకరిస్తాను. వేరియేషన్స్ వుంటే, I will come forward and explain.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

MR.SPEAKER: Let him clarify first.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సర్, ఆ మాత్రం దానికి మళ్లీ కవిత్వం, ఇవన్నీ చెప్పక్కర లేదు. ఏమైనా హుందాగా వుండి ఒప్పుకోవాలి. నాకు కవిత్వం తెలియదు, నేను వ్రాయలేదు, వేరే వారు వ్రాసారు అంటే ఎట్లా ?

ఈ రోజు ఈ బడ్జెట్‌ను ఒకసారి చూసిన తరువాత, 'మేము వైట్ పేపర్ పెట్టలేకపోయాము, మామూలుగా అయితే ఆనవాయితీ ప్రకారం వైట్ పేపర్ పెడతారు, కాని, సమయం తక్కువగా వుంది కాబట్టి మేము పెట్టలేకపోయాము, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైంది ' అని చాలా మాట్లాడారు. అంతే కాకుండా ఈ రోజు ప్రభుత్వం 'గడచిన ప్రభుత్వం అప్రయోజకమైన, అనుత్పాదకమైన పథకాలకు ఖర్చు పెట్టిందని, పెద్దఎత్తున రుణాలను తసుకొచ్చి రుణాంధ్ర ప్రదేశ్‌గా తయారు చేసారని' చెప్పింది. అదే మాదిరిగా ఒకటి మాత్రం మొన్నటి వరకూ ఒప్పుకోలేదు. 'గడచిన 3 సంవత్సరాలుగా వర్షాలు లేవు కాబట్టి అవరోధాలు వచ్చాయి, ఇబ్బందులు వచ్చాయని' ఒప్పుకుంటున్నారు. ఎందుకంటే మీరు అధికారంలోకి వచ్చారు కాబట్టి.

మొన్న వచ్చిన కరువుకు కారణం కూడా తెలుగు దేశం ప్రభుత్వమని మాట్లాడిన మీరు ఈ రోజు కొంచం డీవియేషన్ తీసుకున్నారు. ఈ రోజు వారు తీసుకున్న ఫిగర్స్ చూస్తే చాలా వరకూ కన్వీనియంట్‌గా వున్న ఫిగర్స్‌నే తీసుకున్నారు. వారికి అవసరమైతే 1956 సంవత్సరంలో ఫిగర్స్‌ను తీసుకున్నారు, 1981 నుంచి 1991 మధ్య కాలంలో వున్న ఫిగర్స్ తీసుకున్నారు. కాని 1981 నుంచి 1991 మధ్య కాలంలో , ఏడు సంవత్సరాల పాటు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వుందనే విషయం మరచిపోయి, ఆ ఫిగర్స్ కోట్ చేసుకున్నారు. ఇంకా కొన్ని చోట్ల వారికి అవసరమైతే ఒకే సంవత్సరం ఫిగర్స్ తీసుకున్నారు. మధ్యలో ఒక సంవత్సరం కరువు వస్తే, ఆ సంవత్సరం ఫిగర్స్ తీసుకుని వారికి అనుకూలంగా మాట్లాడే పరిస్థితికి వచ్చారు. ఫిగర్స్‌తో ఎప్పుడూ మీరు తప్పించుకోలేరు. వాస్తవాలు వాస్తవాలుగా వుంటాయని అర్థం చేసుకోవాలి. అది మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది.

మ.12.00

వాస్తవాలు వాస్తవాలుగానే ఉంటాయి. అది వారు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఈరోజు మాట్లాడుతూ, అనుత్పాదక పథకాల క్రింద డబ్బులు ఖర్చు పెట్టారని అన్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతపరంగా ముందుకు పోయింది. మధ్యాన్న భోజనం పెట్టాము. వారు 5 సంవత్సరాలు ఒక్క టీచర్‌ని కూడా అపాయింట్ చేయకపోతే మేము 1,70,000 మంది టీచర్లను అపాయింట్ చేయడం జరిగింది. పాఠశాలలు పెద్ద ఎత్తున కట్టించడం జరిగింది. నీటి సంరక్షణ ప థకాలు, అదే విధంగా ఆరోగ్య కేంద్రాలు, డాక్టర్ల నియామకాలు, పేదవారి సంక్షేమ పథకాలు చాలా వరకూ చేశాము. ఈ విధంగా మానవ వనరుల అభివృద్ధి జరిగినప్పుడు వారు అనుత్పాదక ఎక్స్‌పెండిచర్‌అని అనుకున్నారు, అది కరెక్ట్ కాదు. ఇవన్నీ వారి దృష్టిలో అనుత్పాదక పథకాలాఅని అడుగుతున్నాను. దానికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. పార్టిసిపేటరీ డెమాక్రసి క్రింద స్వయం సహాయక సంఘాలను తీసుకువచ్చాము. ఈ రోజు రైతు మిత్ర కార్యక్రమాన్ని వారు ఒప్పుకున్నారు. వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ చేసుకునివచ్చాము. ఇంకో ప్రక్క డ్వాక్రా సంఘాలను తీసుకువచ్చాము. స్కూల్ కమిటీలు తీసుకువస్తే అవన్నీ రద్దు చేస్తామని వారే స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇవన్నీ పార్టిసిపేటరీ డెమాక్రసి క్రింద పని చేసాయి. షేర్ హోల్డర్స్ ఇన్‌వాల్వ్‌మెంట్ పెట్టి వారి ద్వారా పని చేపిస్తామని స్వయం సహాయక సంఘాలు తీసుకువచ్చాము.

అదే విధంగా జన్మభూమి కార్యక్రమాల గురించి మాట్లాడారు. రద్దు చేస్తామంటున్నారు. అనేక సంధర్భాలలో జన్మభూమి కార్యక్రమం ఒక స్ఫూర్తిఅని చెప్పాము. జన్మభూమి కార్యక్రమాల ద్వారా ప్రజలలో చైతన్యం తేవడం, ప్రజలను ఒక బాధ్యతగా ముందుకు తీసుకువెళ్లడం కోసం అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకువచ్చాము. ఈనాడు ఏయిడ్స్‌కానీ, ఆరోగ్యవిషయాల్లో స్వయం సహాయక సంఘాలను అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం జరిగింది. అధికార యంత్రాంగాన్ని ప్రజల దగ్గరకు జన్మభూమి కార్యక్రమాల ద్వారా పంపించి పని చేయించడానికి నాంది పలికించాము. అదే విధంగా, ఈ రోజు రుణాంధ్రప్రదేశ్ గురించి మాట్లాడారు. వారేమి చేస్తున్నారని అడుగుతున్నాను. వచ్చీ రాకమునుపే రు.9,000 కోట్లు అప్పు తేవడం కోసం ప్రణాళిక తయారుచేసుకుంటే రాబోయే రోజులలో ఎన్ని కోట్లు అప్పులు తీసుకువస్తారో , ఏ విధంగా తిరిగి పే చేస్తారో ఒక్కసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. మాట్లాడడం చాలా సులభం.

ఒకప్పుడు 1985లో, 1994లో వారు వచ్చినప్పటి పరిస్థితి దేశానికంతా తెలుసు. ఆ రోజు ఆంధ్రప్రదేశ్ అంటే దక్షిణ భారతదేశ బీమార్ స్టేట్‌గా కన్సిడర్ చేశారు. బీమార్ స్టేట్ అంటే తమరికి తెలుసు. బీహార్, ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలాగా ఆంధ్రప్రదేశ్ కూడా. ఆనాటి ఈ బీమార్ స్టేట్‌ని ఈనాడు ఏ విధంగా మార్చామో అందరికి తెలిసిందే. భారతదేశంలోనే ఒక డైనమిక్ స్టేట్‌గా మార్చాము. ఎవరు మాట్లాడినా భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌కి ఒక గుర్తింపును తీసుకువచ్చామనే మాట్లాడారు. దానిని ఏ విధంగా కాపాడుకోవాలో ఆలోచించుకోవాలి. కానీ వ్యతిరేకంగా మాట్లాడడం సమంజసం కాదు. ఇటీవల 1991లో రిఫార్మ్స్ తీసుకువచ్చాము. వీరు ఆ క్రెడిట్‌ని తీసుకున్నారు. కానీ వారు అపోజిషన్‌లో ఉన్నప్పుడు 24 గంటలూ రిఫార్మ్స్‌ని కూడా వ్యతిరేకించి మాట్లాడారు. ఒక అవకాశవాద రాజకీయాలతో ముందుకు పోయారుతప్ప ఈ రాష్ట్ర ప్రయోజనాలనుకానీ, దేశ ప్రయోజనాలనుకానీ వీరు ఆలోచించలేదు. వీరు ఆలోచించేది, వీరికి కావలసింది అధికారం . అధికారం కావాలి, దాని కోసం ఏదయినా మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నారు.

నిర్ధిష్టమైన ఒక పద్ధతి ప్రకారంగా తెలుగుదేశం ప్రభుత్వం ముందుకు పోయేది. ఆ రోజు కూడా ఎకనామిక్ రీఫార్మ్స్ విత్ హ్యూమన్ ఫేస్ క్రింద ముందుకు పోయాము. సాధ్యమయ్యే పనులు చెప్పాము. సాధ్యం కాని పని లేదు, సాధ్యం కాదని చెప్పాము. ప్రజలను వంచించాలనో, ప్రజలను మోసం చేయాలనో ఎప్పుడూ ప్రయత్నం చేయలేదు. ఈనాడు రాష్ట్రంలో వనరులను పెంచాము. వీరే చెప్పారు. ఈనాడు కూడా చెబుతున్నారు. మేము కూడా ఇంకా ఎక్కువ వనరులను పెంచుతామని అన్నారు. ఆ విషయానికే వస్తాము. వనరులను పెంచామని ఒప్పుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఎక్కువ డబ్బులు తీసుకువచ్చాము. అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాము. రెండవ విషయం, మొన్నటివరకూ ఎక్స్‌టర్నల్ ఏజెన్సీస్ గురించి మాట్లాడారు. అనేక

విధాలుగా వరల్డ్ బ్యాంక్ గురించి మాట్లాడిన వీరి గురించి ఒక్కసారి ఆలోచించమంటున్నాను. ఈనాడు వీరు వరల్డ్ బ్యాంక్ దగ్గరకు వెళ్లి డబ్బులు తీసుకువస్తామని చెబుతున్నారు. వీరు అనేక హామీలు ఇచ్చారు. అవన్నీ బడ్జెట్‌లో రిఫ్లెక్ట్ అయినాయాఅని అడుగుతున్నాను. అధికారంలోకి వచ్చి ఒక నెల అయింది, 40, 50 రోజుల తరువాత మనం బడ్జెట్ సమావేశాలు పెట్టుకుంటే వీరొచ్చిన 40 రోజుల్లోనే మ్యానిఫెస్టోని మరచిపోతే ఎలా? పుస్తకం మీదే కానీ, పుస్తకాలలో ఉండేవాటిని మాత్రం గోదావరిలోనో, లేకుంటే కృష్ణా నదిలోనో....

(కాంగ్రెస్ పార్టీ వైపు నుండి కొందరు సభ్యులు మళ్లీ పుష్కరాల్లో రేపు మీరు స్నానం చేసి రండని అనసాగారు )

నేనేమీ చేయనక్కర లేదు. వారందరూ చేయాలి. వారంతా తప్పకుండా చేస్తారు. చేపిస్తాను. కాబట్టి అవన్నీ వద్దు.

ఈ రోజు బడ్జెట్ చూసినట్లయితే, ఆనాటి హామీలన్నీ ఏమయ్యాయని అడుగుతున్నాను. ఉచితంగా కరెంటు ఇస్తామన్నారు, సంతకం పెట్టారు. ఆ విషయం గురించి మళ్లీ అడుగుతాను. మొత్తం బాకీలు ఏమున్నాయో అవన్నీ రైటాఫ్ చేసామన్నారు. దానికిగాను బడ్జెట్‌లో ఒక్క పైసా కూడా పెట్ట లేదు. పవర్ గురించి చర్చ వచ్చినప్పుడు ఆ విషయాలు మాట్లాడతాము. అప్పుడు వారు నాలుగున్నర శాతం వడ్డీ గురించి మాట్లాడారు. ఇక్కడ పావలా వడ్డీ గురించి మాట్లాడారు, అది ఎక్కడ ఏమయ్యిందో బడ్జెట్‌లో ఎందుకు పెట్టలేదో తెలియదు. ఈనాడు రు.11,000 కోట్ల రూపాయలు వాణిజ్య బ్యాంకుల నుండి అదే విధంగా కోఆపరేటివ్ సొసైటీస్ నుండి మనం బారో చేస్తామని అన్నారు. వారి లెక్కల ప్రకారంగా రు.660 కోట్లు పెట్టవలసిందే. కానీ వీరు పెట్టింది రు.65 కోట్లు మాత్రమే. మొత్తం పని అవుతుందనే వ్యవస్థకి వచ్చారు. అది వారు గుర్తు పెట్టుకోవాలి. వన్ టైమ్ సెటిల్‌మెంట్అని అన్నారు. బిందు సేద్యానికి, తుంపర్ల సేద్యానికి 90 శాతం అన్నారు. రైతుల వ్యవసాయ మార్కెటింగ్ కోసం సేల్స్ ట్యాక్స్ 4 శాతం నుండి 2 శాతానికి తగ్గిస్తామన్నారు.

నీటిపారుదల గురించి మాట్లాడతాము. పతి ఒక్క ఇంటికి 15 యూనిట్స్ ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. కరెంటు ఉచితంగా ఇస్తామని 50 యూనిట్స్‌కూడా తగ్గిస్తామన్నారు. జనతా చీరలు, ధోవతుల పథకం పెట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవెటైజ్ చేయకుండా కాపాడతామని ఆ రోజు మాట్లాడారు. నూలుపైన బడ్జెట్ సుంకం అదనపు ఎక్సైజ్ తీసేస్తామన్నారు. నేను ముఖ్యమయినవి మాత్రమే మాట్లాడుతున్నాను. హెల్త్ విషయానికి వస్తే, ఆరోగ్య, భీమా పథకానికి ఎక్కువ డబ్బు పెడతామన్నారు. కానీ తగ్గించారు. ఇదే కాకుండా సాంఘిక సంక్షేమంలో వృద్ధులను మోసం చేశారు. ఎవరయితే వృద్ధ వితంతువులు ఉన్నారో వారికి రు.75 ఫించను ఉంటే ఆశ కల్పించి రు.225 ఇస్తామన్నారు. బడ్జెట్‌లో ఆ విషయం గురించి ఎక్కడా మాట్లాడలేదు. 50,000 నుండి 70,000 బ్యాక్‌లాగ్ పోస్టులు ఇస్తామన్నారు. ఎన్ని ఉన్నాయో చూసుకోకుండా 70,000 ఇస్తామన్నారు. ప్రైవేట్ ఉద్యోగాలకు రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. కుటుంబంలో ఏ విధమయిన ఆధారం లేక ఒంటరిగా మహిళ ఉంటే వారికి 20 కేజీల బియ్యం ఇస్తామన్నారు. డ్వాక్రా సంఘాలకు పావలా వడ్డీకి డబ్బులు ఇస్తామని అన్నారు. అది కూడా బడ్జెట్‌లో పెట్టలేదు. అన్ని డ్వాక్రా సంఘాలకు ఆరు నెలలయితే రివాల్వింగ్ ఫండ్ ఇస్తామన్నారు. డీజిల్, కిరోసిన్ గురించి చెప్పారు. గ్యాస్ ధర తగ్గిస్తామనిచెప్పి, మొన్ననే కేంద్ర ప్రభుత్వం పెంచడం జరిగింది. హౌజింగ్‌కి సంబంధించి చూసినట్లయితే 8 లక్షలు ఇస్తామని 6 లక్షలు చేసి 3,50,000 మేము ఇచ్చింది క్యాన్సిల్ చేసి ఈ పరిస్థితికి వచ్చారు. మద్యం విషయానికివస్తే, మద్యం బెల్ట్ షాప్స్ తీసివేసి ఒక పద్ధతి ప్రకారంగా ఫేజ్డ్ మ్యానర్‌లో మద్యపాన నిషేధాన్ని పెడతామన్నారు.
మ.12.10

మీ బడ్జెటులో చూస్తే, రోశయ్య గారు ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చే మార్గాల గురించి మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిచే మద్యాన్ని  త్రాగిస్తున్నారని మాపై మీరు అభాండాలు వేశారు. ఈనాడు మీరేమో రూ.500 కొట్లు దీని ద్వారా ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు.  ఆ రోజు మాట్లాడిన విషయాలను,  ఒకసారి గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను.

ప్రభుత్వం, వివిధ స్థాయిల్లో ఉన్న అన్ని పోస్టులను బర్తీ చేస్తుందని, 2,50,000 ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు.  కాని దీనికి గాను బడ్జెటు కేటాయించలేదు.   కొలాటరల్ సెక్యూరిటీ క్రింద  500 క్రియేట్ చేసి డబ్బు ఇస్తామని అన్నారు.  అలాగే మైనారిటీలకు పూర్తి ప్యాకేజీ ఇస్తామన్నారు.  బడ్జెటులో వీటి నిమిత్తం సొమ్ము కేటాయించే పరిస్థితి ప్రభుత్వానికి ఉందా, అని అడుగుతున్నాను.  పే రివిజన్ కమీషన్ పెడతామని అన్నారు.  దానికి సంబంధించిన సొమ్ము కేటాయించలేదు.  అలాగే డి.ఏ. గురించి చెప్పారు.  దీని విషయం కూడా బడ్జెటులో పెట్టలేదు.   ఈ విధంగా ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చారని తెలియజేస్తున్నాను.  ఫస్ట్ బడ్జెటు వచ్చింది.  ఎందుకు పెట్టలేకపోయారో ఆలోచించాలి.  చెప్పేదానికి, చేసే దానికి పొంతన లేకుండా చేస్తూ మీరు ముందుకు పోతున్నారు. తెలుగుదేశం పార్టీపై ఆస్థులు, అప్పుల శాతం గురించి ప్రతి ఒక్కరూ మాట్లాడారు. వర్షాలు రాకపోవడం వల్ల భూమి విస్తీర్ణం తగ్గిపోతే, తెలుగుదేశం హయాంలో తగ్గిపోయిందన్న విధంగా మాట్లాడారు.  1995లో 17వేల కోట్లు ఉంటే, 50 వేల కోట్ల రూపాయలు 2003కి వచ్చింది.  ఆరేడు వేల కోట్ల రూపాయల అప్పులు పెరిగాయి.  మేము తెచ్చిన డబ్బు రూ.50 వేల కోట్లలో 17,304 ఎక్స్‌ర్నల్ క్రింద ఇచ్చాము.  ఈ రోజు ఎక్స్‌టర్నల్ ఏజన్సీ నుంచి తెస్తే రూ.8611 కోట్లు అప్పు ఉంది.  రూ.6,735 కోట్ల రూపాయలు గ్రాంటుగా తీసుకు వచ్చాము.  తీసుకు వచ్చిన అప్పులో 44శాతం గ్రాంటుగా ఉంది.  ఈ ప్రాజెక్టులన్ని ఉన్నాయి. కొన్ని జరుగుతున్నాయి.  ఇవన్నీ అనుత్పాదక ప్రాజెక్టులైతే మీరు క్యాన్సిల్ చేయండి.  మీ చేతులో అధికారం  ఉంది. ఆ డబ్బు ఉపయోగించవచ్చు.  ఎ.పి. ఎకనమిక్ రీ స్ట్రక్చరింగ్ ప్రాజెక్ట్ క్రింద రూ.3340 కోట్లు ఉంది. ఏ.పి. ఇరిగేషన్ క్రింద రూ 2200 కోట్లు,  కె.సి. కెనాల్ మోడ్రనైజేషన్ క్రింద  రూ.1100 కోట్లు, ఎ.పి. వెల్ ప్రాజక్టు క్రింద రూ.73 కోట్లు, నేషనల్ హైడ్రాలజీ  ప్రాజెక్టు క్రింద రూ.26 కోట్లు, డి.పి.ఇ.పి. క్రింద రూ.1486 కోట్లు, పట్టణ వెలుగు ప్రాజెక్టు  క్రింద రూ.1400 కోట్లు,  పట్టణ వెలుగు ప్రాజెక్టు క్రింద రూ.736 కోట్లు గ్రాంటు వచ్చింది. ఎ.పి. ఫస్ట్ రెఫరల్ హెల్త్ స్కీమ్ క్రింద  608, ఇండియా పాపులేషన్ ప్రాజెక్టు  క్రింద 53, ఎ.పి. స్టేట్ హై వేస్ క్రింద 1845, ఎ.పి. ఎకనామిక్ రీ స్ట్రక్చరింగ్  క్రింద 360, ఏ.పి. హెజార్డ్ మిటిగేషన్ క్రింద 260, జిల్లా ప్రాథమిక విద్య పథకం క్రింద 240,  సాంకేతిక విద్య  క్రింద 99, ఎ.పి. పవర్ రీ స్ట్రక్చరింగ్ ప్రాజెక్టు క్రింద 84, అడవుల సంరక్షణ కోసం ఆరేడు దశల్లో రూ.320 కొట్లు, ఎ.పి. ఫారెస్ట్ ప్రాజెక్టుకి 329 కోట్లు, కమ్యునిటి ఫారెస్ట్ క్రింద రూ.74 కోట్లు, ఏ.పి. హెజార్డ్ మిటిగేషన్ క్రింద 12 కోట్లు రఫ్‌గా.  ఈ ప్రాజెక్టులు మీ దగ్గర ఉన్నాయి.  ఉద్యోగస్థులు , ముఖ్యమంత్రి గారు ఉన్నారు.  మీరు ఎప్పుడైనా రెవ్యూ చేశారా ? ఇవి అనుత్పాదకంగా ఉన్నాయా ? ఉంటే మీరు ఎందుకు క్యాన్సిల్ చేయరు.  ఏదో విమర్శించాలని మీరు మమ్మల్ని విమర్శిస్తున్నారు. మేము డబ్బు ఖర్చు చేశాం, కాబట్టే  పేదరిక నిర్మూలన మీ డాక్యుమెంట్‌లో ఇచ్చారు. పేదరిక నిర్మూలన 1993-94లో గ్రామీణ పేదరికం 15.9శాతం ఉంటే, 1999-2000 సంవత్సరంలో 11.5 అయింది.  38.3 నుంచి టౌన్‌లో 26.6 శాతానికి తగ్గింది. ఇది  ఆల్ ఇండియా లెవల్లో ఉన్న అన్ని ఫిగర్స్ కంటె తక్కువ.  ఇవి మేము తయారు చేసినవి కావు,  ప్లానింగ్ కమీషన్ వారు చెప్పినవని తెలియజేస్తున్నాను.  జనాభా నియంత్రణకి సంబంధించి మీరు ఇచ్చిన ఫిగర్స్ ఉన్నాయి.  1981-91 మధ్య కాలంలో 24 శాతం ఉంటే,  1991-2001లొ 19.86 శాతానికి తగ్గించడం, ఆల్ ఇండియా లెవల్లో 2.5శాతానికి తగ్గితే,  మన దగ్గర 10.3శాతానికి  తగ్గింది.  దూరదృష్టితో మేము ఆలోచించాము.  జనాభా నియంత్రణ చేయాలి.  పేదరికాన్ని పారద్రోలాలి.  అభివృద్ధి కార్యక్రమాలు జరగాలన్న లక్ష్యంతో ఇవి చేశాము.  అక్షరాశ్యత 17 శాతం చేశాము.  తమిళనాడు, కర్నాటక లను చూస్తే గడచిన 10సంవత్సరాల్లో ఎక్కువ  అక్షరాశ్యత సాధించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెపుతున్నాను.  ఈ విషయాలన్ని మీరు మర్చే పోతున్నారు. ఒక నిర్దిష్టమైన ఆలోచన ప్రకారం మేము వెళ్లాము. 2003-04 సంవత్సరానికి 73 శాతం రీచ్ అయ్యాము. 2005 -06 సంవత్సరానికి వంద శాతం రీచ్ కావాలని అనుకొన్నాము.

బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా రూపుమాపాలని అనుకొన్నాము. రాష్ట్రమంతటా చెప్పి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాము. మీరేమి చేస్తున్నారో మీ మనస్సుని అడగండి. ఇటీవల సంఘీ పరిశ్రమలో బాలా కార్మికులు పనిచేస్తున్న సంఘటనని ప్రస్తావిస్తే కనీసం సమాధానం కూడా చెప్పలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. ఇటువంటి అప్పుడు ప్రజల్లో ఎటువంటి సంకేతాలు వెళతాయో ఆలోచించుకోండి. ప్రభుత్వం ఒక డిటర్మినేషన్‌తో పనిచేస్తోందన్న సిగ్నల్ ప్రజలకు ఇవ్వాలి. ఇటువంటి సంఘటనలు జరుగుతున్నప్పుడు, అవి ప్రభుత్వం దృష్టికివస్తే, కఠినంగా వ్యవహరించాలి. అప్పుడే వేరే వారు ఇటువంటి తప్పు చేయడానికి భయపడతారు. మీరు విల్లింగ్ గానో, అన్ విల్లింగానో ఇటువంటి సంఘటనలను కప్పిపుచ్చడానికి ప్రయత్నం చేస్తే చాలా ప్రమాదం వస్తుంది. ఇది మంచిది కాదని తెలియజేస్తున్నాను.

జాతీయ సగటు లిట్రసీ రేటుని చూస్తే, 12.99 మంది అంటే 17 శాతం. ఎన్విరాన్‌మెంట్ గురించి బడ్జెటులోఎక్కడా ప్రస్తావించలేదు. ఎన్విరాన్‌మెంట్‌ని ప్రొటెక్ట్ చేయకపోతే వచ్చే కష్టాలు వర్ణనాతీతం. వర్షాలు పడడం లేదు. అబ్‌నార్మాలిటీస్ వస్తున్నాయి. ఎన్విరాన్‌మెంట్‌ని ప్రొట్టేక్ట్ చేయకపోతే ఏర్పడే పరిస్థితుల గురించి నిపుణులు చెపుతున్నా మీరు పట్టించుకోవడం లేదు. 2001 లో ఫారెస్ట్ రికార్డు ప్రకారం దేశంలో మ్యాగ్జిమం గ్రీన్ కవర్ మనం పెంచుకోగలిగాము. హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ గురించి చెప్పారు. 1981లో మనం 23వ స్థానంలో ఉన్నాము. 2001వ సంవత్సరానికి పదవ స్థానానికి వచ్చాము. ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను. 1997-98, 2001-02 లో 5.32 శాతం స్థూల ఉత్పత్తి, వార్షిక సగటులో పెరుగుదల వచ్చింది. జాతీయ స్థాయిలో 5.46% వచ్చింది. రోశయ్య గారు ఒకేవిధంగా మాట్లాడుతున్నారు. జి.ఎస్.డి.పి.లో పర్‌క్యాపిటా ఇన్‌కం మొదటి నుండి తక్కువ. ఆల్ ఇండియా ఆవరేజీలో కూడా తక్కువగా ఉన్నాము. దీనిని క్రాస్ కావాలని అనేక పథకాలు పెట్టుకొన్నాము. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఇవన్నీ జరిగాయి. ఇవన్నీ మర్చే పోయి వారు ఏదేదో మాట్లాడడం చాలా బాధాకరమని తెలియజేస్తున్నాను. పెరుగుద ల ఆల్ ఇండియా లో నాల్గవ స్థానానికి వచ్చాము. ఒకప్పుడు 9వ స్థానంలో ఉండి మనం ముందుకు రాగలిగాము. 9వ ప్రణాళికలో, మన రాష్ట్రం యొక్క ఆదాయం పెరుగుదలరేటు 3.99 శాతంగా ఉంది. జాతీయ స్థాయిలో 3.61 శాతం ఉంది. 1997-98లో తలసరి ఆదాయం 8214గా ఉంటే, 2001-02వసంవత్సరంలో 10,313కి పెరిగింది. గ్రోత్‌రేటు పదవ స్థానం నుండి నాల్గవ స్థానానికి వచ్చింది. ఈ విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లడానికి మేము ప్రయత్నం చేశాము. ప్రణాళికా సంఘం వారు మేము చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రశంసించారు. ఆల్ ఇండియా లెవల్లో జాతీయ స్థూల ఉత్పత్తిలోనూ మిగతా దాంట్లో సగటున ఋణాలు 49.29 ఉండగా, మనది 28.06గా ఉంది. అక్కడ కూడా జాగ్రత్త తీసుకొన్నాము. 1990-91, 1994-95 సంవత్సరాలతో జి.ఎస్.డి.పి. కంపేర్ చేసుకోవాలి. అది మీరు అధికారంలో ఉన్న సమయం. అప్పుడు 6.10 ఉంది. 1995-96, 2003-2004 సంవత్సరాల్లో 6.49 ఉంది. దీనిని మర్చేపోయి, మీరు ఏది కన్వీనియంట్‌గా ఉంటే, ఆ ఫిగర్స్‌తో కంపేర్ చేసుకొని గొప్పలు చెప్పుకొంటుంటే ప్రజలు నమ్మరని ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను.

బిజినెస్ టుడే సర్వే 1996వ సంవత్సరంలో ఇన్‌వెస్ట్‌మెంట్ అట్రాక్షన్‌లో 22వ స్థానంలో ఉన్నాము. 1999వ సంవత్సరంలో మూడవ స్థానానికి వచ్చాము. 2001వ సంవత్సరంలో రెండవ స్థానానికి వచ్చాము. గుజరాత్ రాష్ట్రం తరువాత భారతదేశంలో ఎక్కువ ఇన్‌వెస్ట్‌మెంట్‌ని అట్రాక్ట్ చేసే స్టేజీకి వచ్చాము.

ఎలక్ట్రిసిటీ క్రిస్టల్ రేటింగ్‌లో మొదటి స్థానానికి మనం వచ్చాము. జన్‌కో, ఆర్.టి.పి .పి. వి.టి.పి.ఎస్., కొత్తగూడెం, ఇవన్ని మనం ఒకటి, రెండు, ముడు స్థానాల్లో ఉన్నాము.

మ. 12.20

ఈ విధంగా అప్పుల్లో కూడా చెప్పాను. ఆడీటేల్స్ కూడా ఉన్నాయి. చాలా డిబేట్ ఉంది. ప్రజలకు వీటి గురించి తెలియజేయాలి . నేను మిమ్మల్ని విమర్శించాలని విమర్శించడం లేదు. వాస్తవాలు మీకు తెలియచేయాలి. అప్పుడే దానిపైన మీరు ఏ విధంగా చేయాలనే ఆలోచన చేస్తారని. ఇంకో ప్రక్కన బడ్జెట్ పెట్టారు. దాని గురించి ఒకసారి ఆలోచించాల్సి ఉంది. ఇప్పుడే అప్పుల్లో ఎక్కడ ఉన్నామన్న విషయం మిత్రులు చెప్పారు. ఆ అప్పులు ఉత్తర ప్రదేశ్‌లో రూ. 87 వేల కోట్లు, పశ్చిమ బెంగాల్‌లో రూ. 62,111 కోట్లు, మహారాష్ట్ర లో రూ. 61,304 కోట్లు, ఆంధ్ర ప్రదేశ్ లో రూ. 50,084 కోట్లు. ఇవన్నీ 2002-03 సంవత్సరానికి. మార్చి 2003 నాటికి. ఇవి వాస్తవమైన ఫిగర్స్. రాష్ట్ర వడ్డీ చెల్లింపులు, రెవిన్యూ వ్యయం నిష్పత్తి చూసినా ఆంధ్ర ప్రదేశ్ 19.3 శాతం, పంజాబ్ 23.4 శాతం, రాజస్థాన్ 24.2 శాతం, తమిళనాడు 25.1 శాతం, వెస్ట్ బెంగాల్ 27.2 శాతం, ఒరిస్సా 29.5 శాతం ఉన్నాయి. అన్ని రాష్ట్రాలూ కలిపి మొత్తం 19.5 శాతం . ఇదేకాకుండా ఎవరు మాట్లాడినా, ఏ రిపోర్టు చెప్పినా, ఆంధ్ర ప్రదేశ్ ఎకానమీ గురించి మాట్లాడుతున్నారు. అందరూ 9 సంవత్సరాలలో రివైవ్ చేయడాకి ప్రయత్నం చేస్తున్నామని చెబుతున్నారు.

Many of these reforms have started to produce encouraging results and the State has begun to bridge wide developmental gap that existed between itself and the three best growing States. During 1990s A.P experienced a 39% increase in literacy rate, 33% increase in credit-output ratio and 32% increase in preparation of birth attended by health professionals and 24% increase in the preparation of population accepted with safe drinking water compared to 17%, 14%, 18% and 10% respectively in the case of fast growing States. A survey by the World Bank and the Confederation of Indian Industries in 2004 held that A.P had third best investment climate among major Indian States behind only Maharastra and Gujarat and ahead of Tamil Nadu. According to one of the Business Today surveys conducted in 1999-2000 among the best States to invest A.P was ranked third compared to 22nd in 1995-96. The State today enjoys one of the highest credit rating among all the Indian States well ahead of both Gujarat and Maharastra. The recently concluded rating of State Electricity Boards utilities place A.P at the top and ahead of both Karnataka and Rajasthan. The State is aiming at the top and for recipients of domestic and foreign investments in India it is only second to Gujarat in terms of investment in projects under implementation. This is the compliment everybody is giving. The special survey of the World Bank..

వరల్డ్ బ్యాంకు గురించి వారందరూ చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్‌కు మేము ఒక ట్రెమెండస్ గుడ్ విల్ తీసుకు వచ్చాము. తాత్కాలికంగా కాకుండా ఈ రాష్ట్ర ప్రయోజనాలను దూరదృష్టిలో పెట్టుకుని ఆచరణ సాధ్యం కానివి , సాధ్యం కానివనే విధంగా ప్రజలకు చెప్పడానికి మేము ప్రయత్నం చేశాము. నూతనంగా పని చేసే సంస్కృతిని తీసుకు రావాలని అనుకున్నాము. అందరూ కలసి పని చేసి, పేదరికాన్ని నిర్మూలించాలని ఒక పద్ధతి ప్రకారం మేము ముందుకు పోయాము. అయితే దీనిలో అనేక ఫ్యాక్టర్స్ వచ్చి పని చేయవచ్చు. ఈ రోజు ప్రపంచం మొత్తంలో ఒక గుడ్ విల్ క్రియేట్ చేసి దానిని డిమోలిష్ చేయాలని మీరు ప్రయత్నం చేస్తున్నారు.

మా మీద కక్షతో మంచిని మీరు డిమాలిష్ చేస్తే మీరు మమ్ములను ఏదో చేయడం అవదు. మొత్తం రాష్ట్రానికి వర్తిస్తుంది. అంటే మీరు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును డెమోలిష్ చేస్తున్నారన్న విషయాన్ని మరచిపోవద్దని ప్రభుత్వానికి నేను తెలియజేస్తున్నాను. మీరు ఊ అన్నా, ఆ .. అన్నా ఇక్కడ వాస్తవాలు వాస్తవాలే. మీరు చెప్పిన హామీలను గురించి మిమ్మల్ని ప్రజలు నిలదీసే పరిస్థితి వస్తుంది. మీరేమీ తొందరపడ వద్దండీ. సత్యనారాయణ రావు గారు మొన్నే ఒప్పుకున్నారు. ఇంకా కొంత టైం ఇవ్వండి. ఏదయితే నేను చెబుతున్నానో అది మంచి ఉద్దేశ్యంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం కోసం చెబుతున్నాను. మీరు అర్థం చేసుకునే పరిస్థితిలో ఉండరు. అయినా చెప్పవలసిన బాధ్యత నాకు ఉంది కాబట్టి చెబుతున్నాను. ఈ ప్రపంచం

మొత్తంలో ఒక బెస్ట్ ఇన్వెస్ట్‌మెంటి క్లైయిమ్స్ కింద ఆంధ్ర ప్రదేశ్‌ను తయారు చేసిన ఘనత తెలుగు దేశం పార్టీకి దక్కింది. దయ చేసి మీరు ఒకసారి ఆలోచించుకోండి. ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకు పోవడం కోసం ఆ రోజున నేను ఒకటే చెప్పాను. మేము మంచిని తప్పకుండా సమర్థిస్తాం . చెడు చేస్తే సమర్థించం . ఇప్పుడు కూడా అదే విధంగా ముందుకు పోతామని మీకు తెలియజేస్తున్నాను.

రోశయ్య గారు ఈ రోజు మీరు బడ్జెట్ లోకి వచ్చారు. ఒకసారి దానిలో, ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ చూస్తే తెలుస్తుంది. రోశయ్య గారు చాలా తెలివితేటలు గల వారు. వారికి వ్యాపారం బాగా తెలుసు. ఆ ఫిగర్స్ ఇక్కడ, ఈ ఫిగర్స్ అక్కడకు మార్చి, అదే విధంగా ఫిగర్స్ జంబ్లింగ్ చేసి ముందుకు పోయే శక్తి సామర్థ్యాలు వారికి ఉన్నాయనుకుంటున్నారు. అవి కొంత వరకు ఏమైనా వుంటే వుండవచ్చు. అసలు సత్తా వుంటే ఏమైనా పనికి వస్తుంది. కానీ ఏమీ లేకుండా ఫిగర్స్‌తో మీరు ముందుకు పోవాలనుకుంటే అది అయ్యే పని కాదు. దానిని గుర్తు పెట్టుకోవలసిందిగా రోశయ్య గారికి చెబుతున్నాను.

మీరు చెప్పిన ఫిగర్స్ చూస్తే ప్లాన్ అండ్ నాన్ ప్లాన్‌లో సంవత్సరంలో రివైజ్డ్ ఎస్టిమేట్ ప్రకారం రూ. 51,010 కోట్లు ఖర్చు పెట్టారు. ఇది రివైజ్డ్ ఎస్టిమేట్. మీరు రూ. 51,242 కోట్లు అన్నారు. దీనిని ఇప్పుడు క్రిటిసైజ్ చేయడం లేదు. నేను ముఖ్యమంత్రిగా 9 సంవత్సరాలు ఉన్నాను. 9 బడ్జెట్స్ పెట్టాను. నాకు కొంత అవగాహన ఉంది. మీరు ఇంకా ట్రైయప్ చేసుకోవాలి. ఏమేమి చేశారో నేను చెబుతున్నాను. ఇంకా ఏ విధంగా మీరు వస్తారో ఆలోచించుకోవాలి. ప్లాన్‌లో ఆర్.ఇ. రూ. 11,279 కోట్లు మీరు పెట్టారు. 2004-05 సంవత్సరంలో రూ. 15,207 కోట్లు . సుమారు ఈ రెండు ఫిగర్స్ చూసుకుంటే రూ. 4,800 కోట్లో లేక 4,700 కోట్లో మీరు దగ్గర దగ్గరగా పెంచారు.

అదే విధంగా నాన్ ప్లాన్ ఫిగర్స్‌ను చూడండి. 2003-04 సంవత్సరం నాన్ ప్లాన్ జన్‌రల్ సర్వీసుల్లో రూ. 28,507 కోట్లు ఆర్.ఇ. ఉంది. రివైజ్డ్ ఎస్టిమేషన్ ప్రకారం . 2004-05 సంవత్సరంలో రూ. 24,017 కోట్లు తగ్గించారు. రూ. 4,500 కోట్లు తగ్గించారు. ఈ రూ. 4,500 కోట్లు జనరల్ సర్వీసులో తగ్గిస్తే ఎలా చేయదలచుకున్నారు? జీతాలు కట్ చేస్తారా? పెన్షన్స్ ఇవ్వరా? లేకపోతే ఆపరేషన్స్ , మెయిన్ట్‌నెన్స్ పూర్తిగా ఆపేస్తారా? ఈ రోజు మీరు కూడా దీని గురించి ఆలోచించాలి.

ఉదా. ఈ బిల్డింగ్ వుంది. దీనిని ప్రతి సంవత్సరం మెయిన్టేన్ చేయాలి. అందుకుగాను దానికి కొంత డబ్బు అవసరం అవుతుంది. అలా కాకుండా మేము బిల్డింగ్ కట్టాము. మెయిన్టేన్ చేయం అంటే దానికి తప్పకుండా బూజు పడుతుంది. అది పనికిరాకుండా పోతుంది. ఉపయోగించుకోవడానికి అవకాశం ఉండదు. మరి మీరు ఏవిధంగా చేయబోతున్నారు? ఎక్కడ తగ్గిస్తున్నారు? మీకు అనుత్పాదక పథకాలు ఏమైనా దొరికాయా? అవి ఏవో చెబితే చాలా సంతోషం . లేదా ఏదో ఇది ఫిగర్ మార్చాము , తర్వాత బారోయింగ్ చేస్తామంటే సరే, అది చెప్పినా సంతోషమే.

అదే విధంగా ఇంకో ప్రక్క రెవిన్యూ రిసీట్స్‌లో రూ. 32,181 కోట్లు చూపించారు. ఆర్.ఇ 2003-04 సంవత్సరంలో రూ. 27,410 కోట్లు . డిఫెరెన్సు రూ. 4,880 కోట్లు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి సెంట్రల్ టాక్స్‌లో చూపించారు. అదీ రూ. 1000 కోట్లు ఎక్కువ చూపించారు. ఇప్పుడు రూ. వేయి కోట్లు సెంటర్ నుంచి ఎక్కువగా రాలేదు. ఈ సారి మీకు ఏమైనా అక్కడ పరపతి ఉంది కాబట్టి టాక్స్ డీవాలిడేషన్ లో కూడా ఎక్స్‌పాన్షన్ తీసుకు వస్తే నేను చెప్పలేను. కానీ లేక పోతే అది సాధ్యం కాదు. ఆ విధంగా ఇచ్చే పరిస్థితి లేదు. ఎందుకంటే ఈ డీవాలిడేషన్ ప్రొసీజరు ప్రకారం జరుగుతుంది తప్ప మీకు కావాలంటే ఇచ్చే పరిస్థితి లేదు.

సేల్స్ టాక్సు చూశాము. రూ. 9513 కోట్ల నుంచి రూ. 11,242 కోట్లకు పెంచారు. రూ. 1700 కోట్లు పెంచారు. అది కూడా వర్షాలు పడితే , లేక బాగా కలెక్షన్స్ వస్తే , వారు డబ్బులు కడితే మేము ఇది కల్పిస్తామని మీరు చెప్పారు. కానీ ఇది అసాధ్యమైన పని. మీరు ఇది కలెక్ట చేయగలిగితే తప్ప సాధ్యం కాదు. మీరు ఇప్పుడు అది కూడా ఫిగర్సు పెట్టుకుంటున్నారు. ఫైనల్ ఫిగర్స్ అయిన తర్వాత మళ్లీ ఏదయినా కట్ అయితే అది ప్రియారిటీని బట్టి సెక్యూరిటీస్ ఉన్నాయో అవన్నీ కట్ అవుతాయి. దానిని కూడా మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. రోశయ్య గారు ఎక్సైజ్లో రూ. 1920 నుంచి రూ. 2,472 కోట్లు అన్నారు. అంటే రూ. 557 కోట్లు పెంచుతామంటున్నారు. అంటే బలవంతంగా ఎవరితో అయినా త్రాగిస్తారా? మీ సిద్ధాంతం ఏమైంది? ఒక పద్ధతి ప్రకారం ఫేజ్డ్ మేనర్లో మద్యపాన నిషేధాన్ని పెడతామని చెప్పి, మీరు ఆదాయాన్ని పెంచే పరిస్థితిలో ఉన్నారు.

మీ అభిప్రాయాలు పేపర్లో కూడా చూశాం . రూ. 500 లేక 600 కోట్లు మీరు కలెక్టు చేసే తీరాలి. ఎలా చేస్తారో తెలియదని మీరు మాట్లాడుతున్నారంటే అర్థం ఏమిటి? నిన్నటి వరకు మీరు ఏమి చేశారు? ఈ రోజు ఏమి చేస్తున్నారు? మీ ఆత్మ 40 రోజులలోనే ఏ విధంగా ఒప్పుకుందో నాకైతే అర్థం కావడం లేదు. లేక పోతే పెట్టరా? ఏమి చేయబోతున్నారు? మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. అదే విధంగా మేము కూడా చేశాం . మిగిలిన చోట్ల పెంచారు. ఒక ప్రక్క రెవిన్యూ అని రూ. 5 వేల కోట్లు చూపిస్తున్నారు. అది అసాధ్యమైన పని. ఇంకొక ప్రక్క మీరిచ్చిన హామీలకు ఎక్కడా డబ్బులు పెట్టలేదు. అవన్నీ ఏం చేస్తారు? దానిని గురించి మీరు చెప్పవలసిన అవసరం ఉంది. ప్రజలు కూడా కొత్తగా ఎలక్షన్స్ అయ్యాయి కాబట్టి ఫ్రెష్ మెమొరీస్లో ఉన్నారు. జ్ఞాపకాలు ఉన్నాయి. మీరు పెడతారా లేక పోతే పని అయిపోయింది కాబట్టి ఇంక వదలి పెడతారా? దానిని మీరు డిసైడ్ చేసుకో వలసిన అవసరం ఉంది.
మ.12.30

అంతేకాకుండా 2,3 నిర్ణయాలు జరిగాయి, మేము గర్వపడుతున్నాము. ఆ రోజుడెట్ స్వాపింగ్ గురించి ఎల్ఐసి దగ్గర డబ్బులు కోసం మేము ముందుకు పోయాము. ఇటీవల కాలంలో రేట్ ఆఫ్ ఇంటరెస్టు తగ్గాయి. రేట్ ఆఫ్ ఇంటరెస్టు తగ్గినప్పుడు ఎక్కడ వడ్డీ రేట్లు ఎక్కువ ఉన్నాయో డెట్ స్వాపింగ్ కోసం పోయాము. మొట్టమొదటిసారిగా 869 కోట్ల రూపాయలు తగ్గించగల్గాము. డెట్ స్వాపింగ్ ద్వారా 637 కోట్ల రూపాయలు నాబార్డుకు తిరిగి పే చేశాము. ట్రాన్సుకో బాండ్సుకు 600 కోట్ల రూపాయలు పే చేశాము. స్మాల్ సేవింగ్సు కు 2,588 కోట్ల రూపాయలు పే చేశాము. గవర్నమెంటు ఆఫ్ ఇండియా బ్లాక్లోన్ 271 కోట్ల రూపాయలు పే చేశాము. అందుకని 2003-04లో 869 కోట్లరూపాయలు తగ్గింది. ఓవర్ఆల్గా వడ్డీ తగ్గే పరిస్థితి తీసుకొచ్చాము. ఎక్కువ వడ్డీ దానికి పే చేసి తక్కువ వడ్డీ ఉన్న చోట తీసుకొనివచ్చాము. ఎల్ఐసిలో ఆ రోజు 2,700 కోట్ల రూపాయలు అడిగాము, అప్పుడు ప్రాసెస్ చేస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 1500 కోట్ల రూపాయలు ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నెగోషియేట్ చేసింది ఏమిలేదని మీకు తెలియచేసుకుంటున్నాను. ఆ డబ్బులు వడ్డీ మాఫీకి ఉపయోగించుకోకుండా ప్రాజెక్ట్సు కోసం, బడ్జెట్కోసం ఉపయోగించుకొనే పరిస్థితి వచ్చింది. ఎ.పి.స్ట్రక్చరల్లోను ఎడ్జస్టుమెంటులో 1440 కోట్ల రూపాయలు వస్తే 45,46 శాతం గ్రాంట్ తీసుకొనివచ్చాము. ఫిసికల్ డెఫిసెట్ మెయిన్టైన్ చేశామని 173 కోట్ల రూపాయలు గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఇచ్చారు. పవర్ సెక్టార్లో చాలా బాగా పనిచేయించామని గవర్నమెంటు ఆఫ్ ఇండియా స్కీమ్ పెడితే 600 కోట్ల రూపాయలు గ్రాంటు వచ్చే పరిస్థితి వచ్చింది. అందులో 265 కోట్ల రూపాయలు ఒక ఇన్స్టాల్మెంటు క్రింద మనకు వచ్చింది. రాష్ట్రాన్ని అన్నీ విధాల ముందుకు తీసుకుకోవాల్సిన అవసరం వున్నది. కొన్ని, కొన్ని నిర్ణయాలు, రిఫార్మ్స్ జరిగాయి, మనకు లాభం వచ్చినప్పుడు పోవాలని, ఆ విధంగా స్ట్రీమ్లైన్ చేశాము. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించామని మీరు కూడా గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుందని రోశయ్యగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ విధంగా మనం చేయగల్గాము. మీరు ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టింది అన్నీ ఉత్పాదక స్కీమ్లు అవి అన్నీ కూడా బ్రంహ్మాండంగా ఉన్నాయని చెప్పారు. మేము అమలు చేసింది అవి అన్నీ కూడా అనుత్పాదక స్కీమ్లు అని చెప్పారు ఎక్కడ ఏ విధంగా మాట్లాడుతున్నారో

మనం అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. వ్యవసాయం గురించి పదే, పదే చెప్పారు. ఈరోజు అగ్రికల్చర్‌కు మీరు ఫ్రీ కరెంటు ఇచ్చారు. ఇంకో ప్రక్క కరెంటు బకాయిలు మాఫీ చేశారు. మేము 9 సంవత్సరాలు ఎలక్ట్రిసిటీ బోర్డును సమర్థవంతంగా నడిపించాము, వనరులు పెంచాము, ఆ విధంగా లో ఓల్టేజిని తగ్గించాము. ఈ రోజు మీరు ఇవ్వగల్గారంటే దానికి ప్రధాన కారణం ఆ రోజు మేము స్ట్రీమ్‌లైన్ చేసి సమర్థవంతంగా మెయిన్‌టైన్ చేశాము, కాబట్టే ఇవ్వగల్గారు.

(అంతరాయం)

లేకపోతే ఈరెండు నెలలలోనే కొలాప్స్ అయ్యే పరిస్థితి తీసుకొచ్చేవారు. ఈ రోజు ఒక్క వ్యవస్థే కాదు, ఈ రోజు ఫైనాన్సు మినిష్టర్‌గా రోశయ్యగారు ఉన్నారు, రికార్డు మీ దగ్గర ఉన్నాయి, మీరు ఒకసారి ఆలోచించుకోవాలి. అన్నీ ఇన్‌స్టూషన్సును స్ట్రీమ్‌లైన్ చేశాము. పబ్లిక్ సెక్టార్‌లో సింగరేణి కాలరీస్ మొదటి ఇన్‌స్టూషన్. పబ్లిక్ డెట్ పాలసీలో ప్రజాధనాన్ని ఏ విధంగా సద్వినియోగం చేయాలని సమర్థవంతంగా నిర్వహించాలని ఆ రోజు ఆలోచించాము. ఈ రోజు ఏ విధంగా చేసిన ఫర్వాలేదు అని మీరు ఆలోచిస్తారు తప్పా ఇంకొకటి కాదు. రోశయ్యగారు 1956 నుంచి 1990 వరకు 4,500 మెగావాట్సు విద్యుత్ ఉత్పత్తి చేశామని గొప్పగా చెప్పారు. మేము 9 సంవత్సరాలలో 4,580 మెగావాట్లు ఉత్పతి చేశాము, ప్రతి సంవత్సరం 510 మెగావాట్లు ఉత్పత్తి చేస్తే అది మీకు కనబడలేదు. 35 సంవత్సరాల ప్రగతి కంటే 9 సంవత్సరాలలో చేసిన ప్రగతే ఎక్కువ వుందనే విషయం మరొకసారి వారు గుర్తుపెట్టుకోవలసిన అవసరం వున్నది. ఎనర్జీ డిపార్టుమెంటుకు 17 వేల కోట్ల రూపాయలు ఇచ్చాము, ఇరిగేషన్‌కు 11 వేల కోట్ల రూపాయలు ఇచ్చాము. ఈ రోజు 35 పైసలు చెబుతున్నారు, కాని 1.60 పైసలు సబ్సిడీ ఇచ్చాము, మీరు 1.70 పైసలు ఇచ్చారు. 1500, 1600 కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం క్రాస్ సబ్సిడీ వ్యవసాయానికి ఇచ్చాము. 2,437 కోట్ల రూపాయలు క్రాస్ సబ్సిడి ఆ రోజు వ్యవసాయానికి ఇచ్చిన విషయాన్ని మర్చిపోలేదని మీకు తెలియచేసుకుంటున్నాను. ఇవి అన్ని నేను చెప్పడం కాదు ఎకనమిక్ సర్వేలో ఉన్నాయి. వ్యవసాయ రంగం పూర్తిగా నష్టపోయిందని మాట్లాడారు. ఉత్పాదకశక్తి తగ్గిపోయింది, ఉత్పత్తి తగ్గిపోయింది, చాలా విషయాలు మాట్లాడారు. ఈ రోజు మొత్తం రాష్ట్రంలో ఎక్కువ ఫుడ్ ప్రొడక్షన్ సాధించింది తెలుగుదేశం పార్టీ హయంలోనే ఉన్నాయి. నేను ఇచ్చిన ఫిగర్సు కాదు ఇవి, అనెక్సర్ 5.9లో ఉన్నాయి. హయస్టు ఫిగర్సు అన్ని 2000-01లో 160.27 లక్షల మెట్రిక్ టన్నులు ఆహారధాన్యాలు ఉత్పత్తి చేశాము. 1998-99 లో 149.05 లక్షల మెట్రిక్ టన్నులు, 2001-02లో148.36 లక్షల మెట్రిక్ టన్నులు, 1999-2000లో 136.07 లక్షల మెట్రిక్ టన్నులు, 1996-97లో 136.81 లక్షల మెట్రిక్ టన్నులు ఏ విధంగా చూసినా ఆహారధాన్యాలు ఎక్కువ ఉత్పత్తి చేసింది తెలుగుదేశం పార్టీ హయాంలోనే, కాంగ్రేస్ పార్టీ హయంలో ఎప్పుడు చేయలేదు ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. ఇరిగేషన్ పెరగలేదని చెప్పారు. పాల ఉత్పత్తి, గుడ్లు, మాంసం ఉత్పత్తి, చేపలు, రొయ్యలు, అగ్రికల్చర్‌లైన్‌లో చాలా ముందుకు తీసుకుపోయాము. ఆ విషయంలో చాలావరకు ఫిగర్సు అన్నీ క్లియర్‌గా ఉన్నాయి. 1994-95లో 4,221 వేల మెట్రిక్ టన్నులు, 2002-03లో 6,583 వేల మెట్రిక్ టన్నులు, ఈ ఫిగర్సు అన్నీ మీరు చెప్పిన దాంట్లో ఉన్నాయి. గుడ్ల ఉత్పత్తి 94-95లో 5,431 మిలియన్సు వుంటే, 2002-03లో14,862 మిలియన్సు అయినాయి. మాంసం 1994లో 102 మెట్రిక్ టన్నులు అయితే 309 మెట్రిక్ టన్నులు అయినది. చేప మరియు రొయ్యలు 1995లో 2,64,921 మెట్రిక్ టన్నులు అయితే 1989లో 2,12,065 మెట్రిక్ టన్నులు, 2002-03లో 8,64 వేల మెట్రిక్ టన్నులకు చేరుకొంది. అగ్రికల్చర్ లైన్ చాలావరకు మేము చేయగల్గాము కొంత కరువు వచ్చింది. లేకపోతే అది కూడా బ్రహ్మాండంగా వుండేది. 5 సంవత్సరాలలో 3 సంవత్సరాలు కరువు వచ్చిందని మీరు ఒప్పుకున్నారు. పదే, పదే మీరు మాట్లాడుతున్నారు స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా తగ్గిపోయిందని, మీరు రాజకీయాల్లో ఉన్నారు, మీకు వాస్తవం తెలుసు. ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం యొక్క కంట్రిబ్యూషన్ ఇండియాలనే కాదు ప్రపంచం మొత్తంలో తగ్గుతావుంది. టూరిజం , సర్వీసెస్, ఇండస్ట్రీస్, ఇవి అన్ని ఎక్కువ వచ్చినప్పుడు కంపారిటివ్ కంట్రిబ్యూషన్ ప్రొడక్షన్ వ్యాల్యు తగ్గే పరిస్థితి వున్నది. ఆంధ్రప్రదేశ్‌లో 1990-91లో 35.6 వుంటే 2000-01లో 29.6కు తగ్గింది. కర్నాటకలో 34.2 నుంచి 27.5కు కేరళలో 30.1 నుంచి 21.2, తమిళనాడులో 18.8 నుంచి 15.7, ఆల్ ఇండియా 31.3 నుంచి 24.9,

మొత్తం ఆల్ ఇండియా చూస్తే 6.4, 1990-2000 మధ్యనే తగ్గితే 6 శాతం మాత్రమే మన దగ్గర వుంది. వాస్తవానికి నా ఫిగర్సు కాదు, పేజి నెం . కావాలంటే రిఫర్‌చేసుకోవచ్చు 391 ఎకనమిక్ పొలిటికల్ వీక్లీ సెప్టెంబరు 13, 2003.
మ.12.40

ఇవి వాస్తవాలు. వీటిని వక్రీకరించి మీరు మాట్లాడుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తి తగ్గిపోయిందని, ఉత్పాదక శక్తి తగ్గిపోయిందని పదేపదే తెలుగుదేశంపార్టీ మీద మీరు మాట్లాడే పరిస్థితికి వస్తున్నారంటే దాన్నిబట్టే అర్థమౌతోంది. 2000–01 సంవత్సరాల్లో అనేక రంగాల్లో మనం ముందున్నాము. వేరుశెనగ 33%, నేషనల్ కంట్రిబ్యూషన్‌లో మనం మొదటి స్థానంలో ఉన్నాము. కోడిగుడ్లు 20%, మొదటి స్థానంలో ఉన్నాము. ప్రత్తి 17%, రెండవ స్థానంలో ఉన్నాము. జీడిపప్పు 19%, రెండవ స్థానంలో ఉన్నాము. వరి విషయంలో 3వ స్థానంలో, ప్రొద్దుతిరుగుడులో 3వ స్థానంలో, ఉల్లిలో 3వ స్థానంలో, పొగాకులో 3వ స్థానంలో, పంటలులో 3వ స్థానంలో, కూరగాయలులో 3వ స్థానంలో ఉన్నాము. మీరు 6% గ్రోత్ రేటు తీసుకువస్తామని మీ బడ్జెట్‌లో పెట్టారు. గత సంవత్సరం 11% నుండి 12% వరకు గ్రోత్ రేటు ఉంది. ఆ విషయం మీరు మరచిపోతున్నారు, అది మీరు గుర్తుపెట్టుకోవాలి. గత సంవత్సరం ధాన్యం 8% పెరిగింది, మొక్కజొన్న 16%, జొన్న 46%, సజ్జ 10%, కందులు 4%, పెసలు 47%, మినుములు 105%, నువ్వులు 52%, ప్రొద్దుతిరుగుడు 12%, ఆముదాలు 55%, ప్రత్తి 60% పెరిగాయి. ఈ విషయాలు మరచిపోయి 5% పెంచుతామనే పరిస్థితికి మీరు వస్తున్నారు. ఈవిధంగా ఉత్పాదకశక్తిని పెంచాము, ఉత్పత్తిని పెంచాము. 7 సంవత్సరాల్లో క్రాప్ హయ్యస్ట్ ప్రొడక్షన్ వచ్చిందంటే అది తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, తెలుగుదేశంపార్టీ హయాంలోనే వచ్చింది తప్ప కాంగ్రెస్ హయాంలో ఎప్పుడూ రాలేదని ఈ సందర్భంగా మరొక్కసారి మీకు గుర్తుచేస్తున్నాను.

మరొక ప్రక్క ఉచిత కరెంట్ కోసం మీరు చెప్పిన లెక్క రూ.432 కోట్లు, విద్యుత్ బకాయిల రద్దుకోసం రూ.1244 కోట్లు, రెండూ కలిపి సుమారు రూ.1700 కోట్లు అవుతుంది. మీరు ఎక్కడా పెట్టలేదు. గతంలో రూ.2096 కోట్లు పెడితే ఈ సంవత్సరం రూ.2,400 కోట్లు మాత్రమే పెట్టారు. తప్పకుండా ఈ రంగం దెబ్బతినే పరిస్థితి వస్తుంది. అది కూడా మీరు గుర్తుపెట్టుకోవాలి. ఆవిధంగా మీరు ఆర్డర్స్ పెట్టారు తప్ప ఇచ్చింది ఎక్కడా లేదని మీకు మనవిచేస్తున్నాను.

మీరు అడిషనల్‌గా ఎన్ని పంపుసెట్లు ఇస్తున్నారో చెప్పాలని అడుగుతున్నాను. ఆరోజు మీరు ఇక్కడ కూర్చున్నప్పుడు కనీసం ఒక లక్ష పంపుసెట్లు ఇవ్వమని మీరు అడిగారు. ఈరోజు అదనంగా ప్రతి ఒక్క సంవత్సరం లక్ష ఇస్తారా, రెండు లక్షలు ఇస్తారా? ఎన్ని పంపుసెట్లు ఇస్తారో చెప్పవలసిన అవసరం ఉందని మీకు మనవిచేస్తున్నాను.

కరువు వచ్చి రైతులంతా చాలా కష్టాల్లో ఉన్నారు. ఇలాంటి సందర్భాల్లో వారికి ఋణ సదుపాయం కల్పించటం చాలా అవసరం. పావలా వడ్డీకే ఋణాలిస్తామని మీరు చెప్పారు. పావలా వడ్డీ పెడతారా? ఎప్పుడు పెడతారో మీరు నిర్దిష్టంగా చెప్పాల్సిన అవసరం ఉన్నది. ప్రైవేట్ మనీ లెండర్స్ విషయంలో మీరొక బిల్లు తీసుకువచ్చారు. మేము కూడా సహకరించి 6 నెలల మారటోరియం పెట్టాము. దాని ప్రభావం ఏమిటో మీ ఎమ్.ఎల్.ఎ.లను ఒక్కసారి అడగండి. ఎక్కడా కూడా ప్రైవేటు వ్యక్తులు డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు. అధ్యక్షా, మీరు ఒక్కటి గుర్తుపెట్టుకోవాలి. మీది కూడా గ్రామీణ ప్రాంతాలు ఎక్కువ ఉన్న నియోజకవర్గం. అటువంటి చోట్ల ఎక్కడా డబ్బు దొరకటంలేదు. అన్నింటికీ వర్తింపుచేశారుగాని మీ చేతుల్లో ఉండే సహకారసంఘాలకు మాత్రం వర్తింపుచేయటంలేదు. వాణిజ్య బ్యాంకులతో మాత్రం మీరు నెగోషియేట్ చేయకండి. అటువంటివేవీ చేయకుండా మీరు ఈ బిల్లు తెచ్చారు. ఈనాడు ఋణాల విషయంలో చాలా గ్యాప్ ఉంది. రూ.11,000 కోట్లు మీరు పెట్టుకున్నారు. ఇది ఓన్లీ టార్గెట్ మాత్రమే. దాంట్లో ఎంతవరకు ఎఛీవ్ చేస్తారో మనం చూడబోతున్నాము. మా లెక్క ప్రకారం రూ.23,000 కోట్లు కావాలి. రూ.12,000 కోట్లు అదనంగా కావాలి. ఇందాక కొంతమంది మాట్లాడినప్పుడు రూ.36,000 కోట్లు అని చెప్పారు. దాని ప్రకారం మిగిలిన డబ్బులు ఏవిధంగా ప్రొవైడ్ చేస్తున్నారు? ఆల్టర్‌నేటివ్ క్రెడిట్ ఏవిధంగా

ఇస్తారు? ఈ విషయమై మీవద్ద ఏదైనా సమాచారం ఉందా? మీరు చెప్పగలరా? గవర్నమెంట్‌కు ముందే చెప్పాము. రైతుమిత్ర సంఘాలు ఉన్నాయి. ఒక్కొక్క సంఘానికి ఒక లక్ష రూపాయలు ఇవ్వండి. ఆ డబ్బును ఉపయోగించుకుని వారు బయటపడే పరిస్థితి వస్తుంది. అలాంటి ఆలోచన ఏమైనా ఉంటే చెప్పమని ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని అడుగుతున్నాను. రాష్ట్రంలో 11వ సెక్షన్‌క్రింద 9 డి.సి.సి.బి.లు ఉన్నాయి. ఈ తొమ్మిది; శ్రీకాకుళం, విజయనగరం, నెల్లూరు, కడప, కర్నూలు, మహబూబ్‌నగర్, మెదక్, కరీంనగర్, వరంగల్ జిల్లాలు. మీరు నాబార్డ్ దగ్గరకు పోయారు. వారు ఒప్పుకున్నారా? డబ్బులు ఇస్తున్నారా? మీరు అనుకున్న రూ.2,200 కోట్లు ఇవ్వగలుగుతున్నారా? ఇచ్చేట్లయితే నిర్దిష్టంగా చెప్పండి. ఈ 9 బ్యాంకులకు కూడా డబ్బులిస్తారో, లేదో చెబితే బాగుంటుంది. లేకపోతే ఒకప్రక్కన ఈ బ్యాంకులన్నీ దివాళా తీయటం, ఇంకొకప్రక్క ప్రైవేటువ్యక్తులు పరపతి ఇవ్వకుండాపోవటం, మరొకప్రక్క వాణిజ్య బ్యాంకులు కూడా ఇవ్వకపోతే మనం అనుకున్న లక్ష్యాలను నెరవేర్చలేము. ఇది మీరు గుర్తుపెట్టుకోవలసినదిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను.

మీరు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాద్వారా ఆర్.బి.ఐ. వద్దకు వెళ్లారు. ప్రిసిడెంట్స్ ఉన్నాయి. 1997-98లో తీవ్ర కరువు వస్తే రిజర్వ్‌బ్యాంక్‌ను ఒప్పించి మొట్టమొదటిసారిగా 2+7 సంవత్సరాలు రీషెడ్యూల్‌మెంట్ చేశాము. ఆవిధంగా 9 సంవత్సరాలు చేశాము. మీరు ఆవిధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను, రిజర్వ్‌బ్యాంక్‌ను ఒప్పిస్తారా? ఏవిధంగా మీరు ముందుకుపోతారో చెప్పవలసిన అవసరం ఉందని మీకు మనవిచేస్తున్నాను. వడ్డీ మాఫీలో మీరు క్రొత్తగా ఇచ్చింది ఏమీ లేదు. ఒకప్పుడు మేము 5.5% ఇచ్చాము. మీరు పోటీ క్రింద 6% ఇస్తామని చెప్పారు. 1979లో 3% ఇచ్చి ఆ తరువాత కాలంలో దానిని కూడా తీసేశారు. ఆవిధంగా మీరు వడ్డీ మాఫీ క్రింద ఇప్పటివరకు ఇచ్చింది రూ.500 కోట్లు. మేము ఉన్నప్పుడు సహాయం చేశాము. మీరు ఇప్పుడు బడ్జెట్‌లో పెట్టలేదు, ఏమాత్రం మాట్లాడటంలేదు. మేము రూ.600 కోట్లతో ఒక స్పెషల్ ప్యాకేజ్ ఇచ్చాము. పాత ఋణాలపైన 6%కు ఇచ్చాము. ఎక్కడైతే కరువు ఉందో అక్కడ వడ్డీ మొత్తం మాఫీ చేశాము. కరువు లేనిచోట్ల 6% చొప్పున రాయితీ ఇచ్చి ఆదుకున్నామని మీకు తెలియచేస్తున్నాను. 2002-03, 2003-04 సంవత్సరాల్లో రాయితీ క్రింద రూ.260 కోట్లు ఇచ్చాము. ఈరోజు మీరు స్పష్టంగా చెప్పండి. రైతులకు ఋణాలు కావాలి, విత్తనాలు కావాలి, క్రిమిసంహారక మందులు కావాలి. ఎక్కడా అడల్ట్రేషన్ లేకుండా చేయవలసిన అవసరం ఉంది. విత్తనాలగురించి ప్రతి ఒక్క జిల్లాలో గొడవలు అవుతున్నాయి. ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. మీకు మాత్రం కనపడని పరిస్థితి ఉంది. మేము చాలాసార్లు మాట్లాడాము. మొన్న ఒకరోజు ఇదే అసెంబ్లీలో ఒక రోజంతా మాట్లాడితే దానికి సరైన సమాధానం ఇవ్వకుండా దాటవేసే పరిస్థితి వచ్చింది. ఆ ప్రయత్నాలు మీరు చూశారు.

రోశయ్యగారు మాట్లాడుతూ వర్షాలు ఆశాజనకంగా ఉంటాయని మాట్లాడారు. రఘువీరారెడ్డిగారు, అగ్రికల్చర్ మినిస్టర్‌గారు మాట్లాడుతూ ఇప్పటికీ వర్షాలు పడలేదని, ఎన్.ఎస్.పి.కి కూడా క్రాప్ హాలిడే ఇవ్వాలని అనుకుంటున్నామని, డెల్టాలకు నీరు వచ్చే పరిస్థితి లేదని, అక్కడ షార్ట్ టర్మ్‌లో వచ్చే వంగడాలను పెట్టుకోమని మాట్లాడారు. ఏది కరెక్ట్? గత సంవత్సరం వర్షాలు పడలేదు. మేము ఉన్నప్పుడు పడలేదు. అప్పుడు మేము చేయగలిగినంత చేశాము. మొన్న మీరు మాట్లాడారు. ఊరుఊరుకు ధర్నాలు చేశారు. కృష్ణా బ్యారేజ్‌వద్ద కృష్ణా జిల్లావారు చేశారు. వారు ఇప్పుడు ఇక్కడే ఉన్నారు. శ్రీశైలంవద్ద ఇంకొంతమంది చేశారు. నాగార్జునసాగర్‌వద్ద ఇంకొంతమంది చేశారు. ఇప్పుడు వారంతా ఎక్కడ ఉన్నారు? రైతులపైన ఆరోజు ప్రేమ ఒలకపోశారు. అటువంటివారు ఇప్పుడు ఎందుకు చేయరని అడుగుతున్నాను.

మొన్న రఘువీరారెడ్డిగారు చెప్పారు. మన ముఖ్యమంత్రిగారు కర్ణాటక ముఖ్యమంత్రిగారితో సంబంధాలు పెట్టుకుని, మాట్లాడి ఆలమట్టినుండి నీరు విడుదలచేసేట్లు చూస్తారని అంటున్నారు. ఈరోజా, రేపా, ఎల్లుండా? ఎప్పుడు వదులుతారు? కృష్ణా డెల్టాకు ఈ నెల మొదటి వారంలోనే నీరు ఇవ్వాలి. అయినప్పటికీ ఇప్పటివరకు నీరు ఇవ్వలేదు. ఒక నిర్దిష్టమైన టైమ్ చెబుతారా? ఇది ఏవిధంగా చేస్తారో చెప్పవలసిన అవసరం ఉన్నది. మేము విత్తనాలు సబ్సిడీపై ఇచ్చాము. గత సంవత్సరం అన్ని

విత్తనాలు ఇచ్చాము. అన్ని విత్తనాలపై 55% సబ్సిడి ఇచ్చాము. ఈరోజు మినిష్టర్‌గారిని, సి.ఎమ్.గారిని నేను ఒక విషయం అడుగుతున్నాను. మీరు వేరుశెనగ, సోయాబీన్ రెండు మాత్రమే చెప్పారు. మిగిలినవన్నీ ఇచ్చే పరిస్థితిలో లేరు. ఇప్పటికైనా మీరు ఆలోచించండి. మొత్తం విత్తనాలను సబ్సిడీ క్రింద ఇవ్వండి. రైతులవద్ద డబ్బులు లేవు. మీరు విధించిన మారటోరియంవల్ల అప్పులు కూడా పుట్టే పరిస్థితి లేదు. ఈనాడు రైతులు చాలా అవస్థలో ఉన్నారు. విత్తనాలు కూడా దొరకకపోతే చాలా ప్రమాదమౌతుంది. ఈ విషయం గుర్తుంచుకోవాలని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. విత్తనాలే కాకుండా రాష్ట్రంలో ఉన్న భూములను సారవంతం చేయవలసిన అవసరం ఉన్నది. మేము జిప్సం ఫ్రీగా ఇచ్చాము, నామినల్‌గా 10%, 20%కు ఇచ్చాము. మైక్రోసల్ఫేట్ కూడా ఇచ్చాము. ఇలాంటివన్నీ ఆలోచించుకుని ఎక్కువ మోతాదులో ఇవ్వగలిగితే, వర్షాలు పడిన తరువాత కొంతవరకైనా పంటలు వస్తాయి. అనంతపురం జిల్లా చూస్తే అక్కడి భూముల్లోని సారం అంతా కొట్టుకుపోయి అవి చాలా భయంకరంగా ఉన్నాయి. వాటిని ఏవిధంగా చేస్తారో ఆలోచించవలసినదిగా నేను మిమ్మల్ని కోరుకుంటున్నాను.

మ.12.50

అధ్యక్షా, ఇంకొక పక్క మీరు గిట్టుబాటు ధరల గురించి పదే పదే చెప్పారు. మేము 1990-91లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రొక్యూర్ చేశాము. 2000-2001లో 71.20 లక్షల మెట్రిక్ టన్నులు ప్రొక్యూర్ చేశాము. 30 లక్షల మెట్రిక్ టన్నుల ప్రొక్యూర్‌మెంటుకు గొడౌన్స్ కూడా కృష్ణా జిల్లాలో 1,04,09 మెట్రిక్ టన్నుల తడిపోయిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం కోసం మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసం వంద కోట్ల రూపాయల కార్పస్ ఫండును ఏర్పాటు చేశాము. ఎంత నష్టమైనా భరించాము. ఇలాంటివి మీరు ఏ విధంగా చేసి ముందుకు పోతారో ఆలోచించుకోవాలి. మీరు ఒక నిర్దిష్టమైన విధానాన్ని పెట్టుకొని ముందుకు పోవాలి. విత్తనాలకు సబ్సిడీలు ఇవ్వడం కాని, క్రిమిసంహారక మందులకు సబ్సిడీలు ఇవ్వడం కాని, లేకపోతే అవసరమైన చోట్ల ఫ్రీగా ఇవ్వడం కాని చేయవలసిన అవసరం ఉంది. మేము అనంతపురం జిల్లాలో వేరుశెనగకు తెగులు వచ్చినప్పుడు పూర్తిగా ఫ్రీగా ఇచ్చాము. అదే విధంగా వరంగల్‌లో కాటన్‌కు ఫ్రీగా ఇచ్చాము. మహబూబ్‌నగర్‌లో కందికి ఫ్రీగా ఇచ్చాము. ఇలాంటివి మీరు కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇంకొక పక్క చూస్తే ఈరోజున రైతుల ఆత్మహత్యలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చిన రోజే చెప్పారు. వారి పాలసీ చాలా స్పష్టంగా ఉందని చెప్పారు. ఈరోజు నుంచి ఆత్మహత్యలు జరగకూడదని, జరగవ ని చెప్పారు. కాని వారు మాట్లాడిన తరువాత ప్రతిరోజూ ఆత్మహత్యలు జరుగుతూనే ఉన్నాయి. నిన్న కూడా 24 మంది చనిపోయారు. ఇప్పటివరకూ 491 మంది చనిపోయారు.

అధ్యక్షా, ఈ రోజు కూడా 16 మంది చనిపోయారు. మొత్తం రాష్ట్రంలో రైతులు కాని, చేనేత కార్మికులు కాని ఆకలి చావుల వల్ల కాని 527 మంది చనిపోయారు. కాని, మీరు సరైన ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రి గారు ఇంకొక పక్క మాట్లాడుతూ, మేము హెల్ప్‌లైన్ పెట్టాము. దానివల్ల ఎవరూ చనిపోవలసిన అవసరం లేదు, మీకు ఏ సహాయం కావలసి వచ్చినా, ఒక ఫోన్ చేస్తే చాలు మా ఆఫీసర్స్ వచ్చి మిమ్మల్ని ఆదుకుంటారని చెప్పారు. మేము కూడా దాన్ని నమ్మాము. ఆయనఇంకొక అడుగు ముందుకు వేసి డెమాన్‌స్ట్రేషన్ కూడా చేశారు. ఒక పాలసీ అనౌన్స్ చేశారు. వారి నియోజక వర్గంలో నారపురెడ్డి అనే రైతుతో ఒక డెమాన్‌స్ట్రేషన్ చేశారు. ఆ డెమాన్‌స్ట్రేషన్‌లో ఆయనకు ఎంత అప్పు ఉందని అడిగి తెలుసుకొని ఆయనను నేరుగా తన ఊరికెళ్లమని చెప్పి ఆర్.డి.ఓ, డి.ఎస్.పి ఆయన అప్పు మొత్తాన్ని చెల్లిస్తారని చెప్పారు. అదేవిధంగా నిన్న కూడా కర్నూలు నుండి ఒకాయన హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసినప్పటికీ ఫలితం లేదు. ఆయన చనిపోయారు. మరి ఆయన బాధ్యత ఎవరు తీసుకుంటారని అడుగుతున్నాను. మీరు చెబుతున్నప్పటికీ ఇవి ఏ విధంగా జరుగుతున్నాయో ఆలోచించవలసిన అవసరం ఉంది. రఘువీరా రెడ్డి గారు డైల్యూట్ చేసి మాట్లాడుతున్నారు. మూడు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. భారతదేశంలో ఆత్మహత్యలు చేసుకున్న మొత్తం రైతులలో 75 శాతం మంది ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే చేసుకున్నారని అన్నారు. దీనికిబేస్ ఏమిటని అడుగుతున్నాను. దేనిని ఆధారం చేసుకొని మాట్లాడుతున్నారని అడుగుతున్నాను? ఈరోజు మీరు అధికారంలోకి వచ్చి యాభై రోజులు అయింది. ఈ 50 రోజులలో ఎంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారో అన్న విషయం మీరు

వెరిఫై చేసుకోవచ్చు. పాత రికార్డ్స్ కూడా మీ దగ్గర ఉన్నాయి కాబట్టి ఆ రికార్డ్స్‌ని వెరిఫై చేసి మీరు తెలుసుకోవచ్చు. కాని మీరు వెరిఫై చేయలేదు. మీరు వెరిఫై చేస్తే 728 మాత్రమే ఉన్నాయని తేలుతుంది. కాని మీరు ఇప్పటివరకు 250 మందిరైతులకు మాత్రమేనష్టపరిహారం పే చేసినట్లు వార్తా పత్రికలలో చదివాము. కాని మీరు చెబుతున్నట్లు మూడు వేల మంది అన్న సంఖ్యను మీ పార్టీ పరంగా దానిని ధృవీకరిస్తారా! అని అడుగుతున్నాను. మూడు వేల మంది అని మీరు ఊహాగానాలు చేశారా? లేక అసత్యాలు చెబుతున్నారా! ఏది కరెక్టు అన్న విషయం ప్రజలకు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, ……

మిస్టర్ స్పీకర్: మినిస్టరు గారు క్లారిఫై చేస్తారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: క్లారిఫికేషన్స్ అవసరం లేదు అధ్యక్షా,

MR. SPEAKER: Don't you need clarification? Not on the subject. He is not on the subject.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఇప్పుడు క్లారిఫికేషన్స్ అవసరం లేదు అధ్యక్షా, మేము అందరు మినిస్టర్లకు కొన్ని సజెషన్స్ ఇస్తున్నాము. కావాలంటే రాసుకోమనండి. ఆ తరువాత రిప్లయ్ ఇవ్వమనండి.

*శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు వారి మాటలను మా నోటితో చెప్పించాలని చూస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రొసీజర్ ఫాలో కావలసిన అవసరం ఉంది. వారు చాలా అంకెలు చెప్పారు. వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా చేశాము, ఏవేవి ఉచితంగా ఇచ్చాము అనే విషయాలను చాలా అథెంటికేటెడ్‌గా చెబుతున్నారు. పొరపాటున ఇంకా ప్రభుత్వంలో ఉన్నామనే భ్రమలో ఉన్నట్లున్నారు. చాలా మంది మిమ్మల్ని పొగిడారట! ఆ పొగిడిన పుస్తకాలు కూడా మీరే చదివారు. కాని, ప్రజలు మిమ్మల్ని ఎందుకు తిరస్కరించారో అది కూడా చెబితే బాగుంటుది. ఆ రోజు మా సి.ఎల్.పి లీడర్ రాజశేఖర రెడ్డి గారు, రోశయ్య గారు మూడు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పినప్పుడు అంత మంది కాదు కేవలం ఇంత మందే అన్న వాస్తవ సంఖ్యను చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారు? ఆ విషయాన్ని అప్పుడు ఎందుకు తొక్కి పెట్టారు? కాని మా ప్రభుత్వానికి అలా దాచుకోవలసిన అవసరం లేదు.అందుకే మేము ఒక కమిటీని వేశాము.మీరు కనీసం గైడ్‌లైన్స్ కూడా ఫార్మ్ చేయలేదు వాటిని నిర్ధారించడానికి. ఒక కమిటీని వేయమంటే నిరాకరించారు. పేపర్లలో వాస్తవాలు వస్తే వాటిని సహించలేకపోయారు. కాని మేము అంతా పారదర్శకంగానే చేస్తున్నాము. మేము ఎటువంటి భేషజాలకు పోవడం లేదు. మా ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయన్న విషయాలు తెలుసుకోవడం కోసం ఒక కమిటీని వేశాము.ఈరోజున మా ప్రభుత్వం ఈ విషయాల గురించి అన్ని వివరాలూ ఎప్పటికప్పుడు తెలుసుకునే ఏర్పాటు చేసింది. ప్రతిరోజు మధ్యానం మూడు గంటలకల్లా ముఖ్యమంత్రి గారి కార్యాలయానికి ఇన్‌ఫర్మేషన్ వస్తున్నది. ఇప్పటివరకు అన్ని జిల్లాల నుండి మొత్తం 123 మంది రైతులు చనిపోయారు. కావాలంటే పేర్లతో సహా చెబుతాము. మాదంతా పారదర్శకంగా ఉంది. ఈరోజు కూడా ఏ ఒక్క రైతుని కోల్పోయినా రాష్ట్రానికి నష్టం జరుగుతుందనే భావిస్తున్నాము. అలా జరగకూడదనేని మా ప్రభుత్వం యొక్క భావన . దీనికి కారకులు ఎవరనే విషయాల జోలికి మేము పోవడం లేదు. పోతే మీరే దెబ్బతింటారు. ఈ లిస్టు కావాలంటే మీకు కూడా ఇస్తాము, మీ పార్టీ తరపున కూడా వెరిఫై చేసుకోవచ్చు. ఈ ఆత్మహత్యలకు సంబంధించిన ప్యాకేజీని మేము అధికారంలోకి వచ్చినప్పటినుండే కాకుండా 1 జూలై 1998 నుండి ఇవ్వదలచుకున్నాము. ఫార్మ్ ఓరియెంటెడ్‌తో ఎవరైతే ఆత్మహత్యలుచేసుకున్నారో, వారందరికీ కూడా ఈ ప్యాకేజ్ వర్తింపచేయడానికి మేము తయారుగా ఉన్నామని మరొకసారి

* An asterisk before the name indicates confirmation by the Member.

తెలియజేస్తున్నాను. ఈ ఫార్మ్ ఓరియంటెడ్ ఆత్మహత్యలగురించి నిర్ధారించడానికి ఆర్.డి.ఒ, డి.ఎస్.పి, ఏ.డి(అగ్రికల్చర్) వీరితో ఒక కమిటీని వేశాము. ఈ కమిటీ తప్పు గా నిర్ధారణ చేసిందని చెబితే we will come out.

మ.1.00

MR. SPEAKER : The Leader of the Opposition was speaking for almost one hour ten minutes and the clarifications will be given later.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, I am on a Point of Order. మధ్య మధ్యలో మంత్రిగారు ఇంటర్‌ఫియర్ కావడం బాగోదు గాని తమరు పర్మిట్ చేశారు కాబట్టి దాని మీద మేము ఏమీ అనడం లేదు. అయితే ఇక్కడ వారి interference వల్ల మాటైము పోతోంది. అందుచేత ఆ టైమును కూడా కౌంట్‌లోకి తీసుకోవలసిందిగా I am bringing this to your kind notice. ఈపార్టీకి ఇంత , ఆ పార్టీకి ఇంత అని మీరు టైము ఫిక్స్ చేశారు కాబట్టి ఇక్కడ వాళ్లు తీసుకున్న పది నిముషాల టైమును వాళ్ల ఎకౌంట్‌లోనే వేస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మేము అనేక కారణాల ఓడిపోయామని ఇదే హౌస్‌లో అనేక సార్లు చెప్పాం . ఇప్పుడు కూడా చెబుతున్నాం. మీరు ప్రజలను మభ్యపెట్టి, అసత్య ప్రచారం చేసి అది చేస్తాం, ఇది చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారు. మీరంటున్న ఒక్క కారణం వల్లకాదు, అనేక కారణాల వల్ల ఓడిపోయామని ఆరోజే చెప్పాను, మొన్న గవర్నర్స్ అడ్రస్ తర్వాత కూడా అదే విషయం చెప్పాను. అప్పుడే బేషరతుగా ఓటమిని ఒప్పుకున్నాం . మీరు ఒకసారి రికార్డు చూస్తే తెలుస్తుంది. ఓడిపోయిన రోజునే ప్రెస్ మీట్‌లో చెప్పాను, ఎక్కడ వున్నా ప్రజలకు మెరుగైన సేవలందిస్తాం . అధికారంలో వున్నపుడు కూడా ప్రజల కోసం కష్టపడి పని చేశాం, ఇప్పుడు ప్రతిపక్షంలో వున్నా అదే విధంగా కష్టపడి పని చేసి మళ్లీ తొందరలో ప్రజాభిమానాన్ని చూరగొంటామని, తప్పకుండా దీన్ని చేసి చూపిస్తామని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు మేము భేషజలాకు పోవడం లేదు, మీరే పోతున్నారు. అధ్యక్షా, ఇంతకుముందు మూడు వందల పేర్లు ఇచ్చాం, కాని పేర్లు ఇవ్వలేదన్నారు. 527 ఆత్మహత్యలు గాని, ఆకలి చావులు గాని వాటికి సంబంధించి పేర్లతో సహా మీకు సమాచారం ఇస్తాను. అవసరమైతే ఒక హౌస్ కమిటి వేయండి, 527 పేర్లను వెరిఫై చేద్దాం, నిజ నిర్ధారణ చేద్దాం . ఊరకే పేర్లు తీసుకుని ఇది ఆత్మహత్య కాదు, ఇది ఆకలి చావు కాదు అనడం కరెక్ట్ కాదు. పేపర్లలో ప్రతి రోజూ చూస్తున్నాం, జిల్లాల వారీగా వెరిఫై చేస్తున్నాం, ఆ లిస్టును మీద్వారా గవర్నమెంటుకు పంపిస్తాను. వాటి మీద చర్యలు తీసుకుంటే తప్పకుండా ప్రభుత్వాన్ని అభినందిస్తాం . అధ్యక్షా, ఈ హౌస్‌లో చూస్తే ప్రభుత్వం 40 పేజీల బడ్జెట్ .......................

(అంతరాయం)

అధ్యక్షా, I am not yielding. రైతులకు విత్తనాలు బ్రహ్మాండంగా ఇస్తున్నామన్నారు. కాని మీరు యాభై శాతం వరకు కూడా ఇవ్వలేకపోయారు. విత్తనాల కొరత తీవ్రంగా వుందని చెప్పినా పట్టించుకోలేదు, విత్తన సేకరణలో 50 శాతం లక్ష్యాన్ని కూడా దాటలేదు. విత్తనాభివృద్ధిలో స్వయంసమృద్ధి సాధించి రైతులను ఆదుకొంటామన్నారు. రాళ్లు రువ్విన రైతులు – అనంతపురంలో విత్తనాల కోసం రైతులు రాస్తారోకో చేశారు. 'అధికారులపై అన్నదాతల కన్నెర్ర, వేరుశనగల విత్తనాల సరఫరాలో జాప్యం, విత్తనాల కోసం రైతులు వీరంగం – వ్యవసాయ అధికారిపై దాడి, ఫర్నీచర్ ధ్వంసం,దగ్ధం, ఖరీఫ్‌లో విత్తనాల కొరత, విత్తనాల కోసం రైతుల ఆగ్రహం, విత్తనాల కోసం వీధికెక్కిన రైతులు ' ఈవిధంగా పేపర్లలో వార్తలు వచ్చాయి. అగ్రికల్చర్ మినిస్టర్ జిల్లాలో, అదే

విధంగా ముఖ్యమంత్రిగారి జిల్లాలో విత్తనాలకు ఇంకా ఎక్కువ డిమాండ్ వుంది. విత్తనాలు ఇవ్వడం కోసం మీరు చేస్తున్న కార్యక్రమాలు చూస్తుంటే, సెంటర్లను తగ్గించి రానురాను విత్తనాలు లేవని బోర్డులు పెట్టే పరిస్థితి వస్తున్నారు. ఇన్ని సంవత్సరాలుగా కరవుతో బాధపడుతున్న రైతుకు కనీసం ఇప్పుడైన సరిపడ విత్తనాలు మీరు ఇవ్వకపోతే వారు తీవ్రంగా నష్టపోతారు. అది గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. ఎంతమేరకు రుణాలు ఇచ్చారంటే మొన్న కూడా మీరు చెప్పలేకపోయారు. ఇప్పటివరకు వ్యవసాయానికి ఎంత రుణం ఇచ్చారో చెప్పమన్నాం . మీరు మొన్న బ్యాంకర్స్‌తో సమావేశమైనపుడు – రుణాలు మాఫీ చేయండి, వడ్డీ మాఫీ చేయండి, లేకపోతే సింపుల్ ఇంట్రస్ట్ పెట్టమని వారిని కోరారు. వాళ్లు ఒక్కటే చెప్పారు, రుణాలు వాయిదా వేయం, వడ్డీ మాఫీ చేయలేమన్నారు. అసరమైతే ఒక ఫండ్‌ను క్రియేట్ చేయండి, ఆవిధంగా ఫండ్ క్రియేట్ చేస్తే దాని మీద మేము యాక్ట్ చేస్తామని సమావేశం జరిగిన మరుసటి రోజే బ్యాంకర్స్ చాలా స్పష్టంగా చెప్పారు. దీని మీద మీరు క్లారిటీ ఇవ్వవలసిన అవసరం వుంది. రుణాలు వాయిదా వేయడం సరికాదని, ఈ మారటోరియం వల్ల చాలా ఇబ్బందులు ఏర్పడతాయని కూడా చెప్పడం వాళ్లు జరిగింది. రైతులకు ఎప్పటికపుడు రుణాలు ఇస్తే గాని ఇది సాధ్యం కాదని తెలియజేసుకుంటున్నాను. నేను చాలా స్పష్టంగా గవర్నమెంటును కోరుతున్నాను. విత్తనా లన్నింటికీ సబ్సిడీ ఇవ్వాలి, రుణాలు అందుబాటులో వుంచాలి, అవసరమైన కల్తీ లేని క్రిమిసంహారక మందులను రైతులకు అందుబాటులో వుంచాలని కోరుతూ , వీటన్నింటిని ప్రభుత్వం చేస్తుందని ఆశిస్తున్నాను.

అధ్యక్షా, మీరు ఒకసారి చూస్తే మేము అధికారంలో వున్న తొమ్మిది సంవత్సరాల కాలంలో ఇరిగేషన్‌కు పెద్ద ఎత్తున రూ. 10286 కోట్లు ఖర్చు పెట్టాం . మమ్ములను క్రిటిసైజ్ చేసే ముందు, మీరు గతంలో అధికారంలో వున్నపుడు ఎంత ఖర్చు పెట్టారో ఒకసారి ఆలోచించుకోవాలి. 1989 – 94 లో మీరు అధికారంలో వున్నారు. ఆ ఐదు సంవత్సరాలలో మీరు రూ. 2400 కోట్లు ఖర్చు చేశారు. అదే మా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్న తొమ్మిది సంవత్సరాల కాలంలో రూ. 10286 కోట్లు ఖర్చు చేసి 12.37 లక్షల ఎకరాలలో అదనంగా ఆయకట్టును తీసుకొచ్చాం . 17.59 లక్షల ఎకరాలను స్థిరీకరణ చేశాం . రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ కేవలం ఫిగర్స్ మాత్రమే చెబుతున్నారన్నారు. అధ్యక్షా, 40 పేజీలలో పది పేజీలను మమ్ములను విమర్శించడానికే మీరు ఉపయోగించుకున్నపుడు ఆ విమర్శలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత మామీద వుంది, దీన్ని రాష్ట్ర ప్రజానీకానికి కూడా చెప్పవలసిన అవసరం వుంది. నేను మిమ్ములను విమర్శించడం లేదు, కొన్ని సజెషన్స్ మాత్రమే ఇస్తున్నాను. కాని మీరు మితిమీరి ఆలోచిస్తున్నారు, విర్రవీగుతున్నారు. సద్విమర్శలను కూడా టేకప్ చేసే పరిస్థితిలో లేరు మీరు, అదే బాధాకరమని తెలియజేసుకుంటున్నాను. వనరులన్నీ మొబలైజ్ చేసి మీరు వదలిపెట్టిన ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేశాం . ఎస్ఆర్ఎస్‌పి – I కి సంబంధించి రూ. 11 వందల కోట్లు ఖర్చు పెట్టాం, వంశధార మొదటి దశ, ప్రియదర్శిని జూరాల మొదలైన వాటన్నింటిని కూడా మేజర్ ప్రాజెక్టుల క్రింద పూర్తి చేశాం . ఎప్పుడో వెంగళరావుగారు ఫౌండేషన్ వేసిన వట్టి వాగు, సాత్నాల, కౌరాసనాల, తాలిపేరు, ఆంధ్రా, వెంగళరాయ సాగర్, చెలిమ వాగు, బుగ్గవంక, వరదరాజుల స్వామి ప్రాజెక్టు, మడ్డువలస, పాల్వాయి పురుషోత్తమరావు ప్రాజెక్టు వీటన్నింటినీ కూడా మేము పూర్తి చేశాం . ఎస్ఆర్ఎస్‌పి – II, వరద కాలువ, పులిచింతల, ఎస్ఆర్‌బిసి మొదలైన వాటికి కేంద్రం నుంచి పర్మిషన్స్ తీసుకొచ్చాం . జంఝావతి , పెద్దగడ్డ రిజర్వాయర్, తోటపల్లి, తారకరామ తీర్థ సాగర్, వంశధార మొదటి, రెండవ దశలు, తాటిపూడి లిఫ్ట్ ఇరిగేషన్, పుష్కర్ లిఫ్ట్ ఇరిగేషన్, గుండ్లకమ్మ రిజర్వాయర్, ఎస్ఎస్ లింక్ కెనాల్, వెలిగొండ ప్రాజెక్టు, పులిచింతల, మోపాడు మొదలైన వాటికి మేమున్నపుడే ఫౌండేషన్ వేశాం . వీటన్నింటికీ క్లియరెన్సెస్ వచ్చాయి, టెండర్స్ పిలిచాం, పనులయ్యే పరిస్థితి వచ్చింది. కల్వకుర్తి, అలీసాగర్, గుత్ప, గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్, బీమా, నెట్టెంపాడు, ఎస్ఆర్ఎస్‌పి – II, వరద కాలువ, ఎస్ఎల్‌బిసి, ఎలిమినేటి మాధవరెడ్డి కెనాల్ మొదలైన వాటిని అప్పుడే చేశాం . ఇవి గాకుండా గురు రాఘవేంద్ర ప్రాజెక్టు పనులు కూడా ప్రారంభ మయ్యాయి. ఎప్పుడో పూర్తి కావలసిన నాగార్జున సాగర్ పనులు ఇప్పటికీ జరుగుతున్నాయి. తెలుగు గంగను ఎప్పుడో 1983 లో ప్రారంభం చేస్తే అది ఇప్పుడు కూడా జరుగుతోంది . మీకంటె నాలుగు రెట్లు మేము ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టాం . ఆ విషయాలను మీరు మరచిపోలేరు, వాస్తవాలు మీదగ్గర వున్నాయి, వాటిని మీరు తెలుసుకునే అవకాశం వుంది. ముందు మూడు సంవత్సరాలలో ప్రాజెక్టులను పూర్తి చేస్తామ

న్నారు, ఇప్పుడు ఐదు సంవత్సరాలకు వచ్చారు. 30 భారీ మరియు మధ్య తరహా ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలంటే రూ. 46 వేల కోట్లు కావాలి. వీటిని ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు, ఈ సంవత్సరం రూ. 2వేల కోట్లు ఎక్కువ పెట్టారు. ప్రతి సంవత్సరం రూ. 9వేల కోట్లు కావాలి, యావరేజ్‌గా ప్రతి సంవత్సరం ఈ విధంగా మీరు రూ. వేల కోట్లు కేటాయిస్తేనే అప్పుడు ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి అయ్యే పరిస్థితి వుంటుంది. ఈ సంవత్సరం రూ. 4204 కోట్లు ఖర్చు పెట్టాలని చెబుతున్నారు . ఐదు సంవత్సరాలలో ఈ ప్రాజెక్టులను ఏవిధంగా పూర్తి చేయగలుగుతారో మీరు ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం వుంది. ఇంకొక వైపు మీరు పెట్టుకున్న ప్రయారిటీస్ చూస్తే, కొన్నింటిని రెండు సంవత్సరాలలో మరికొన్నింటిని ఐదు సంవత్సరాలలో పూర్తి చేయాలని పెట్టుకున్నారు. ఐదు ప్రాజెక్టులను రెండు సంవత్సరాలలో, 18 ప్రాజెక్టులను ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు, వీటిని ఏవిధంగా ప్రయారిటైజ్ చేశారో నాకైతే పూర్తిగా క్లారిటీ రావడం లేదు. కె.సి. కెనాల్ ఆధునీకరణ, ఎఎంఆర్ ప్రాజెక్టు, జంజావతి, చిత్రావతి, ఎస్ఆర్ఎస్‌పి రెండవ దశ ఈ ఐదు ప్రాజెక్టులను ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు . గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. వీటిని ఏవిధంగా చేస్తారు? టెండర్లు పిలిచారా, ఎలా చేస్తారో ఒకసారి ఆలోచించుకో వలసిన అవసరం వుంది. ఈరోజు తెలుగు గంగకు రూ. 1200 కోట్లు కావాలి, ఇంకొక వైపు చూస్తే ఈ సంవత్సరం బడ్జెటులో రెడు సంవత్సరాలలో పూర్తి చేస్తామని రూ. 200 కోట్లు పెట్టారు. 200 కోట్లు x 2 వేసు కున్నా రూ. 400 కోట్లు మాత్రమే అవుతోంది.

మ.1.10

ప్రాజెక్టులు పూర్తి కావాలంటే రు.1200కోట్లు కావాలి. పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రు.344కోట్లు అవసరమైతే, మీరు బడ్జెట్‌లో రు .44కోట్లు పెట్టి రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. బడ్జెట్‌లో చాలా తక్కువ డబ్బులు పెట్టారు. ఆ విధంగా కొన్ని ఎక్కువ డబ్బులు బడ్జెట్‌లో పెట్టినా మీరు చేసిన వాగ్ధానాలు నెరవేరే పరిస్థితి లేదు. అనుకున్న రీతిలో ప్రాజెక్ట్సు పూర్తి అయ్యే పరిస్థితి లేదు. వంశధార స్టేజ్-2కి రు.123కోట్లు అవసరమైతే బడ్జెట్‌లో రు.73కోట్లు, తాటిపూడి లిఫ్ట్ ఇరిగేషన్‌కు రు.355 కోట్లు అవసరమైతే రు.30కోట్లు మాత్రమే బడ్జెట్‌లో ఎలకేట్ చేసి రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. అదే మాదిరిగా గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్, అల్లీసాగర్, గుత్ప ప్రాజెక్టులకు రు.1200 కోట్లు అవసరమైతే రు.520 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో ఎలకేట్ చేశారు. ఈ విధంగా కొన్నిటికి ఎలకేషన్స్ తక్కువగా ఉన్నాయి. మీరు ప్రాజెక్టులు పూర్తి చేస్తే మేము కూడా సహకరిస్తాము. ప్రియారిటీస్ చాలా ముఖ్యం . ఎస్.ఆర్.బి.సి.ని రు.900 కోట్లు ఖర్చు పెట్టి కంప్లీట్ చేశాము. పోయిన సంవత్సరం నీళ్లు ఇవ్వవలసింది. కాని నీళ్లు లేవు. ఈ సంవత్సరం కూడా .........

(అంతరాయం)

ఇప్పుడు ఇస్తారు కదా చూద్దాము. కృష్ణా, డెల్టా, ఎన్.ఎస్.పి. పరివాహకంలోని ఎం.ఎల్.ఏలు కూడా ఇక్కడే ఉన్నారు. కెసి కెనాల్ మాడర్నైజేషన్ మొత్తం డబ్బులు ఖర్చు పెట్టి రెడీ అవుతుంది. ఈ రోజు వాటికి నీళ్లు ఇవ్వమనండి. మీ మంత్రులు ఇక్కడే ఉన్నారు. మేము స్వాగతిస్తాము. వారిని నీళ్లు ఇవ్వమనండి. అభినందిస్తాము. ఆ విధంగా మీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా ..........

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి : శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు ఎవరు కట్టారు?

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : అన్నీ మేమే కట్టామని చెప్పడం మీకు అలవాటు. ఆ అలవాటు మీకే ఉంది. ప్రాజెక్ట్సు ఎంత ముఖ్యమో నీళ్లు అంతే ముఖ్యము. ప్రతిపక్ష నాయకుడిగా రాజశేఖర్ రెడ్డిగారు ఉన్నప్పుడు కర్నాటకతో , మహారాష్ట్రతో చర్చల ద్వారా నీళ్లు సెటిల్ చేసుకోవాలని అన్నారు. మరల రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యాక ఇది ట్రిబ్యునల్‌కు

పోతుంది, సాధ్యం కాదనే పరిస్థితికి వచ్చారు. కర్నాటకలో, మహారాష్ట్రలో, కేంద్రంలో మీ ప్రభుత్వమే ఉంది. ఇక్కడ కూడా మీరే ఉన్నారు. ప్రాజెక్టులకు నీటి వనరులను సాధించి పెడితే రాష్ట్ర ప్రజానీకం మిమ్ములను అభినందిస్తుంది. దానికి సంబంధించి చొరవ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. నీళ్లు రాకుండా ప్రాజెక్టులు కట్టినా డబ్బు వృధా అవుతుంది. నీళ్లు తెప్పిస్తే మీకు పూర్తిగా సహకరిస్తాము. మీరు అప్పుడైతే ఢిల్లీకి రమ్మంటే కూడా రాలేదు. కాని మేము మాత్రం మీరు రమ్మంటే ఢిల్లీకి వస్తాము, కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు కూడా వస్తాము. మా వైపు నుండి పూర్తి సహకారం ఉంటుందని తెలియ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడుగారు ఈ రోజు నాన్ అఫిషియల్ డే. It is now 1.15 p.m., and today non official resolution has to be moved. Do you like to continue your speech? ఐదు లేక పది నిమిషాలలో పూర్తి చేస్తామంటే సరే. లేదంటే వాళ్లు పూర్తి చేస్తారు. మీరు పూర్తి చేయండి. In the last five minutes I will ask the concerned Member to move the resolution so that he can complete it.

శ్రీ ఎన్.నర్సింహయ్య : వర ల్డ్ బ్యాంకు ..........

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నేను ఇచ్చేవి సజేషన్స్. వరల్డ్ బ్యాంకు అవసరం లేదు. నర్సింహయ్యగారూ, ముందు ఎలా ఉండే వాడివి, ఇప్పుడెలా మారిపోయావు. నాకు తెలుసు హానీమూన్ నాలుగు నెలలే. అనవసరంగా హానీమూన్ పీరియడ్‌లో ఉత్సాహం మంచిదే కాని, ఉత్సాహం ఎక్కువైతే సమస్యలు వస్తాయి.

శ్రీ ఎన్.నర్సింహయ్య: మాకు హానీమూన్ ఎప్పుడూ లేదు. అన్నీ మీకే.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : రిఫార్మ్స్ వచ్చినపుడు బలహీన వర్గాలను ఆదుకోవలసిన అవసరం ఉంది. ఈ బడ్జెట్‌లో పేద వారికి పూర్తిగా అన్యాయం చేసే పరిస్థితి ఉంది. మీరు ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పిన దానికి విరుద్ధంగా చేశారు. సోషల్ వెల్ఫేర్‌లో రు.1209 కోట్లు ఆర్ఇలో ఖర్చు పెడితే, రు.1197 కోట్లు మాత్రమే కేటాయించారు. దానికంటె తక్కువ ఉంది. సోషల్ వెల్ఫేర్ బాగా తగ్గించారు. ఎస్‌సిల కోసం పూర్తిగా తగ్గించడం జరిగింది. బ్యాక్‌లాగ్ పోస్టులను మేము పూర్తి చేశాము. మీరు యాభై వేల నుండి డెబ్బై వేల బ్యాక్‌లాగ్ పోస్టులు ఇస్తామన్నారు. ఎప్పటి లోగా పూర్తి చేస్తారు? ఒక నిర్ధిష్టమైన సమయం ఇస్తారా? మేము ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్ పెట్టాము. మీరు ప్రయివేటు రంగంలో రిజర్వేషన్స్ పెడతామని అన్నారు. అది ఏ స్థాయిలో ఉందో చెప్పాలని కోరుతున్నాను. 294 రెసిడెన్షియల్ స్కూల్సులో 95 శాతం రిజల్ట్సు వచ్చాయి. అదే విధంగా హాస్టల్సులో కూడా 267518 మంది ఉన్నారు. అక్కడ 85 శాతం రిజల్ట్సు వచ్చాయి. వారు బ్రహ్మాండంగా చదువుకుంటున్నారు. రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల కోసం పూర్తిగా రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టాలని, మంచి చదువు కల్పించాలని , మానవ వనరులు అభివృద్ధి చేయాలని ఆ రోజు అనుకోవడం జరిగింది. బడ్జెట్‌లో వాటి గురించి తెలపలేదు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి ప్రయివేటు కాలేజీలో చదువుకున్నా స్కాలర్ షిప్స్ ఇచ్చాము. ఏ విధముగా చెబుతున్నారు. ఎంతవరకు పెట్టారు. మీరు పెట్టిన అమౌంట్ ప్రస్తుతం ఉండే ఎక్స్పెండిచర్‌కు సరిపోయే పరిస్థితి లేదు. అది ఆలోచించాలి. షెడ్యూల్డ్ కులాల వారి కోసం, పేద వారందరికి ఇంటి జాగాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇంటి జాగాల కోసం ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. టిఆర్ఎస్, కాంగ్రెస్ వారు కలిసి నిన్నటి నుండి కోయిలిషన్ గవర్నమెంట్ ఏర్పాటు చేసుకున్నారు. మీ ఎజెండా, మేనిఫెస్టో మీకుంది. టిఆర్ఎస్ వారికి మేనిఫెస్టో ఉంది. జి.ఒ. 610 వల్ల యాభై వేల మందికి ఉద్యోగాలు ఇప్పిస్తామని అన్నారు. పేదవారికి, ఎస్‌సిలకు మూడెకరాల భూమి కొనిస్తామని, ప్రాజెక్ట్సుకు టాప్ ప్రియారిటీ పెట్టి కంప్లీట్ చేస్తామని అన్నారు.టిఆర్ఎస్ ఆ విషయం ఇప్పుడు ఆలోచించడం లేదు. వారంతా మంత్రి పదవులలో చాలా బిజీగా ఉన్నారు. మూడెకరాల భూమి కొనివ్వాలంటే ఎంత డబ్బు కావాలి? పదవులలో చేరకముందు నాయిని నర్సింహారెడ్డి వాళ్లు అడిగే వారు. కాని ఇప్పుడు మంత్రి పదవులొచ్చాక పూర్తిగా

మాట్లాడే అవకాశాన్ని వదులుకున్నట్టున్నారు.. వాళ్ల ఎమ్ఎల్ఎలున్నారు. వారేదైనా మాట్లాడుతారు. ఈ రోజు కాంగ్రెసు పార్టీ, టిఆర్ఎస్ కామన్ ఎజెండా ఉందా? ఉమ్మడి కార్యక్రమం ఉందా? కాంగ్రెస్ మానిఫెస్టో ఇంప్లిమెంట్ చేస్తారా? లేక టిఆర్ఎస్ మేనిఫెస్టో ఇంప్లిమెంట్ చేస్తారా? చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారికి తెలంగాణా మీద చాలా ప్రేమ పుట్టుకొస్తుంది. ఎక్కడి నుండి వస్తుందో అర్థం కావడం లేదు. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం వస్తే చేస్తామని చెప్పాము. ఆ మాట మీద నిలబడి ఉన్నాము.
మ.1.20

తెలంగాణా పుణ్యామా అని మీకు పదవులు వచ్చాయని మీరే ఒప్పుకుంటున్నప్పుడు, తెలంగాణా వస్తే అభివృద్ధి జరుగుతుందా? మీరు బాగుపడ్డారు కాని ప్రజలను మాత్రం మర్చిపోయారు. దానిని గుర్తుపెట్టుకోవలసిన అవసరమున్నది అధ్యక్షా. నేను అడుగుతున్నదేమిటంటే మీ పదవుల కంటె ఇక్కడ వున్నటువంటి అజెండా ప్రకారం మీరుంటే ప్రజలు అభినందిస్తారు, కాని మీరు ప్రజలను మర్చిపోయారు.

(INTERRUPTIONS FROM SRI N. NARASIMHA REDDY)

వాళ్లు గవర్నమెంట్‌లో వున్నారు. వాళ్లు తరువాత చెప్పవచ్చు.

మిస్టర్ స్పీకర్ ః వాళ్లపైన పర్సనల్‌గా వచ్చారు కాబట్టి వాళ్లు మాట్లాడతామని అంటున్నారు. He wants to set the records straight.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ః అధ్యక్షా, నేను పర్సనల్‌గా కాదు, మ్యానిఫెస్టో అడిగాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER : He is on a point of order.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి ః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎం.ఎల్.ఏ.,లు, ఎక్స్-ఎం.ఎల్.ఏ.,లు. వీళ్లు టిక్కెట్స్ ఇచ్చి నిలబెట్టిన అభ్యర్థులందరూ కూడా ఈనాడు చంద్రబాబునాయుడుకు వ్యతిరేకంగా తెలుగుదేశం తెలంగాణా వాషవుట్ అవుతుందని బెంబేలెత్తుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ః అధ్యక్షా, ఎవరు వాషవుట్ అవుతారో ప్రజలే నిర్ణయిస్తారు. తొందర పడవద్దు. తెలంగాణా రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీల చెలిమి ఇప్పుడిప్పుడే ప్రారంభమయింది. మీరు చేసే ప్రజా వ్యతిరేక విధానాల వల్ల మీరు వాషవుట్ అవుతారు తప్ప తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ వాషవుట్ కాదని మీరే చూడబోతున్నారు. మేము చేసి చూపిస్తాము. ఏదో పది మందిని పోగుజేసుకొని ఆనందపడిపోయి గొప్పనుకుంటే మాత్రం అది కరెక్ట్ కాదు. ఎవరెవరు ప్రజల కోసం పనిచేశారో ప్రజలే నిర్ణయిస్తారు, త్వరలో మీరది చూడబోతున్నారు.

గిరిజనుల కోసం చేపట్టిన కార్యక్రమాలను బడ్జెల్‌లో చూపించారు కాని వాటిని కూడా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులలో చూపించడం జరిగింది. ఆ విధంగా మనం ఆలోచించినట్లయితే గిరిజనుల ఆరోగ్యం కోసం, ఎకనామిక్ యాక్టివిటీ కొరకు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కొరకు ఎక్కువ పెట్టవలసిన అవసరముంది. ఈ ప్రభుత్వం పూర్తిగా వెనుకబడిన వర్గాల వారిని విస్మరించింది.

మేము 308 కోట్ల రూపాయలు రివైజ్‌డు ఎస్టిమేట్‌లో పెడితే మీరు కేటాయించింది కేవలం 266 కోట్ల రూపాయలు మాత్రమే. దీనిని బట్టి చూసినట్లయితే వెనుకబడినవర్గాల వారి కోసం మేము పెద్దయెత్తున కార్యక్రమాలను చేయడం జరిగింది. వారి వృత్తి నైపుణ్యం కొరకు, ఆధునిక పనిముట్ల కొరకు, ఉపాధికల్పన కొరకు చాలా కార్యక్రమాలను చేయడం జరిగింది. మీరు వారిని పూర్తిగా మర్చిపోయే పరిస్థితి వచ్చింది. గొర్రెల పెంపకందార్లుగాని, పాడి పశువుల కోసం, చేనేత కార్మికులు, గీత కార్మికులు, వడ్డెరలు, నాయి బ్రాహ్మణులు, మత్స్యకారులు, వడ్రంగి, రజకులు, మేదర్లు మొదలగు వారిని పూర్తిగా మర్చిపోయి నిర్లక్ష్యం చేశారు. అంతేకాకుండా తెలగ, కాపు, వడ్డెర, బలిజ వీరందరినీ మీరు బి.సి.,లలో చేర్చుతామని వాగ్దానం చేశారు. ఎన్నికలు అయిపోయినవి కాబట్టి పూర్తిగా మర్చిపోయే పరిస్థితి వచ్చిందని ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. తప్పకుండా మీరు బడ్జెట్ పెంచవలసిన అవసరముంది. వెనుకబడిన వర్గాలు 50 శాతం వున్నారు. అలాంటివారికి బడ్జెట్ తగ్గించి, గత సంవత్సరంలో కేటాయించినంత మొత్తం కూడా కేటాయించకపోవడం చాలా బాధాకరంగా వుందని మీకు మనవిచేస్తున్నాను. దీనినిబట్టి చూస్తే కాంగ్రెస్ పార్టీ వారికి వెనుకబడిన వర్గాల వారిపైన కోపం, కక్ష వున్నట్లుంది. అందుకనే బడ్జెట్ తగ్గించారు. ఆ విధంగా తగ్గించడానికి కారణం వెనుకబడిన వర్గాలవారు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీతో వుండడం వలన, మీరు కావాలని వారిపై కక్ష కట్టి బడ్జెట్ తగ్గించారని నేను అడుగుతున్నాను. అందరికీ అటూ, ఇటూ పెట్టి వెనుకబడిన వర్గాలకు మాత్రం పూర్తిగా తగ్గించారు. దానికి ఈ ప్రభుత్వం కారణం చెప్పవలసిన అవసరముందని డిమాండ్ చేస్తున్నాను.

SRI J. RAM MOHAN RAO: Speaker sir, I am on a point of order.

SRI N. CHANDRABABU NAIDU: I am not yielding.

MR. SPEAKER : He is on a point of order.

శ్రీ జె. రామ్మోహనరావు : అధ్యక్షా, కాపు, బలిజ, వడ్డెర, వెనుకబడిన వర్గాలకు కేటాయించిన బడ్జెట్ గురించి చెప్పారు. దానికి సంబంధించి ఒక్క మాట మాట్లాడదలచుకున్నాను. పేద విద్యార్థులకు రెండు కోట్ల రూపాయలు కేటాయించడం కోసం కాపు శాసనసభ్యులందరి సంతకాలు తీసుకొని చంద్రబాబునాయుడిగారి దగ్గరకు మూడుసార్లు తిరిగాము. గతంలో ముద్రగడ పద్మనాభంగారు నిరాహారదీక్ష చేసినప్పుడు అప్పటి ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ మేరకు, యూనివర్సిటీ విద్యార్థుల కొరకు డబ్బు రిలీజ్ చేయమని వారి దగ్గరకు వెళితే ఈ పెద్ద మనిషి రవ్వంత కూడా స్పందించలేదు. ఈ రోజున కాపు, వడ్డెర అని గొడవ ఎత్తుతున్నారు. ఎంత అందంగా మాట్లాడుతున్నారో అర్థమవుతుంది. ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయలేదు. బి.సి.,లందరూ మీతో వుంటారని మీరనుకుంటున్నారేమో? బి.సి.,లలో ఎక్కువ శాతం మంది కాంగ్రెస్ పార్టీకే ఓట్లు వేశారు. వారందరూ మాతోనే వున్నారు, మీతో లేరని ఈరోజునైనా రుజువు చేస్తాము, కావాలంటే రోడ్డుమీదకు రండి.

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, అది పాయింట్ ఆఫ్ ఆర్డరా లేక అన్‌నెస్సరీ ఇంటరప్షనా అనేది మీరు నిర్ణయించాలి. మీరు వారిపట్ల చాలా లిబరల్‌గా వున్న విషయం నేను చూస్తూనే వున్నాను. మాపట్ల కూడా అదే విధంగా వుండాలని మేము కోరుతున్నాము.

MR. SPEAKER : I am allowing the House to settle down.

(శ్రీ ఎన్.నరసింహయ్య నుండి అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : స్పీకరు గారు ఎప్పుడూ లెఫ్ట్‌కే చూడాలి గాని రైట్‌కి చూస్తే ప్రమాదమొస్తుంది. దయచేసి ఇటు చూడమని మరొక్కసారి కోరుతున్నాను. మేము లెఫ్ట్‌లోనే వున్నాము. ప్రతిపక్షాలన్నీ లెఫ్ట్‌లోనే వున్నాయి. మీరు కూడా సంతోషిస్తారని నేను ఆశిస్తున్నాను. వెనుకబడిన వర్గాల వారందరూ మాతో వున్నందున మేము బడ్జెట్ తగ్గించామని, మాకు వారిపైన కక్ష వుందని రామ్మోహన్ రావు గారు అన్నారు. చాలా సంతోషం. మీకు వారిపైన ఏమాత్రం అభిమానమున్నా బడ్జెట్ పెంచండి. మాటలలో కాదు, చేతలలో చూపించండి. వెనుకబడిన వర్గాల వారందరూ అభిమానిస్తారు. మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోతే వారు మిమ్ములను అప్రిషియేట్ చేసే పరిస్థితి వుండదు. దానిని గుర్తుపెట్టుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

మైనారిటీ వర్గాలకు గతంలో మేము 2003-04 సంవత్సరంలో 38 కోట్ల రూపాయిలు కేటాయించి, 64.9 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. ఈసారి ప్రభుత్వం మాత్రం 39 కోట్లు మాత్రమే కేటాయించారు. ఎలక్షన్ మ్యానిఫెస్టోలో స్పెషల్ ప్యాకేజీ అన్నారు. బడ్జెట్‌లో ఎటువంటి ప్యాకేజీ లేదు. పూర్తిగా విస్మరించారు. అన్యాయం చేశారు. కనీసం ఇప్పుడైనా ప్రభుత్వం గుర్తించి మైనారిటీ వర్గాలకు ప్రకటించిన స్పెషల్ ప్యాకేజీని ఇవ్వాలి. నేను చెప్పిన మైనారిటీలలో పేదవారు వున్నారు. వారు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా చాలా వెనుకబడి వున్నారు. వారిని ఆదుకోవాలంటే ఎక్కువ బడ్జెట్ ఇచ్చి, వారికి నమ్మకం కలిగించవలసిన అవసరముంది. మేము వున్నప్పుడు అనేక కార్యక్రమాలను చేశాము. షాదీఖానాలకు, చర్చిలకు డబ్బులు ఇచ్చాము. హజ్ హౌస్‌లను కట్టించాము. మాకంటె మీరు ఎక్కువ చేయగలిగితే చాలా సంతోషం. రిజర్వేషన్‌లో 5 శాతం ఇస్తామని మీరన్నారు కాని గవర్నర్ అడ్రస్‌లో కాని, ఎక్కడా కనబడలేదు. దానిని స్పష్టీకరించవలసిన అవసరమున్నది. దానిని కూడా ఏమైనా విత్‌డ్రా చేసుకున్నారా, ఇస్తున్నారా? అది కూడా చెబుతారని ఆశిస్తున్నాను.

రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు వున్నారు. వారిని ఒక ఉద్యమస్ఫూర్తితో ముందుకు తీసుకువచ్చి, ఉపాధిని కల్పించాము. స్వయంఉపాధితో ముందుకు తీసుకుపోయాము. సేవింగ్స్‌ను బాగా ఇంప్రూవ్ చేశాము. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వారిని పైకి తేవడానికి అనేక కార్యక్రమాలు చేసి 2003-04లో పెద్దయెత్తున డబ్బులు కేటాయిస్తే, మీరు 213 కోట్ల రూపాయలకు తగ్గించారు.

ఆధారం లేని మహిళలకు 20 కిలోల బియ్యం ఇస్తామని అన్నారు. ఇంకొక ప్రక్కన బెల్ట్ షాపులు ఇస్తామని అంటున్నారు. మద్యపాన నిషేధం పెడతామని అన్నారు. 6 నెలల్లో డ్వాక్రా సంఘాలందరికీ రివాల్వింగ్ ఫండ్ ఇస్తామని అన్నారు. నాలుగణాల వడ్డీకి డబ్బులిస్తామని అన్నారు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో రిఫ్లెక్ట్ కాలేదు. వాటిని మీరు గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. మీరు ఏవైతే చెప్పారో, ఆ మాటలన్నింటినీ నిలబెట్టుకోవలసిన అవసరమున్నదని చెబుతూ, ఆ విధంగా ముందుకు రావలసినదిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1995-2004 సంవత్సరాల మధ్య కాలంలో 26 లక్షల ఇండ్లు కట్టించాము. 5 సంవత్సరాల కాలంలో మీరు కట్టింది 10 లక్షల ఇండ్లు మాత్రమే. మేము శాంక్షన్ చేసిన వాటిలో దాదాపు 3,045 ఇండ్లను క్యాన్సిల్ చేసి రెండు లక్షల 50 వేల ఇండ్లను కలిపి 6 లక్షలకు వచ్చారు. 8 లక్షల ఇండ్లు కడతామని మీరు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో చెప్పారు. వాటిని వెంటనే ప్రారంభించండి. ఆ విధంగా మీరు కట్టగలిగితే పేదవారు బాగుపడతారు. రాష్ట్రంలో ఇంకా 40 లక్షల ఇండ్లు కావాలని అంచనా వేసినా, దానికంటె ఎక్కువగా కావలసి వున్నాయి. 5 సంవత్సరాలలో ప్రతి ఒక్కరికీ ఇండ్లు ఇప్పిస్తామని చెప్పారు. దానిని మీరు కాపాడుకోవలసిందిగా నేను మరొక్కసారి కోరుకుంటున్నాను.

మ.1.30

దాన్ని మీరు కాపాడుకొనవలసిందిగా మరొకసారి కోరుకుంటున్నాను.

పెన్షన్స్ విషయం మీరు ఒకసారి ఆలోచించండి. పేదలు, అందులోను ముసలివారిని, వితంతువులను మీరు ఎన్నో మాయ మాటలతో మభ్యపెట్టారు. నెలకు రు. 225 చొప్పున వారికి యిస్తామని అన్నారు. రాష్ట్రంలో మొత్తం 20 లక్షలమంది యిటువంటి పెన్షనర్స్ వున్నారు. 20 లక్షల కుటుంబాలకు రు. 225 చొప్పున నెలకు యిస్తామని చెప్పి, ఓట్లు వేయించుకుంటూనే మర్చిపోవడమనేది చాలా దారణమనే విషయం తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, దీనికొరకు రు. 138 కోట్లు పెట్టారు. కానీ మొత్తం కావలసింది దగ్గర దగ్గర రు. 500 కోట్లు. కావలసిన మొత్తం కేటాయించండి. మీరు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోండి. అప్పుడు అందరూ మిమ్మల్ని అభినందిస్తారు. వృద్ధులకు సంబంధించి అసత్య ప్రచారం చేసి, హామీలు యిచ్చారు. వారు యింకా పరుషంగా చెబుతున్నారు. వారి వ్యధను మీరు చూరగొనకూడదని చెబుతున్నాను.

ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి, మనం మంచి ప్రజా పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేశాము. ఈనాడు బడ్జెట్‌లో దీనికోసం కేవలం రు. 500 కోట్లు పెట్టారు. 35 లక్షల రేషన్ కార్డులను యిచ్చాము. మీరు తెలుగుదేశం పార్టీ పైన వున్న కక్షతో , ఎవరైతే పేదవారున్నారో వారిపైన కక్ష తీర్చుకుంటున్నారు. 35 లక్షల మందికి కార్డులు యివ్వగా, బియ్యం యివ్వము అని అంటున్నారు. ఆయొక్క 35 లక్షలమంది తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులని మీరు అంటున్నారు. 8 లక్షలమందికి ఇళ్లు యిస్తే అందులో 3 లక్షల 45 వేల యిళ్లను క్యాన్సిల్ చేశారు. మీరు మా మీద కోపంతో పేద వారికి అన్యాయం చేయవద్దు. వారి పొట్ట కొట్టవద్దు. దయచేసి ఆలోచించండి. పేదలపై సానుభూతిని చూపించండి. ఆ విధంగా ఏ ప్రభుత్వం వచ్చినా, సానుభూతితో అర్హులైన పేదలకు యివ్వవలసిన అవసరం వుంది. ఇచ్చిన రేషన్ కార్డులను తీసివేస్తారని, కొత్త కార్డులు యిస్తారని, ఈ విషయంలో రాష్ట్రం మొత్తం మీద ఆందోళన వుంది. ఇది వాస్తవమో, అవాస్తవమో మీరు చెప్పాలి. చాలామంది రేషన్ కార్డులు పోతాయని భయాందోళనలతో వున్నారు.

యువజన సంక్షేమానికి సంబంధించి , మీరు ఊరూరా తిరిగినప్పుడు కొన్ని మాటలు చెప్పారు. రు. 500 కోట్లతో ఒక నిధిని ఏర్పాటు చేసి , కొలేటరల్ సెక్యూరిటీ లేకుండా డబ్బు యిప్పిస్తామని మాట్లాడారు. కానీ ఆమేరకు బడ్జెట్ పెరగలేదు. యాజ్ ఇట్ ఈజ్ పెట్టారు. ఇంకా తగ్గించే పరిస్థితికి కూడా వచ్చారు. ఏమాత్రం పెంచలేదని తెలియజేస్తున్నాను.

మీకు స్పోర్ట్స్ విషయంలో పూర్తి వ్యతిరేకత వుంది. మీరు ఆవిధంగా మాట్లాడే పరిస్థితికి వస్తున్నారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌ను ఎంకరేజ్ చేయకపోతే యూత్‌ను ముందుకు తీసుకుపోలేము. ఆవిధంగా ఎంకరేజ్ చేసే వుద్దేశం మీకు వున్నట్లు కనబడడం లేదు. ఈవిషయంలో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ప్రస్థావించదలచుకున్నాను. రాబోయే రోజుల్లో మానవాభివృద్ధి కోసం ఎక్కువగా కాన్‌సెన్‌ట్రేట్ చేయవలసిన అవసరం వుంది. ఈనాడు ఎడ్యుకేషన్‌కు సంబంధించి బాగా కాన్‌సెన్‌ట్రేట్ చేశాము. ఆల్ ఇండియా లెవెల్‌లో ఐఐటి, గేట్స్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్ మొదలైన వాటిలో మన రాష్ట్ర విద్యార్థులు రాణించే పరిస్థితి వుంది. ఆ విషయం మీరు గుర్తుంచుకోవాలి. అక్షరాశ్యతను నూటికి నూరు శాతం సాధించే వుద్దేశంతో ఎక్కువ మంది టీచర్స్‌ను నియామకం చేయడం, కావలసిన స్కూల్ బిల్డింగ్స్ కట్టడం మొదలైనవి చాలావరకు మేము చేశాము. మిగతావి కట్టడం కోసం ఎక్కువ వనరులను కేటాయించవలసిన అవసరం వుంది. ఎలక్షన్ మేనిఫెస్టోలో 5 నుండి 6 శాతం వరకు ఎడ్యుకేషన్ కొరకు కేటాయింపులు పెంచుతామని అన్నారు. కానీ పెంచిన దాఖలాలు ఎక్కడా కనబడడం లేదు.

వారు ఊరూరూ తిరిగినప్పుడు ఆరోగ్యానికి సంబంధించి మాట్లాడుతూ 'యూజర్ ఛార్జెస్' తీసివేస్తాము అని చెప్పారు. దానికి ప్రత్యామ్నాయంగా ఏమయినా పెట్టారా అని అడుగుతున్నాను. మేము రాష్ట్రంలోని 650 ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కు బిల్డింగ్స్ కట్టాము. కొన్ని బిల్డింగ్స్‌ను రిన్నొవేట్ చేశాము. రిఫరల్ హాస్పిటల్స్ కట్టాము . డాక్టర్లను యిచ్చాము. మీరు బడ్జెట్ పెంచకుండా, అదే మాదిరిగా వుంచుతే, యూజర్ ఛార్జెస్ తీసివేసిన తరువాత ఏవిధంగా చేయదలచుకున్నారు? యూజర్ ఛార్జెస్ తీసివేసిన తరువాత, బడ్జెట్ పెంచకుంటే బిల్డింగ్స్ డిఫంక్ట్ అవుతాయి. మెయిన్‌టెనెన్స్ వుండదు, మందులు వుండవు. దయచేసి యివన్నీ ఆలోచించి బడ్జెట్ పెంచండి. పేదవారికి ఆరోగ్యాన్ని యిచ్చేది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గవర్నమెంట్ హాస్పిటల్స్. ఈవిషయం మీరు గుర్తు వుంచుకోవాలి. బిల్డింగ్స్ లేకుండా, ఎక్విప్‌మెంట్ లేకుండా డాక్టర్స్ చాలినంతమంది లేని పరిస్థితిని మేము స్ట్రీమ్‌లైన్ చేశాము. కానీ యింకా చేయవలసి వుంది. దాన్ని మీరు కంటిన్యూ చేయాలని, అందుకొరకు బడ్జెట్ పెంచాలని మరొకసారి నేను డిమాండ్ చేస్తున్నాను.

అదేమాదిరిగా లోకల్ బాడీస్‌కు సంబంధించి , అర్బన్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి మేము ఏదయితే అనుకున్నామో అది తప్ప కొత్త స్కీము మీ దగ్గర లేదు. ఆ విషయంలో ఆలోచించిన దాఖలాలు కూడా లేవు. రూరల్ డెవలప్‌మెంట్ బడ్జెట్ తగ్గే పరిస్థితి వుంది.

డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి అనుకున్న విధంగా నిధులు కేటాయించవలసిన అవసరం వుంది. ఇన్‌ఫెంట్ మోర్టాలిటీ రేట్ తగ్గాలంటే మంచి డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ వుండాలనే విషయం రోశయ్యగారు ఆలోచించలేదేమో. డైరెక్ట్ రిలేషన్ లేకపోయినా మంచి డ్రింకింగ్ వాటర్ వుండి, శానిటేషన్ బాగుంటే హెల్త్ యిండికేటర్స్ పెరిగి ఆరోగ్యం బాగుంటుంది. ఈ విషయం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

డీజిల్ విషయం చూశారు. మీరు ఎలక్షన్స్ సందర్భంగా ఊరూరా చెప్పారు. పేపర్‌లో ఆర్టికల్ వచ్చింది. ఎండిఎ ప్రభుత్వం వస్తే తప్పకుండా గ్యాస్ ధరలు, డీజిల్, పెట్రోల్ ధరలు పెరుగుతాయని వారంతా గ్రామ గ్రామంలో చెప్పారు. మీరు ఏమి చేశారు అని అడుగుతున్నాను. ఒక్క నెలలోనే వాటి రేట్లు పెంచారు. ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్‌గారు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో వారి శ్రీమతి మాట్లాడుతూ సామాన్య గృహిణులకు భారం కలిగించే విధంగా చేయవద్దని మన్మోహన్ సింగ్ గారిని కోరినట్లుగా చూశాము. మేము 25 లక్షల గ్యాస్ కనెక్షన్స్ డ్వాక్రా సంఘాలకు, పేదవారికి యిచ్చాము. గ్యాస్ , డీజిల్, పెట్రోల్ ధరలు పెంచరు అని ఆశించిన ఒక్క నెలలోనే వీటి ధరలు పెంచే పరిస్థితి వచ్చింది. డీజిల్ , పెట్రోల్ ధరల పెరుగుదల వల్ల అన్ని ధరలు పెరిగే పరిస్థితి వచ్చింది. రు. 100 సబ్సిడీ యిస్తామని అన్నారు. దాని గురించి మాట్లాడే పరిస్థితి లేదు. గ్యాస్ ధరను తగ్గిస్తామని అన్నారు. దాని గురించి ఆలోచించండి. పెట్రోల్, డీజిల్ ధరలు అన్ని రాష్ట్రాలలో కంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా వున్నాయని, సేల్స్ ట్యాక్స్ కూడా ఎక్కువగా వుందని మీరు పదేపదే చెప్పారు. ఈరోజు ఎందుకు తగ్గించలేదు అని అడుగుతున్నాను. ఇవన్నీ మీరు ఆలోచించవలసిన అవసరం వుంది.

పవర్ సెక్టార్ వుంది. పవర్ సెక్టార్ భారతదేశం మొత్తంలోనే ఆంధ్ర రాష్ట్రంలో బ్రహ్మాండంగా వుండే పరిస్థితి వచ్చింది. మేము రాజకీయం కోసం ఆలోచించలేదు. ప్రగతి కోసం ఆలోచించాము. పవర్ అనేది అభివృద్ధికి సూచిక. దాన్ని స్ట్రీమ్‌లైన్ చేశాము. 1994– 95 సంవత్సరంలో పెర్ క్యాపిటా కంజమ్షన్ 324 యూనిట్స్ కాగా దాన్ని 530 యూనిట్స్‌కు తెచ్చాము. ఇది రోశయ్య గారికి కనబడదు. ఈ గవర్నమెంట్‌కు కనబడదు అనే విషయం తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా డిస్ట్రిబ్యూషన్ పెంచాము. రు.11 వేల కోట్లు ఖర్చు చేసి డిస్ట్రిబ్యూషన్ పెంచాము. ఈరోజు తిరిగి మామూలు పరిస్థితి తేవద్దండీ. ఈ వ్యవస్థను చిన్నాభిన్నం చేయవద్దండీ. ఈ రోజు మీ విధానం ప్రకారం రు. 450 కోట్లు మీరు ఫ్రీ విద్యుత్ కొరకు పే చేయవలసి వుంది. ఉచితంగా బల్బ్ యిస్తే దానికీ పే చేయాలి. అంతేకాకుండా రు. 1200 కోట్లు రైట్ ఆఫ్ చేశారు. అవి మీరు పూడ్చవలసిన

అవసరం వుంది. మేము గవర్నమెంట్‌లో వున్నప్పుడు రు. 17,761 కోట్లు యిచ్చాము. అదేమాదిరిగా మొత్తం సబ్సిడీ రు. 33,918 కోట్లు యిచ్చాము. వ్యవసాయానికి రు. 20,400 కోట్లు యిచ్చామనే విషయం మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఈరోజు మీరు అనుకున్న ప్రాజెక్టులు, మేము ప్రారంభించిన ప్రాజెక్టులను గురించి చెప్పారు. ఒక మంచి వ్యవస్థను మీకు అప్పచెప్పాము. ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్ట్రిబ్యూషన్ కంపెనీస్ అప్పచెప్పాము. దీన్ని స్ట్రీమ్‌లైన్ చేసి వయబిలిటీని కాపాడవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను.

అదే మాదిరిగా యిండస్ట్రీస్‌ను గురించి నేను చెప్పవలసిన అవసరం లేదు. దేశానికంతటికీ తెలుసు. ఇండస్ట్రీస్ విషయంలో చాలావరకు ముందుకు పోయినాము.

లా అండ్ ఆర్డర్ విషయం తీసుకుందాము. నాకు యిప్పుడే సమాచారం వచ్చింది. అనంతపురం జిల్లాలోని కూడేరు మండలంలో ని గొట్కూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త అయిన శ్రీనివాస్ అనే వ్యక్తిపై ఎటాక్ చేసి దారుణంగా చంపారు. ఇది అనంతపురం జిల్లాలో జరిగిన ఆరవ మర్డర్. అనంతపురం జిల్లాలో, అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని యితర జిల్లాలలో గల గ్రామాలలో మొత్తం 12 మందిని చంపారు. గ్రామాలలో విపరీతంగా హత్యలు జరుగుతున్నాయి. మీరు వీటిని కంట్రోల్ చేయలేకపోతున్నారు. మీరు నిర్దుష్టంగా వ్యవహరించలేకపోతున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. ఎక్కడైతే ఫ్యాక్షన్ వ్యాపిస్తూ వుందో, ఎక్కడైతే దౌర్జన్యాలు జరుగుతున్నాయో, వాటినన్నింటిని అరికట్టడం ఈ ప్రభుత్వ బాధ్యత కాదా అని అడుగుతున్నాను. ఈరోజు ఉదయం అతి దారుణంగా ఎటాక్ చేశారు. దాక్కోడానికి యింటిలోకి పోతే 60, 70 మంది ఎటాక్ చేసి అతనిని దారుణంగా చంపారండీ. ఇది చాలా బాధాకరమైన విషయం . ఎందుకు ఈ ఉదాసీనత అని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఎందుకు కంట్రోల్ చేయడం లేదు? ఈ రాష్ట్రంలో ఎన్నో హత్యలు, దాడులు చేయాలని అనుకుంటున్నారా? ఏ విధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపైన కక్షసాధించదలచుకున్నారో చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. ఎవరూ యిక్కడ భయపడరు. అది గుర్తుపెట్టుకోవలసిన అవసరం వుంది. ప్రజాస్వామ్యంలో మీ యిష్ట ప్రకారం మీ ఆటలు సాగవు. అంతే కాకుండా మేము ఏదయినా అడుగుతే గమ్మున వుండడం, మేము ఏమి మాట్లాడినా '' మేము పట్టించుకోము. నిర్లక్ష్యంగా వుంటాము. మీవల్లనయింది చేసుకోండి'' అనే పరిస్థితిలో ఈ ప్రభుత్వం వుందంటే, ఇది చాలా బాధాకరమైన, సిగ్గుపడవలసిన విషయం .

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్, అంటూ కేకలు)

ఏదయినా దాడి జరిగిన తరువాత , కంట్రోల్ చేసే శక్తి ప్రభుత్వానికి వుండాలి. అడ్మినిస్ట్రేషన్‌లో మీరు చూపించాలి. ఇప్పటికే 12 మంది చనిపోతే , యిప్పటికీ ఏమీ మాట్లాడకుండా మామూలు విషయమైనట్లుగా జరుగుతే జరగనీయండి, ఏమీ ఫరవాలేదుఅనే పరిస్థితి వుండడం చాలా బాధాకరం . అధ్యక్షా, నేను ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
మ.1.40

మిస్టర్ స్పీకర్: మధ్యాహ్నం 1.40 దాటింది. ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అదేమాదిరిగా 34 మందికి గాయాలు తగిలాయి. 18 మంది ఆస్థులు ధ్వంసమయ్యాయి. 20 మంది పైన తప్పుడు కేసులు పెట్టారు. 92 ఎటాక్స్ జరిగాయి. నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఏమీ మాట్లాడరు. ఎంత చెప్పినా చాలా సౌమ్యంగా, నిబ్బరంగా ఏమీ మాట్లాడకుండా వుండడం వల్ల ప్రజల్లో ఒక అనుమానం వస్తూ వుంది. రాంగ్ సిగ్నల్స్ పోతూ వున్నాయి. ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం యొక్క సహకారంతో డైరెక్ట్‌గా

గాని, యిండైరెక్ట్‌గా గాని మీరు దాడులు చేసినా ఫరవాలేదు అనే పరిస్థితి వస్తే చాలా ప్రమాదం . ఇది మంచిది కాదు. ప్రజాస్వామ్యంలో దాడుల ద్వారా మీరు ఎవరినీ సప్రెస్ చేయలేరు. ఈ విషయం గుర్తు పెట్టుకోవలసిందిగా మిమ్ములను కోరుకుంటున్నాను. ఒకటి రెండు సార్లు పేర్లతో సహా యిచ్చాము. యాక్షన్ తీసుకోవలసిందిగా మిమ్మల్ని అందరినీ అడుగుతున్నాను.

జనరల్ లా అండ్ ఆర్డర్ విషయం చూద్దాము. ఇది డిటెరియొరేట్ అయ్యే పరిస్థితి వస్తూ వుంది.

మిష్టర్ స్పీకర్: మీరు రిస్ట్రెయింట్‌గా వుండాలి. Let us be more restraint. If the Members indulge in making allegations against each other, హౌస్ ప్యాండమోనియంలో పడుతుందని చెప్పాము.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: మేము యిక్కడ అసభ్యమైన భాష మాట్లాడడం లేదు. నేను రిస్ట్రెయింట్‌గానే చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా, అపోజిషన్ పార్టీ లీడర్‌గా మా కార్యకర్తలకు జరిగే అన్యాయం గురించి మీకు చెప్పడం మా బాధ్యత. ప్రజాస్వామ్యంలో యిటువంటి దాడులను ఆపడం మనందరి బాధ్యత. ప్రజాస్వామ్యంలో హింసను ప్రోత్సహించే పరిస్థితి రావడం చాలా బాధాకరం . ఇక్కడ మేము రిస్ట్రెయింట్‌గా వుంటే , అధికార పార్టీ ఏది కావాలంటే అది చేసే పరిస్థితి వస్తే, అది కరెక్ట్ కాదు. నేను పాజిటివ్‌గా సజెషన్స్ యిచ్చాను. విమర్శలు చేయలేదు. కొన్ని కొన్ని విషయాలలో పోలీస్ వ్యవస్థను కంట్రోల్ చేయకపోతే యింకా ప్రమాదం ఏర్పడుతుంది. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపైన, ఈ హౌస్ పైన వుంది. ఆ రకంగా చేయండని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాము తప్ప మరొకటి కాదు. అది మీరు గుర్తు వుంచుకోవలసిన అవసరం వుంది. శాంతి కోసం నక్సలైట్స్‌తో చర్చిస్తామని చెబుతున్నారు. బడ్జెట్‌లో కూడా చెప్పారు. మేము కూడా దీన్ని వెల్‌కం చేశాము. శాశ్వత పరిష్కారం జరుగుతే సరతోషమని మేము చెప్పడం జరిగింది. తెలుగు దేశం పార్టీ వారము చాలా క్లియర్‌గా, స్పష్టంగా వున్నాము. ఈయొక్క ప్రవేశపెట్టబడిన బడ్జెట్‌ను చూస్తే ఫిగర్స్ అన్నీ అటు, యిటు పెట్టారు. ఫిగర్ జంబ్లింగ్ తప్ప ఎక్కడా కోఆర్డినేషన్ లేదు. మేము ఇంతకుముునుపు ఆస్ట్రియా గవర్నమెంట్‌తో మాట్లాడాము. 5 లేక 6 శాతం వడ్డీకి లిఫ్ట్ యిరిగేషన్ ప్రాజెక్టులకు, పవర్ ప్రాజెక్ట్‌లకు డబ్బు సమకూర్చే విషయంలో చర్చలు జరిగాయి. మా మినిష్టర్ వెళ్లివచ్చారు. అవి అడ్వాన్స్డ్ స్టేజ్‌లో వున్నాయి. యల్ఐసి డబ్బు కూడా వచ్చింది. ఆస్ట్రియా గవర్నమెంట్ విషయం పూర్తిగా ఫైనలైజ్‌అయినట్లుగా కనబడడం లేదు. 40 శాతం ఎక్విప్‌మెంట్ కొరకు, 60 శాతం లోన్‌గా యిస్తామని అన్నారు. ఆరెండు తప్ప మిగతా ఫైనాన్సెస్ టై అప్ చేసినట్లుగా కనబడదు. బడ్జెట్ పెంచుకున్నారే గాని రాబోయే 8 నెలల్లో డబ్బును ఎలా మొబిలైజ్ చేస్తారు? ఎట్లా ఫిస్కల్ బ్యాలెన్స్ చూపుతారు? రెవిన్యూ రాబడి ఎలా పెంచుతారు?

వెల్ఫేర్‌కు బడ్జెట్ పూర్తిగా తగ్గించారు. పేద వారికి సంబంధించిన కార్యక్రమాలను పూర్తిగా దెబ్బతీసే పరిస్థితి వుంది. ముఖ్యంగా వెనుకబడిన వర్గాలు, మైనారిటీస్, షెడ్యూల్డ్ కూలాలు, షెడ్యూల్డ్ జాతులు, షెడ్యూల్డ్ తెగలకు అనుకున్న విధంగా చేయలేదనే విషయం తెలియజేస్తున్నాను. అందుకోసం కొన్ని సజెషన్స్ యిచ్చాను. ఈ సజెషన్స్‌ను దృష్టిలో వుంచుకొని , బడ్జెట్‌లో కరెక్ట్ చేయాలని కోరుతున్నాను. తెలుగుదేశం పార్టీ ఈ ఫ్లోర్‌లో మీరు చేసే మంచి పనులన్నింటిని సమర్ధిస్తుంది. మంచి పనులు చేయకపోతే ప్రజల కోసం పోరాడడం మా బాధ్యత అని, ఆవిధంగా చేస్తామని తెలియజేస్తున్నాను. మమ్ములను విమర్శించడం మాని మీరు చేయవలసిన ప్రజోపయోగ పనులను చేయవలసిందిగా కోరుతున్నాను. ఈరోజు మీరు అధికారంలో వున్నారు. అందుకని మిమ్మల్ని కోరుతున్నాము. మీరు మంచిపనులు చేస్తే హర్షిస్తాము. చెడుపనులు చేస్తే తప్పకుండా విబేధించడమే కాకుండా ప్రజలందరికీ చెప్పవలసిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా మా పైన వుంది. ఆ విధంగా వ్యవహరిస్తామని తెలియజేస్తున్నాను. మేము అనేకసార్లు చెప్పాము. తెలుగుదేశం పార్టీ ప్రజలకోసం పాటుపడుతుంది తప్ప మరొకటి కాదు. ప్రజలకోసం ఎటువంటి

త్యాగానికైనా  తెలుగుదేశం పార్టీ సిద్ధంగా వుందని తెలియజేస్తూ , మేము చెప్పిన సూచనల ప్రకారం కరెక్ట్ చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Now, Sri Paturu Ramayya will move Non-Official Resolution.

## అనధికార తీర్మానము

SRI PATURU RAMAYYA: Sir, I beg to move:

"That this House recommends to the Government to distribute banjar lands, unused tank bed lands, inam lands, endowment lands, canal porambokes, village common lands, podu lands, degraded forest lands, celing lands etc., to the landless poor instead of allotting them to contract and corporate farming companies to provide livelihood security. This House further recommends to the Government to form committees at village level with officials and non-officials to identify and distribute land to the eligible beneficiaries through gramsabhas within six months. This House also recommends to the Government to constitute special courts for speedy disposal of the pending land ceiling cases in a time bound manner."

MR. SPEAKER: Resolution moved.

The House is adjourned to meet again at 08.30 on Monday, the 28th June, 2004.

(The House then adjourned at 01.58 PM to meet again at 08.30 on Monday, the 28th June, 2004)